
ఆంధ్రసచిత్రవారపత్రిక

25-2-77
75 పైసలు





ఈ రోజుల్లో తలనొప్పి అంటే మాటలా!

సాలోఫేన్ ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే విశిష్టమైన మాత్ర. వెల అతిచౌక

మంచి నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా
నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి—ఆస్ప్రిన్, ఫెనాసిటిన్—అయినప్పటికీ
వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా,
తలనొప్పులకు జలుబులకు పండ్లనొప్పి, ఫ్లూ జ్వరాలకు
కండలనొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది.
సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—పేరొందిన
ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్
లిమిటెడ్ వారి తయారీ.
అమృతాంజన్ లిమిటెడ్ వారి నమ్మకమైన తయారీ

సాలోఫేన్
అమోఘమగు
నిరపాయకరమైన
నొప్పుల నివారిణి


SAA/AMS/2197 TEL

సీరియల్

జయసుధ ముఖచిత్రంతో వెలువడిన సంచికలో ప్రచురించిన మూడు కథల్లోనూ వెరైటీ లేక పోగా విసుగుపుట్టింది. ముఖ్యంగా 'కిన్నెర' కథలో పూర్తిగా వాస్తవం లోపించింది. అనవసర మైన సంఘటనలను కల్పించి రచయిత ఒక విధంగా కథకు ద్రోహం చేశారనే చెప్పాలి. ఉన్న కొద్దిపాటి పరిచయంతో హోటల్ ప్రోవైటర్ రాంబాబు, గోపి లాంటికి 70 వేల రూపాయలకు చెక్కు ఇస్తూ రమతో తన [గోపాలం] పెళ్ళి జరగాలని [illegible]



ఉత్తరాలు



[illegible] మరీ [illegible] ఉంది.

[illegible] ధోరణిలో వ్రాస్తున్న సంఘటనలు [illegible] సందేశాత్మకంగా [illegible] సీరియల్ సాగిపోతూంది. [illegible]

[illegible] లక్ష్మయ్య, తులశమ్మ, సింహాచలం, నాగేశ్వరరావు, రామకృష్ణ, [ఏలూరు]

కథలు

ఇందులో ముఖ్యంగా 'మరువలేని ప్రేమ కథ' మాకు ఎంతగానో నచ్చింది. [illegible] ఇందులో రవీంద్ర పాత్ర. జీవితంలో నా పాత్ర ఒక్కటే... [illegible] రవీంద్ర [illegible] 'ప్రేమ' అనే [illegible] రవీంద్ర, రజని. [illegible]

[illegible] [illegible]

* * *

28.1.77 [illegible] ముఖచిత్రంతో వెలువడిన పత్రిక మాకు చాలా ఆనందాన్నిచ్చింది. ముఖ్యంగా మూడు కథల్లో 'కిన్నెర' కథ చాలా బాగుంది. [illegible]

[illegible] [illegible]


* * *

21.1.77 [illegible] పత్రిక ముఖచిత్రం [illegible] [illegible]

[illegible]

కె. అన్నపూర్ణ, [మద్రాసు]

(46వ పేజీ చూడండి)



''నేను విచారపడలేదు''

మరో "కాంగ్రెస్" అవతరణ!?

మరో వృద్ధ కాంగ్రెస్ సింహం తిరుగబడ్డది– ఫిబ్రవరి 2న బాబూ జగజ్జీవనరామ్ (69) గారు ముప్ఫయి సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా చేస్తున్న సేవలకు టక్కున స్వస్తి చెప్పారు– పలభై ఐదేండ్ల పార్టీ సభ్యత్వానికి తిలోదకా లిచ్చేశారు– "కాంగ్రెస్ ఫర్ డెమాక్రసీ" అనే కొత్త పార్టీ కూడా పెట్టారు.

ఈ మధ్యనే పదవీ చ్యుతులైన నందిని శత్పతి, బహుగుణ ప్రభృతి కొందరు దీంతో పుంజుకొని తమ తిరుగుబాటుకు "వజ్రాయుధం" దొరికినట్లు శ్రీ రామ్ అండన చేరారు.

ఇదంతా జనతా పార్టీకి 'జబ్బు' మీద పుష్టికి అయాచితంగా దొరికిన సూది మందులాగా వుంది– వాళ్లంతా చేతులు బాచారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ముందు యిలాంటివి జరగటం పెద్ద ఆశ్చర్యం కాదన్నారు కొందరు. కాని 'శ్రీ రామ్' తను యిట్లా వెలుపలికి రావడాన్ని 'ప్రజలు' 'వేరు'గా తీసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకి తన వెనుక వుంటారన్న ఆశను వెలిబుచ్చారు.

"నేనిందుకు విచార పడటం లేదు" అని కూడా అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ "ఇన్నాళ్లూ వూరుకొని - నేను విమర్శస్థి పడలించి, అందర్నీ జైలునుంచి వదిలేస్తున్నప్పుడా? యీ నిర్ణయం తీసుకోడం" అంటూ ఆశ్చర్యపోయి యిందులో వ్యక్తిగత కారణాలు మాత్రమే వున్నాయన్న అర్థంలో ప్రతి విమర్శ చేశారు. ఒక్కసారి "ఇన్‌కమ్ టాక్స్"

(44వ పేజీ చూడండి)

లోకం పోకడ — ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 25-2-'77
నలనామ సం. మాఘ బ. పంచమి
సంపుటము 70 : సంచిక : 26

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

పోస్టేజితో ఏడాది చందా రు. 41-60
" ఆరుమాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధినగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

[ఫోటో: [illegible]]

కథలు :


మంచిసెక్కు కావాలి! ...	12
మంచితనం ...	31
రియాక్షన్ ...	37

సీరియల్ కథలు :

ఇన్‌క్రెడిబుల్ గాడెస్ ...	7
మగదిక్కు ...	19
సంఘ పురాణం ...	48

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు — 4, మరో కాంగ్రెస్ అవతరణ — 5, లోకం పోకడ—6, [illegible] —15, [illegible] — 16 [illegible] —18, [illegible]—24, డాక్టర్ సలహా—31, [illegible] నోట్‌బుక్ — 35, [illegible] — 42, [illegible] — 43, [illegible] — 44.



(గత సంచిక తరువాయి)

సూర్యుడు పడమటి ఆకాశాన అయిష్టంగా జారుతున్నాడు. తారు రోడ్డు సూర్యతాపాన్ని మౌనంగా భరిస్తూంది. లారీ తారు రోడ్డు మీద పరుగెడుతూంది.

'బాడీ'లో రామచంద్రుని కుటుంబం ఒక మూల కూర్చుని ఉన్నది. పందులన్నీ బెదురు బెదురుగా బిత్తర చూపులు చూస్తున్నవి. సమయం గడిచే కొద్దీ కొన్ని పందులు బెదురు తీరి నెమ్మదిగా పడుకుని కళ్లు మూసుకున్నాయి.

కాబిన్‌లో డ్రైవరూ, క్లీనరు తమిళంలో మాట్లాడుకుంటూ ఉండడం వారి వెనుకనున్న చతురస్రాకారపు రంధ్రం గుండా వినిపిస్తున్నది.

ఎండ కాస్తి వేస్తున్నది. వాడిపోయిన తామర తూడులవలె నాగ, కిష్టుడు తలలు వ్రేలవేసుకుని పక్కలకు జేరబడి ఉన్నారు. రామచంద్రుడు లేచి అటనున్న ఇనుప కమ్మిని పట్టుకుని నిలుచుని వెనకకు పరుగిడుతున్న పరిసరాలను చూడ సాగాడు.

అలుపు, సలుపు, విసుగు, విరామం లేకుండా లారీ పరుగిడుతున్నది. మిట్టరోడ్లను ఎక్కుతున్నప్పుడు ఎనుము వలె అరుస్తూ, పల్లపు రోడ్లను దిగుతున్నప్పుడు ఎండిన తాటాకులమీద కర్రలతో బాదినట్లు చప్పుడు చేస్తూ పరుగిడుతున్నది. హారన్ ప్రయోగించుతూ, స్పీడు హెచ్చించుతూ, తగ్గించుతూ, ఎదురుగ వచ్చే శకటాలను నేర్పుగా తప్పించుకుంటూ అది సాగుతున్నది.

ఇదివరకెప్పుడూ రామచంద్రుడు ఇంతటి దీర్ఘమైన ప్రయాణాన్ని సాగించి ఉండలేదు. అసంఖ్యాకములైన కొత్త దృశ్యాలు అతని కన్నులముందు కదలిపోతున్నవి. కన్నులకు, మనసుకూ విసుగనిపించేటంతటి కొత్తదనాన్ని అతడు చవిచూస్తున్నాడు. మనుషుల కట్టుబొట్లలోను, గ్రామాల రూపురేఖలలోనూ, సేద్యపు భూముల తీరుతెన్నులలోనూ వ్యత్యాసం పొడగడుతున్నది. కాని మార్పు ఇసుమంత గూడా లేకపోవడం కొన్ని విషయాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. అదిగో, సూర్యుడు అదేప్రతాపంతో ప్రకాశిస్తున్నాడు. గాలి అదే ఉరవడితో వీస్తున్నది. కొండలు అదే జడత్వంతో నిలుచుని ఉన్నవి.


లారీ అవిరామంగా పయనించి సూర్యుడు క్రుంకనుండగా ఒక మట్టిరోడ్డు చెంత ఆగింది. రామచంద్రుడూ, కిష్టుడూ, నాగ క్రిందకు దిగారు. పందులను, కొయ్యపెట్టెను మూటను, జనపనార సంచిని క్రిందకు చేరవేశారు. డ్రైవరు రామచంద్రుని వద్ద సెలవు పుచ్చుకుని ఇంజన్ స్టార్టుచేసి, లారీని మట్టిరోడ్డు మీదకు పట్టించినాడు. సాయంకాలపు ఎండలో మట్టిరోడ్డుమీద దుమ్ము లేపుకుంటూ పోతున్న లారీని కనుమరుగయేంత వరకు చూస్తూ నిలుచున్నాడు రామచంద్రుడు.

8

సూర్యుడు పడమటి కొండల అంచులను తాకుతున్నాడు. వాతావరణం బాగా చల్లబడిపోయింది. తారురోడ్డు మాత్రం ఇంకా వేడిగానే ఉంది. రోజు పొడవునా కాస్తున్న సూర్యరశ్మిని రోడ్డు తనలో ఇముడ్చుకొని ఇప్పుడు వెలిగక్కుతున్నది. రోడ్డు కిరువైపులా చింతమానులు వరుసగా నిలుచుని ఉన్నవి. వాటి నీడలు రోడ్డుకడ్డంగా పరచుకొని ఉన్నవి.

రామచంద్రుడు కుటుంబ సమేతంగా రోడ్డుమీద సాగుతున్నాడు.

సూర్యుడు కొండవెనుక మరుగయిపోయాడు. సూర్యకిరణాలు ఆకాశాన్ని పొడుస్తూ క్రుంగిపోతున్నవి. కొండ తాలూకు నీడ రోడ్డుకు కుడివైపునఉన్న వరిచేలను కప్పివేసింది. సమున్నతంగా ఉన్న చింతచెట్ల యొక్క చిటారు కొమ్మలమీదను, ఆకాశంలో ఎగిరివస్తున్న పిట్టల రెక్కల మీదనూ మాత్రం ఎండ ప్రతిఫలిస్తూ ఉన్నది. మరి కొంతసేపటికి కొండతాలూకు నీడ రోడ్డును దాటుకుని, ఎడమవైపున ఉన్న పచ్చిక



బయలను, కను చూపు మేరలో ఉన్న భూగోళాన్నంతటినీ కప్పివేసింది. ఆకాశంలో ఎగురుతూ ఉండిన పిట్ట అకస్మాత్తుగా ఆగి ఒకసారి పల్టీవేసి వెనుకకు మరలింది.

చీకటి జన్మించినది. క్రమక్రమంగా వృద్ధిచెందుతున్నది. రోడ్డు ప్రక్కనున్న వేరుసెనగ చేలమీదుగ చల్లటిగాలి వీస్తోంది. దేవలోకం నుండి వస్తున్నట్లు ఆ గాలి హాయిగా, మృదువుగా వీస్తున్నది. ఎండ తాకిడికి శోషిల్లి ఉండిన వేరుసెనగ చెట్లు తలలెత్తడానికి సిద్ధమవుతున్నవి.

రోజంతా వాళ్ళ శరీరాలు చెమటలు క్రక్కుతూనే ఉన్నాయి. సాయంకాలపు చల్లటి గాలివల్ల ఆ చెమట ఆరుతున్నది. అరెకొద్ది వాళ్ళ శరీరాల మీద ఉప్పుపొంగ పొగింది.

పందులను అదిలిస్తూ నడుస్తున్న కిష్టుడు రోడ్డు వారకు నడిచాడు. వాడు రోడ్డు అంచున కూర్చొని మూత్ర విసర్జనకు పూనుకున్నాడు. నాగ, రామచంద్రుడు బరువులను మోస్తూండిన తలలను త్రిప్పిచూశారు.

"ఏందీడు? అదుగడుక్కు ఉచ్చబోస్తే ఉండడు?" అని భర్తను అడిగింది నాగ.

రామచంద్రుడు సరిగ్గా రోగం చేస్తూ "వాళ్ళు కాకచేసి నట్లుంది" అన్నాడు.

వాళ్ళు మళ్ళీ నడవడం ప్రారంభించారు.

"కిష్టుడ్ని పిండ అదరగొట్టేసింది. చిత్రంగదా. పైన నెత్తి కాలడంవే కింద కాళ్ళు కాలడమే" అన్నాడు రామచంద్రుడు.

కిష్టుడు రోడ్డు అంచుమీద నుండి లేచి ఒక చిన్నపరుగువేసి తల్లిదండ్రులను కలుసుకున్నాడు.

రామచంద్రుడు "వాళ్ళు కాక చేసిందంటా?" అనడిగాడు.

కిష్టుడు సిగ్గుపడుతూ సమాధానం చెప్పకుండా తల్లి వెంటకు నడిచాడు. వాడికి తండ్రి దగ్గర ఎప్పుడూ బిడియం జాస్తి. తండ్రి ఏదైనా అడిగితే వాడు తలవంచుకుని గోడమరుగునో, స్తంభం చాటునో నిలుచుని సమాధానం చెబుతాడు.

నాగ వాని తల వెంట్రుకలలో వ్రేళ్ళు జొనిపి దువ్వుతూ "చెప్పరా వాళ్ళు కాక చేసిందా?" అనడిగింది.

కిష్టుడు అవునన్నట్లు తలఊపి మరొక చిన్నపరుగువేసి, అల్లంత దూరాన నడుస్తున్న పందులను కలుసుకున్నాడు.

వాని అస్వస్థత తల్లిదండ్రులను కలత పెట్టింది. రామచంద్రుడు అప్పటికప్పుడే ఒక చిట్కావైద్యాన్ని స్ఫురణకు తెచ్చుకున్నాడు. అతడు భార్యతో "నువ్వు పోతా ఉండు. నేనొచ్చి కల్సుకుంటా" అని చెప్పి రోడ్డువారకు నడచి పెట్టెను దించి, కింద పెట్టి రోడ్డు దిగాడు వేరుసెనగ చేలనానుకుని ఈతపొదలు వేసిఉన్నవి రామచంద్రుడు ఈత ఆకులు ఒక పిడికెడు కోసుకుని తిరిగొచ్చాడు.

అతడు ఆకులను కిష్టుని చేతిలో పెట్టి, "వీటిని నమలి పసరు మింగు. వాళ్ళు

కుదురుకుంటుంది ఆకులన్నీ నములు. వగరుగా ఉండాయని పారేసేవు'' అన్నాడు.

కిష్టుడు ఒక ఆకును పంటితో కొరికి ముల్లును, ఈనెను తీసివేసి, మడిచి నోట్లో పెట్టుకుని నమల నారంభించాడు. వాడు దారి పొడవునా వచ్చి చింతకాయలను తింటూ రావడం వలన పండ్లు పులుపెక్కి ఉన్నాయి. పండ్లు జివ్వు జివ్వు మంటున్నాయి. వాడు పసరును మింగుతూ పందుల వెనక నడుస్తున్నాడు.

ఒక లారీ హెడ్ లైట్లను ఆన్ చేసుకుని ఎదురుగా వచ్చింది. కిష్టుడు పందులను రోడ్డు ప్రక్కగా తోలాడు. లారీ దడదడమని శబ్దం చేసుకుంటూ దూసుకుపోయింది. పందులు మళ్ళీ రోడ్డుమీద కొచ్చాయి. చీకటి ప్రారంభమయినప్పటినుండి వాటిలో ఆరాటం ప్రారంభమైంది. అవి విశ్రాంతి కోసం ఆరాట పడుతున్నాయి. ఉన్నట్టుండి ఒక పంది తన నడక వేగాన్ని తగ్గించి వెనకబడి పోయేది. కిష్టుని చేతిలోని బెత్తం వీపున తగలగానే మళ్ళీ వేగం పుంజుకునేది. కొన్ని పందులు రోడ్డును వదిలి క్రిందకు దిగడానికి ప్రయత్నించ సాగాయి. వాటిని దారిలో పెట్టడానికి కిష్టుడు బెత్తాన్ని గాలిలో ఊపుతూ ఉన్నాడు.

అలాంటి ఆరాటం ఆకాశంలో ఎగురుతున్న పిట్టల్లోనూ కనిపిస్తున్నది. చీకటి తమను గింగిర్లెత్తిస్తుండగా ఆ పిట్టలు పొదరిళ్ళకి పరుగిడుతున్నవి. భూమిమీద వేటగాళ్ళ చేతులలో ఎక్కుపెట్టబడిన విల్లులను చూసినట్టుగా అవి అలజడి చెంది ఉన్నవి. అవి గుంపులుగానూ, జంటలుగానూ, ఏకాంతంగానూ పరుగిడుతున్నవి. వెనుకబడిన పిట్టలు గొంతులను చించుకుంటూ అలుస్తూ ముందుపోతున్న వాటిని పిలుస్తున్నాయి. పొద్దుపోవడం కూడా గమనించకుండా ఉదరపోషణలోనూ, సల్లాపములలోనూ ఉండిపోయిన తమ పరాకును అవి తిట్టుకుంటున్నాయి. కొన్ని పిట్టలు అతివేగంగా ఎగురుతూ ఉండి, రెక్కలను ముడిచి చివ్వుమని కిందకు దిగుతున్నాయి. రోడ్డుప్రక్కనున్న చింతమాను కొమ్మలను చేరుకున్న కాకులు కావుకావుమని గడబిడ చేస్తున్నాయి.

వేరుసెనగ చేనుకు కాపలాకై వెళ్ళుతున్న రైతు రోడ్డును దాటుకుని వెళ్ళుతున్నాడు. అతని భుజంమీద మడతపెట్టబడిన నల్లని దుప్పటి, ఒక చేతిలో పొడవాటి దుడ్డుకర్ర, మరొకచేతిలో కత్తి ఉన్నాయి. సందెవేళనే సుష్టుగా భోంచేశాడేమో. రోడ్డును దిగుతూ అతడు గట్టిగా త్రేన్చాడు. అదివరకే కావలి గుడిసెను చేరుకుని ఉన్న రైతు ఎలుగెత్తి, "ఒ-హోయ్!'' అని కేకవేశాడు. ఆ కేక ముడుచుకుంటున్న ఆ ప్రాంతపు ప్రకృతి సంతటినీ తాకింది. అతడలాంటి కేకలను దొంగల ఆగమనాన్ని శంకించినప్పుడేగాక, ఏకాంతం భరించరానిదైనప్పుడు, నిద్ర ముంచుకొచ్చినప్పుడు గూడా వేస్తూ రాత్రిని గడుపుతాడు.

ఆకాశాన చుక్కలు పొడిచాయి. ప్రపంచం రాత్రి శయనానికి ఆయత్త పడుతున్నది. ఆ స్పృహ నాగకు కలిగింది. ఆమె "చీకటయి పోతూ ఉంది. తొందరగా ఏదైనా ఊరును చేరుకుంటే బాగుండును'' అంది.

> *జరిగిన కథ : 5* రామచంద్రుడు
> పేద వారికి ఉచితంగా ఇల్లు కట్టుకోవటానికి పోరంబోకు నేల ఇప్పిస్తాడు పెదరెడ్డి. రామచంద్రుడి భార్య నాగ. పెదరెడ్డి కోరినట్లు కోర్టుకెళ్ళి దొంగ సాక్ష్యం చెప్పడు రామచంద్రుడు. పెదరెడ్డి రిపోర్టు వెయ్యటంతో పోరంబోకు ఖాళీచేయమని రామచంద్రుడికి ఉత్తర్వు జారీ చేస్తాడు కలెక్టరు. పెదరెడ్డిని చూడటానికి వచ్చిన రామచంద్రుడిని తోటి హరిజనులె హింసిస్తారు. రామచంద్రుడి ఇల్లు పడగొట్టిస్తారు ప్రభుత్వాధికారులు. ఊరు వదిలిపెట్టి బయల్దేరతాడు రామచంద్రుడు కుటుంబంతో.

రామచంద్రుడు తలఎత్తి చూశాడు. రెండు ఫర్లాంగుల దూరాన మహోన్నతమైన వృక్షాల గుంపు ఒకటి. అప్పుడే అలుముకుంటున్న చీకటిలో లీలగా కనిపించింది. ఆ చెట్ల వెనక నుండి రెండుమూడు చోట్ల తెల్లటి పొగలు ఆకాశంలోకి లేస్తున్నాయి. కుక్కలు మొరగడం, కోళ్ళు కూయడం ఆ వైపునుండే వినిపిస్తున్నాయి. "దగ్గర్లోనే ఏదో ఊరుండేట్టుగా ఉంది. ఈ రాత్రికి అడనే ఉందాం'' అన్నాడు రామచంద్రుడు.

వాళ్ళు ఊరు సమీపాన రోడ్డు దిగారు. కిష్టుడు పందులను రోడ్డు పక్కన ఉన్న చింతచెట్టు కింద గుంపుగా తోలాడు. విపరీతంగా అలిసి ఉండడంవల్ల ఆ పందులు వెంటనే పడకలు వేసేశాయి. కిష్టుడు వాటి సమీపాన గుదికాళ్ళ మీదను, ప్రేళ్ళ మీదనూ కూర్చుని వెదురుబెత్తాన్ని భుజానికి ఆనించుకుని ఈత ఆకులను నములుతూ తల్లిదండ్రులవైపు చూడసాగాడు.

రామచంద్రుడు, నాగ తమ తమ తలల మీదున్న బరువులను దించి కిందపెట్టారు. అతడు తువ్వాలుతోను, ఆమె చీర చెంగుతోనూ ముఖం తుడుచుకున్నారు. చింత చెట్టుకింద చీకటి దట్టంగా ఉన్నది. చెట్టు దాపున ఒక దేవాలయం ఉన్నది. దేవాలయం పక్కన ఒక సత్రం ఉన్నది.

"అదేదో సత్రం ఉండేట్టుగా ఉంది. చూసొస్తా ఉండు'' అంటూ రామచంద్రుడు సత్రం వైపు నడిచాడు. ఆ సత్రానికి పైకప్పు, స్తంభాలు మాత్రం ఉన్నాయి. చుట్టూ గోడలు లేవు. పైకప్పుమీద గడ్డి మొలిచి ఉన్నది. లోపల చీకటి ముసురుకుని ఉన్నది. లోపల ఎవరో కూర్చుని వీర బ్రహ్మంగారి తత్వాలను పాడుతున్నారు. ఆ తత్వాలను పాడుతూ రామచంద్రుడు కొంత సేపు నిలుచున్నాడు. అతని కాళ్ళు మైనపు కడ్డీలవలె వంగు తున్నవి. నేలను కరుచుకుని నిద్ర పోవాలన్నంతగా అతడు అలిసిపోయి ఉన్నాడు. తన ఉనికిని తెలియజేయడానికై అతడు చిన్నగా దగ్గాడు. పాట ఆగలేదు.

రామచంద్రుడు బొడ్లో నుండి అగ్గిపెట్టెను తీసి ఒక పుల్లను గీచి వెలిగించాడు. ఆ ప్రాంతమంతా వెలుగు నిండింది. లోపల ఒక ముసలివాడు రెల్లు గడ్డితో అల్లిన చాప మీద కూర్చుని, స్తంభానికి ఆనుకుని, తంబురను వాయిస్తూ పాడుతున్నాడు. అతడు పాటను ఆపి; వెలుగు వచ్చిన దిక్కుగాచూసి, "ఎవ్వరాడ?'' అన్నాడు.

చేతిలో అగ్గిపుల్ల వెలుగుతుండగా రామచంద్రుడు. "మాది తూరుపు దేశం సామి. దోవన పోతుంటే మొబ్బాయి పోయింది. రాతిరి కీడ ముడుక్కుందామనొచ్చినా'' అన్నాడు. అతడా మాటలను పూర్తి చేయగానే చిరుగాలి తాకిడికి అగ్గిపుల్ల ఆరిపోయింది.

"రావలసిన తావుకే వచ్చావు. ఇంద ఇంగొక అగ్గిపుల్ల గీసి ఈ దీపాన్ని ముట్టించు'' అన్నాడు ముసలివాడు. అతడు

ఇన్ క్రెడిబుల్ గాడెస్

తంబురను కింద పెట్టిన చప్పుడు వినిపించింది.

రామచంద్రుడు చీకటిలో, "మేము మా గోన్నం లోపలకు రాకూడదేమో" అన్నాడు.

"అట్టాంటిదేమీ లేదు ఈ సత్రం కింద మూడు రాళ్ళు పెట్టి కూడొండుకు తినని బాతిలేదు" అన్నాడు ముసలివాడు.

రామచంద్రుని చేతిలోని అగ్గిపుల్ల చరున వెలిగింది. అతడు లోపలకు నడచి ముసలివాడు అందించిన కిరోసిన్ బుడ్డిని వెలిగించాడు.

"బుడ్డిని తీసుకపోయి ఆ దీగుడులో పెట్టు" అన్నాడు ముసలివాడు. రామచంద్రుడు ఆ దీపాన్ని సత్రపు తూర్పుగోడకు ఉన్న దీగుడులో ఉంచాడు. దీగుడు బాగ పొగ మారి ఉన్నది. గోడ కింద ముసలివాడు మోసుకు తిరిగే కావడి పెట్టెలు ఉన్నవి. కావడి కొయ్య గోడకు నిలవేసి ఉన్నది. ఒక పెట్టెలో ముసలివాడు ధరించే కావిరంగు బట్టలు, రుద్రాక్షలు, చిరతలు, బ్రహ్మంగారి జీవిత చరిత్ర పుస్తకం, తత్వాల పుస్తకాలు ఉన్నవి. ఇంకా అందులో పగిలిన అద్దము, ఎర్రటి తిరుమణ్ణము. విభూతి పండు వగైరాలున్నవి. రెండవ కావడి పెట్టెలో ఒక కంచము, చెంబు, కొంత ధాన్యము ఉన్నాయి.

ముసలివాని బవిరి గడ్డము అతని చెంపలను, ఎదనూ కప్పుతున్నది. అతడు సత్రం బయటకు చూస్తూ, "అడ నిలుచుకోనుండేదెవరు ?" అనడిగాడు.

"నా పెండ్లామూ, నా కొడుకు సామి. మేము గానుగంచే ఆ చెట్టుకింద పడుంటాం. అన్నం, ఉడకబెట్టుకునే దానికి లోపలింత తావు దొరికితే చాలు" అన్నాడు రామచంద్రుడు.

"దావుకేం భాగ్యం. ఈ మూల కాసంత చోటు నాకు వొదిలేసి ఈ సత్రమంతా మీదే ననుకోండి. ఎన్నాళ్ళుండినా. ఏమి జేసుకున్నా అడిగే టోడు లేడు" అన్నాడు ముసలివాడు.

9

రామచంద్రుడు ఆ స్థలంలో విడిశాడు. అతడు కొయ్య పెట్టెను సత్రంలో గోడ వారన ఉంచాడు. రెండు మూటలను పెట్టె మీద ఉంచాడు జనపనార సంచిని పెట్టెకు ఆనించాడు.

సత్రం బయట జిల్లేడుచెట్ల మధ్యనున్న రాళ్ళను మూడింటిని తెచ్చి నాగ పొయ్యిని అమర్చింది. కొయ్య పెట్టెను తెరచి వంట సామగ్రి కోసం వెదక సాగింది. కిష్టుడు వెదురు బుట్టాన్ని గోడకు ఆనించి కర్రలను పొయ్యిలో అమర్చి రగిలించ సాగాడు. రామచంద్రుడు బొక్కెనను తీసుకుని సత్రం బయటనున్న చేదబావి వెంతకు నడిచాడు.

ముసలివాడు అగంతకుల పాటులను చూస్తూ కూర్చున్నాడు ఆ చిన్న కుటుంబాన్ని చూస్తూ అతడు ముచ్చటపడ సాగాడు. అతడు చాల సంవత్సరాలుగా ఆ సత్రాన్ని అంటిపెట్టుకుని ఉన్నాడు. భిక్షాటన చేసి కడుపు నింపుకోవడం, తత్వాలు పాడుతూ జపం చేస్తూ పొద్దుపుచ్చటం అతని జీవితం. భిక్షాటన చేసి శరీరాన్ని నిలుపుకోవడం ఆధ్యాత్మిక ప్రగతి కోసమో లేక తత్వాలు పాడి ఆధ్యాత్మిక ప్రగతిని సాధించడం శరీరాన్ని నిలుపుకోవడం కోసమో— ఏది దేనికోసమో అన్నది అతనికే తెలియదు. ఎంతోమంది బాటసారులు ఆ స్థలంలో కొంతకాలం పాటు బసచేసి వెళ్ళిపోవడం అతడు చూశాడు. వచ్చినవారితో అతడు ఏమీ పెట్టుకోకుండా ఉండేందుకు ప్రయత్నించేవాడు. కాని వీలు పడేదికాదు. వారు సత్రంలో విడిసిఉన్న కొద్దికాలంలో వారితో బంధాలను ఏర్పరచుకునేవాడు. ఆ బాటసారులు సెలవుపుచ్చుకుని వెళ్ళిపోయిన పిదప అతడు తన ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అవలోకించినప్పుడు తన ప్రగతి ఇంచుక సడలినట్లు గ్రహించేవాడు. కాని మరునాడు వచ్చే ఆగంతుకులను సంతోషంగా ఆహ్వానించేవాడు. మనిషై పుట్టినవాడు సాటి మానవుని పొడను నిరాకరించుకోనూలేడు, నిరాకరించనూ లేడు. బహుశ ఈ సత్యాన్ని గ్రహించడంలో అతని ఆధ్యాత్మిక ప్రగతి ముగిస్తుందేమో

రామచంద్రుడు బొక్కెనతో నీటిని చేది ముఖం కడుక్కున్నాడు. ఎండకు కాగిన ముఖంమీద చల్లని నీరు పడగానే హాయి అనిపించింది. ప్రాణం లేచివచ్చినట్లనిపించింది. అతడు కాళ్ళు చేతులు కడుగుకుని, కడుపు ఉబ్బరించేటట్టుగా నీళ్ళు తాగాడు. తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ అతడు సత్రంలోకి వచ్చాడు.

తనముందు కూర్చుంటున్న రామచంద్రుని చూస్తూ ముసలివాడు "ఏ రాజ్జెమో ?" అనడిగాడు.

"మాది తూరుపు దేశం సామి. ఈడకు ఇనుప్పారు పైళ్ళు" అన్నాడు రామచంద్రుడు

"ఊరు పేరు చెప్పు. నేను ఆ పక్కంతా తిరిగినవాణ్నే" అన్నాడు ముసలివాడు.

"ఆ వూరి పేరు గంగపట్నం సామి. ఆ పాపిష్టి కొంపను తలుచుకో గూడదు" అన్నాడు రామచంద్రుడు.

"గంగపట్నమా?" అంటూ ముసలివాడు మోర పైకెత్తి కొంతసేపు ఆలోచించి. "జ్ఞాపకానికి రాలా" అంటూ తల దించి, "ఐనా పుట్టి పెరిగి నూరును పాపిష్టి కొంప అంటా వేంది?" అన్నాడు.

రామచంద్రుడా ప్రశ్నకు సమాధానమియ్యకుండా ఎటో చూడ సాగాడు. కిష్టుడు ఈతాకులను ఎగురుతూ, పొయ్యి ముందు కూర్చుని ఉన్నాడు. అదిచూసి రామచంద్రుడు గావుకేక పెట్టాడు: "ఓరి నీ. వొళ్ళు కాకచేప వస్తే ఉండావు గదరా. మళ్ళీ పొయ్యి సెగలో కూర్చునుండావు. లేచి దూరంగా అగ్గి బడు."

కిష్టుడు లేచి వెళ్ళి స్తంభం చాటున నీడలో కూర్చున్నాడు.

రామచంద్రుని కంఠంలోని పరుషత్వానికి ముసలివాడు విస్తుపోయాడు. ఆ పరుషత్వానికి గల కారణం తెలుసుకోవాలనే జిజ్ఞాస అతనిని పట్టుకున్నది. అతడు చుట్టూ చూశాడు. బయట చీకటి ఘనీభవించి ఉన్నది. పొయ్యిలోని ఎర్రని మంటలు ఎక్కాయి. దిగుడులోని కిరోసిన్ దీపం యొక్క కాంతులు సత్రంలోని చీకటిని పార్రదోలుతున్నవి.

హంసావలోకనం — మిరియాల రామకృష్ణ రాలిన పూలను మళ్ళీ ధరించదు విటపం ! మారిన రంగును మళ్ళీ పిలవదు పల్లవం ! కురిసిన నీటిని మళ్ళీ త్రాగదు జలదం ! పోయిన నిన్నను మళ్ళీ కోరదు కాలం ! !

చీకటికి ఆ కాంతులకు భయపడి స్తంభాలచాటు నక్కియున్నది. పొయ్యిలోని మంటలతోబాటు స్తంభాల నీడలుగూడ ఆడుతున్నవి.

ముసలివాడు, గోడవారని ఉన్న కొయ్య పెట్టెను, మూటలను, జనపనార సంచిని చూపి, "ఇంట్లో ఉండేదంతా తెచ్చేసి పెట్టినావు. యాడికి పోదామని ?" అనడిగాడు.

రామచంద్రుడు తలవంచుకుని, "సత్తా తాక బయల్దేరలేదు సామి. నిన్న నిలువున ఇల్లు ఖాళీ చెయ్యాల్సొచ్చింది. ఊరిడిసి పెట్టొచ్చేసినా" అన్నాడు.

"అట్టాంటి పన్లు ఏమి జరిగినాయి నీ ఇంట్లో" అన్నాడు. అటు ఆధ్యాత్మిక జీవితాన్ని, ఇటు లౌకిక జీవితాన్ని సమంగా ఈదుతున్న ముసలివాడు.

రామచంద్రునికి చిరాకనిపించింది. అతడు తను కూర్చుని ఉన్న చోటునుంచే అసహనంగా కదిలాడు. పందుల దగ్గర ఎవరో అజ్ఞాత వ్యక్తులిద్దరు నిలుచుని ఉండడం చీకటిలో లీలగా కనిపించింది. రామచంద్రుడు చివాలున లేచి, "ఎవురాడ పందుల్దగ్గర ?" అన్నాడు. సమాధానం రాకపోవడంతో రామచంద్రుడు పెద్ద పెద్ద అంగలువేస్తూ సత్రం బయట కొచ్చి, "ఆ పందుల్దగ్గిర ఎవ్వరంట ?" అన్నాడు.

అజ్ఞాత వ్యక్తులనుండి చీకటిలో సమాధానం వచ్చింది. "మా దీపాలవేళయ్యా ఎండల్ల అరస్తా ఉండావు మీ పందుల్ని మేము కాళ్ళుగిట్టి భుజానేసుకుని పోటంలేదు, అవీడు ఉద్దగా ఉంటే ఏపారివా అని చూస్తా ఉండాం."

రామచంద్రుడు, "సూడాలనుకుంటే సూస్కోండన్నా వాటిని బేరముకొట్టకండి. సానాదూరం పడిసొచ్చాయి. ఇప్పుడే పడుకున్నాయి." అని లోపలికొచ్చాడు.

రామచంద్రుడు మళ్ళీ కూర్చుంటూ, ముసలివాని ముఖంలోకి చూశాడు. ముసలివాని ముఖంలో ప్రశ్న ఇంకా మాయంకాలేదు.

"నా కిప్పుడు ఇల్లూ వాకిలి లేదు సామీ. నా యిల్లు నేలమట్టమయి పోయింది." అన్నాడు రామచంద్రుడు.

ముసలివాడు లౌకిక విషయాలలో ఆసక్తిని, ఆసక్తిలోని ఆనందాన్ని అనుభవిస్తూ "ఎట్ల ?" అన్నాడు.

పొయ్యిలోని ఎర్రని మంటలు ముఖంమీద నాట్యంచేస్తుండగా రామచంద్రుడు తన ఇల్లు నేలమట్టమయిన వైనం ముసలివానికి వివరించి చెప్పాడు. "పోలీసోల్లుండగా సరిపోయింది సామీ. లేకపోతే ఆ రెడ్డోడ్ని సంపి పేగుల్దీసి జందెమేసుకోనుందును. వాని తల నరికి వాని నెత్తురుతో ఊరంతా పొలి చల్లి ఉందును" అంటూ పులిలాగ రొప్పి, పటపట పళ్ళు కొరికాడు. పొయ్యి వద్ద బియ్యం మూకను గాలిస్తున్న నాగతను చేస్తున్న పనిని ఆపి తల తిప్పి చూసింది. స్తంభం చాటున కూర్చునిఉన్న కిష్టుడు ఈతాకులను నవలడం ఆపి తొంగిచూశాడు.

ముసలివాడు రామచంద్రుని సానునయంగా చూస్తూ "మీ మరేగోడు బాగ ఉన్నవాడేనా?" అనడిగాడు.

"సిన్నంగడగతావా ? కోట్లకు పడగెత్తినోడు గదా. ఏ చెరువు కింద సూసినా వాని బూములే. తోటలూ, దొడ్లూ పోగా నస్సూటయాభై యకరా ఉంది. రూపాయలు పంగే బూమి. అంతా ఊరోళ్ళ కడుపులుకొట్టి ఉద్దేసుకున్నడే."

"అట్టాటోన్తో ఎందుకు పెట్టుకుంటి వయ్యా. సావకార్లతో యవ్వారాలు పెట్టుకుంటే మనం బతుకులామా?"

"వాని దింపుడు గుల్లం గాడికి నే నేడ పోతిని సామి. నా పాటుకు నే నుంటే వాడె వచ్చి జగడానికి తీసినాడు."

"ఎట్ల ?"

"కోరుటు కొచ్చి దొంగ సాచ్చి చెప్పమన్నాడు.

"ఏమనో?"

రామచంద్రుడు ఇందుకసేపు సమాధానం చెప్పలేదు. తరువాత తనకు అయిష్టమైన సదార్థాన్ని మింగుతున్నట్లు తల ఆడించి, "ఎందుకులే సామీ. ఆ మాటలు నోటితో చెప్తేనే పాపం. మొత్తానికి నే సాచ్చి జెప్ప నన్నా. దాంతో వాడు నా మీద కంటుపెట్టుకుని ఇంత పని చేసినాడు" అన్నాడు,

"ఇంటి జాగా ఎవరిది? వానిదా? నీదా?"

'నాదనే అనుకొన్నాను సామి. సంవత్సరానికి ముందు ఆ జాగా అంతా పోరంబోకు బూమి 'ఈ తావు నాకు పట్టా జేయించు సామి, గుడిసి ఏసుకుంటానని మా పెదరెడ్డికి చెప్పుకున్నా. 'నా యింట్లో రెండేండ్లు సెద్దిగాడుగా పడుండు. పట్టాజేసిస్తా' అన్నాడోడు. ఆ పకారమే ఉన్నా. రెండేండ్లు నా నింట్లో ఉండి కాల్తో చెప్పిన పని చేత్తో చేసినా. రెండేండ్లయినాక ఏవో కాగితాల మీద యేలిముద్ర వేయించుకుని, 'ఇంగటాల్నుంచి ఈ తావు నీదే పో' అన్నాడు. ఆ కాయితాల్దీసకపోయి ఏ పెద్దేట్లో ఏసుకున్నాడో ఏమో తావు మాతం నా పేరుతో పట్టా కాలేదు ఆ కల్లెడుపు లేవీ నాకు నిన్నటిదాక తెలియవు"

పొయ్యిలో కట్టెలు మండుతున్నాయి. సాత పొంగుతున్నది. నాగ చన్నీటిని పొంగు మీద జిలకరించింది. పొయ్యిలోని మంటను తగ్గించింది.

స్తంభం చాటున నీడలో కూర్చుని కిష్టుడు సన్నగ ముక్కుతున్నాడు. నాగ వాని వైపు చూసి, "తినసినావంట్రా ?" అంది.

వాడు ఖాళీగా ఉన్న తన చెడ్డి జేబును తిరగేసి చూపించాడు.

నాగ, "ఆకులన్నీ నవలితినా. ఉరికే పారేస్తినా ?" అనడిగింది.

వాడు తను సవరి కుప్పగా ఉమిపేసున్న ఈతాకులను స్తంభపు నీడలో నుండి దోసితో ఎత్తి వెలుతురులో పోశాడు.

"తగ్గలా ?" అనడిగింది నాగ.

వాడు రెండుసార్లు తల అడ్డంగా ఊపాడు.

నాగ పొయ్యి వద్దనుండి లేచి తేమ చేతులను పైటకొంగుకు తుడుచుకుంటూ వచ్చి, కిష్టుని తలలో వేళ్ళను జొనిపి దువ్వుతూ, "ఇంకా అట్నే ఉందంట్రా ?" అనడిగింది.

"ఇంగా జాస్తయింది" అన్నాడు కిష్టుడు.

నాగ ఇందుకు ఆలోచించి వాని రెక్క పుచ్చుకుని సత్రం వెనకనున్న చేద బావి చెంతకు తీసుకెళ్ళింది. నాలుగు బొక్కెనల నీళ్ళు చేది తొట్టిలో పోసింది. చెడ్డి తీసి నీళ్ళలో కూర్చో. నేను చెప్పేదాకా పైకి లెయ్యొద్దు" అని వానిని ఆదేశించి సత్రంలోకి తిరిగొచ్చింది.

(ఇంకా ఉంది)

వేసవికాలం ... నుదుటి మీది చెమట బిందువుల్ని తుడుచుకుంటూ అదేపనిగా ఆలోచిస్తున్నారు అమర్‌నాథ్. ముందు రోజు కోయగూడెంలో టేప్‌రికార్డు చేసిన గిరిజన కార్యక్రమాన్ని చక్కని నేపథ్య సంగీతంతో ప్రసారం చేయటం గురించి ...

ఆ కొండ ప్రాంతాలు ... పచ్చని పొలాలు చిన్న చిన్న సెలయేర్లు. విల్లమ్ములు చేతబట్టి వేటాడే కోయవీరులు, ఆప్యాయతతో పలుకరించి ఇచ్చిన స్వచ్ఛమైన పుట్టతేనె. తాను వెంట తీసుకు వెళ్ళిన రొట్టెల్ని తేనెతో తినటము ... వాళ్ళ మనసులలానే ఆ తేనె కూడ ఎంతో మధురంగా వుంది. ఆ ఆలోచనలతో వున్న అమర్‌నాథ్‌కు దాహం ఎక్కువై అప్పుడే ఫైల్సు టేబిల్ మీద పెట్టి పోతున్న సీనయ్యను "మంచినీళ్ళు కావాల"ని అడిగారు.

"చూడండి — మా పని ఫైల్సు ఒక చోట నుండి మరో చోటికి తీసుకు వెళ్ళి పెట్టటం మంచినీళ్ళు ఇవ్వటంకాదు" కఠినంగానే చెప్పాడు.

అమర్‌నాథ్ తిరిగి చెప్పిన సమాధానం చిరునవ్వు మాత్రమే!

"చూశారా నా తడాఖా! ఒక్క సమాధానం చాలు. తిరిగి ఏమైనా అనగలిగారా? తోటి బంట్రోతుల్ని రెచ్చగొడుతున్నాడు" సీనయ్య.

"నీ వంతు వచ్చింది. నువ్వు విగావు. వాళ్ళ వంతు కూడ ఒకప్పుడు వస్తుంది. వాళ్ళు కూడ మనల్ని అంటారు. అదే చట్టంలో గెలగాలి. పెద్దల్ని ఎదిరించామని సంబరపడి పోకూడదు. ఆ సంబరం పాటు ఒకప్పుడు మన పాలిట శత్రువై కూర్చుంటుంది. అంతకూ ఇదీ ఒక పనేనంటావా? ఇక్కడ డిపార్టుమెంటుల్లో వెట్టి చాకిరీ! బట్టలుతకడం, నీళ్ళు తోడటం, పిల్లల్ని బడికి దిగ పెట్టడం, బజారు పని, ఎంత రాత్రయినా ఇంటికి పొమ్మనేవారుండరు. వాడి కింటి దగ్గర పెళ్ళాం పిల్లలున్నారనే ధ్యాస కూడ వాళ్ళకుండదు. మనిషిని జీవితాంతం రాచి రంపాన పెడుతుంటారు... వెధవ మనిషి జన్మ కన్న పశు జన్మ నయమనిపిస్తుంది" హితబోధ చేస్తున్నాడు రేపో మాపో రిటైరు కాబోతున్న ముసలి బంట్రోతు.

"పెద్ద పనులు చెప్పకముందే చిన్నపనుల దగ్గరే నొక్కి పారేస్తుండాలి" సీనయ్య కొంటెగా మీసాన్ని సవరించు కున్నాడు.

... ...

"రోజులా రాకుండ ఇవాళ ఆదోలా వున్నారేం" భార్య ప్రశ్న.

"నే ఆదోలా వున్నానా?... రోజులానే వున్నానే! ప్రత్యేకంగా నాలో ఏదో మార్పు గ్రహించి వుంటావు సరోజా!... మంచినీళ్ళు కావాలి"...

మంచినీళ్ళు త్రాగుతూ విజయవాడలో పాప పుట్టిన రోజు పురస్కరించుకుని ఓ మిత్రుడిచ్చిన కానుక సీల్డు పంచిని చేతిలోనికి తీసుకున్నాడు



"సరోజా' రోజూ మంచినీళ్ళు యీ వాటర్ బాటిల్‌తో నాతోపాటు తీసుకు పోతుంటాను వేసవి కాలం. విపరీతమైన దాహం. సీటు దగ్గరసా వుంటే అవసరం వచ్చినప్పుడు తాగవచ్చు. లోపవున్న పైపులు కూడ అప్పుడప్పుడు వెడిపోయి చాల ఇబ్బంది పడిపోతున్నాం......"

"చూశావటోయ్ పెద్ద బంట్రోతూ! మన తడాఖా! అమర్‌నాధ్ గారు చేతిలో వాటర్ బాటిల్, ఫ్లాస్కులో కాఫీతెచ్చు కున్నారు. యీ సెక్షన్‌లో వుండి నేను మావాడికి బుద్ధి చెప్పాను. మీసెక్షన్‌లో మీరు కూడ ఇలానే చెప్పాలి తెలుసా?" సీనయ్య మాటలకు పెద్ద బంట్రోతు నవ్వాడు.

ఆ నవ్వులో ఎన్నో రాటుపోట్లు ప్రతిధ్వనించాయి....

రోజులు మందుగా సాగుతున్నాయి.

అమర్‌నాధ్ చక్కని కార్యక్రమాలను ఎన్నుకుంటూ సాంకేతిక సిబ్బంది సహాయంతో ప్రసారం చేస్తూ శ్రోతలమన్ననలు పొందుతున్నారు. శ్రోతల లేఖల్లోకూడా అమర్‌నాధ్‌దే పై చేయి అని నిరూపించుకుంటున్నారు.........

గుమస్తాల ఖాళీను భర్తీచేయటానికి బంట్రోతులుగా పనిచేస్తున్నవారికి మూడు స్థానాలు కేటాయించారు. ఆ సర్క్యులర్ మీద సంతకాలు చేయించమని అమర్‌నాధ్ సీనయ్యకు చెప్పారు. తక్కిన బంట్రోతు లందరూ చదవలేని వారైనా ఒక్క సీనయ్య మాత్రమే పదోతరగతి వరకూ చదివినవాడు. ప్రశ్నాపత్రం కాస్త శ్రద్ధలో చదివిరాస్తే గుమస్తాగిరీ చేరుకోగలడు చదివి సంతకం చేస్తున్న సీనయ్య అమర్‌నాధ్ ముఖం వైపు చూస్తున్నాడు

గడియారం గంభీరంగా గంటకొట్టింది అమర్‌నాధ్ సీనయ్య ముఖంవైపుచూశారు

"అప్లికేషన్ పూర్తి చెయ్యి. కొద్దిపాటి శ్రద్ధ అడిగిన దానికి సరైన సమాధానం రాస్తే నాలు సాధిస్తావు. దీనికి నిదర్శనం ఆ చీ శుభ సూచకంగా కొట్టిన గంట!"

"మునుపు తమరు పనిచేసిన కేంద్రంలో వున్న బంట్రోతులకు తరిఫీదు ఇచ్చేటను నమూనా పేపర్లు తయ్యారుచేసి ఇచ్చేటను.. మా వరకూ వచ్చింది సార్! సత్యనారాయణను తమరే ఆఫీదు చేశాంట! అక్కడ గుమస్తా అయి ఇక్కడకు వచ్చాడు. ఆయన ద్వారా విన్నాం" అంటూనే గ్లాసుతో చల్లని మంచినీరు టేబిల్ మీద ఓ ప్రక్క పెట్టాడు.

ఆఫీసు పని చూసుకుంటూ ఇటు నటు తిరుగుతూ సీనయ్య కనిపెడుతూనే వున్నాడు. తాను పెట్టిన నీళ్ళు అమర్‌నాధ్ గారు త్రాగుతారా అని. సాయంత్రం పని పూర్తయిన వరకూ ఆ నీళ్ళక్కడే వున్నాయి. సంతకాలైంతర్వాత ఎవరి ఫైల్సు వారికివ్వటం జరిగింది.

గ్లాసులోని నీళ్లను క్రోటన్సు మొక్కకు పోశాదు సీనయ్య. సీటు నుంచి లేచి ఇంటికి పోతూ చూసి "ఆ మొక్క పెరిగినట్టు నువ్వు కూడ ఉద్యోగరీత్యా పెరుగుతావు" అనుకుంటూ అమర్‌నాధ్ వెళ్ళిపోయారు.

సీనయ్య మనసు మనసులో లేదు.

బంట్రోతుగా వుండి పరుషంగా అధికారి నన్న మాటలు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు.


"అవును కొన్ని ఆఫీసుల్లో వెట్టిచాకిరీ! ఎంతపని చేసినా తృప్తిపడని ఆఫీసర్ల భార్యలు, వారు చెప్పే చాడీలు తద్వారా కలిగే చిక్కులు బాధలు ... అవును ... ఆయనగారు తలంచుకుంటే నా మీద ఏ చర్య ఐనా తీసుకోవచ్చు. ఏదైనా దొంగతనం అంటగట్టగలరు. పెట్టుకున్న అప్లికేషన్ ముందుకు పోకుండ చెయ్యగలరు" విపరీతంగా బాధపడి పోతున్నాడు సీనయ్య ...

"యీ నమూనా పేపర్లు చూడు. సత్యనారాయణను ఓ గంట ఇంటివద్ద కలుసుకుంటుండు. కష్టపడి చదివితే తప్పక గుమస్తావు కాగలవు నా మాటకు తిరుగులేదు. ఇదేమాట తక్కిన బంట్రోతుల విషయంలో అనలేను. కారణం పాతకాలం వాళ్ళు. పట్టుమని నాలుగు ఇంగ్లీషు మాటలు రాయలేరు."

భుజం తట్టుతున్న అమర్‌నాధ్‌ని చూస్తూ సీనయ్య నిలువునా నీరైపోయాడు.

పెద్ద బంట్రోతు తనవైపు చూస్తున్న చూపుకు మరీ తట్టుకోలేక పోతున్నాడు.

సత్యనారాయణ సహకారంతో గుమస్తా పరీక్షలకు కష్టపడి చదివాడు. రాని విషయాలు అమర్‌నాధ్‌గారిని అడిగి తెలుసుకున్నాడు. అంచనా ప్రకారం పరీక్షకు వెళ్ళి నెగ్గుకు రాగలిగాడు సీనయ్య. అమర్‌నాధ్ సీనయ్యను పిలిచి కరచాలన చేసి ఆయనను నఖ శిఖ పర్యంతం చూశారు. ఎదురుగావున్న మంచి మనిషి అద్దంలాంటి అమర్‌నాధ్‌లో ఏం చూడగలిగాడో ఏమో సీనయ్య అర గంటలో తిరిగి వచ్చాడు. ఆ బుగ్గ మీసాలు బుల్లి మీసాలై పోయాయి. విరబోసుకున్న చెంపలు చెవుల స్థాయికి పారిపోయాయి. విగ్గులాంటి తల మామూలు మగాడి తలగా మారిపోయింది. పెద్ద





మంచినీళ్ళు కావాలి !

బంట్రోతు చిన్న బంట్రోతులూ తలో మాట అనుకుంటున్నారు.

సీనయ్యను **అమర్‌నాథ్ చూడవేలేదు.** ఏవో కార్మికుల కార్యక్రమం సవరించుకోవటములో నిమగ్నులై వున్నారు...

గుమస్తాలకూ తదితరులకూ సంతోషం కొద్దీ సీనయ్య తేనీటి విందు ఇచ్చాడు. అందరూ వచ్చారు. అమర్‌నాథ్ రాలేదు. గవర్నర్‌గారి పర్యటన సందర్భంలో జరూరుగా వెళ్ళవలసి వచ్చింది.

సీనయ్య మనసు తృప్తిగా లేదు. అందరూ వచ్చి ఆయనగారు... తన ఉన్నతి కోరిన వారు రాకపోయినందుకు మనసులో బాధపడుతున్నాడు.

ఆయన గారికని పెట్టిన టీచల్లారిపోయింది, గ్లాసుతో నీళ్ళు అలానేవున్నాయి. ప్లేట్లలోని బిస్కట్లు దీనంగా చూస్తున్నాయి

అంధకారాకార్యుల్ని స్టుడియోకు తీసుకువచ్చే చిన్నబంట్రోతుకి బిస్కట్లిచ్చి గ్లాసులో మిగిలిన నీళ్ళను క్రోటన్సు మొక్కకు పోశాడు.

అమర్‌నాథ్ మాటలు మళ్ళీ స్పష్టంగా వినిపిస్తున్నాయి—

"ఆ మొక్క దిన దినం ఎదిగినట్టే నీవు నీఉద్యోగంలో ఎదగాలి సీనయ్యా !"

"....పాపం ! శాంతంగా మంచి నీళ్ళు కావాలన్నారు. మరుటు మానేయ్యాలనగలేదు. ఇంటికివచ్చి వెట్టిచాకిరీ చెయ్యమనలేదు"

నిరుత్సాహంగా ఇంటికి చేరుకున్నాడు

"మంచినీళ్ళు కావాలి"

భార్య తెచ్చిన మంచినీళ్ళను త్రాగుతూ అమర్‌నాథ్ గారే త్రాగుతున్నట్టు తృప్తి పడుతున్నాడు సీనయ్య.

"రేపటి నుంచి కుర్చీలో కూర్చునే ఉద్యోగం. నిన్నటివరకూ అందరకూ కుర్చీలు వేసి తుడిచేవారు. ఫైల్సు పెట్టేవారు. మంచినీళ్ళు కావాలంటే ఇస్తుండేవారు. రేపటినుంచీ మీరే బంట్రోతులకు బెల్ కొట్టి మంచినీళ్ళు కావాలని ఆర్డర్లు జారీచేస్తుంటారు."

భార్యమాటలకు పుండును పుల్లతో కెలికినట్లయింది సీనయ్యకు.

"మంచి నీళ్ళు కావాలి" ఆ వాక్యాన్ని ఎన్నో సార్లు మనసులో ఉచ్ఛరించుకుంటూ అమర్‌నాథ్‌కు పాదాభివందనం చేస్తున్నాడు...

"అన్నీ సవ్యంగా బాగానే వున్నాయి సార్ ! మా ఊరు కదండి. ఇక్కడ గుమాస్తా ఖాళీ



బులుసు వెంకట రమణయ్య

సంస్కృతి – సంస్కారము

స్థూల దృష్టిని చూస్తే సంస్కృతి, సంస్కారం ఒక్కటె అని తోస్తుంది. సం + కృతి=సంస్కృతి అయింది. సం + కారము=సంస్కార మయింది. 'అలంకృతి.- అలంకారం' అనే రెండు పదాలూ ఒకే అర్థం లోనే వాడబడుతున్నవి కదా! అలాగే ఇవన్నీ- అని అనిపిస్తుంది. కాని ఇవి వేర్వేరు అర్థాల లోనే వాడుకలో ఉంటున్నవి.

సంస్కారం అనే పదం సూత్ర యుగం నుంచీ ప్రసిద్ధంగా ఉన్నది. మానవుల వివిధ కర్మలను గురించి వివరిస్తూ నలభై సంస్కారాలు ఉన్నట్లుగా "చత్వారింశతా సంస్కారైః సంస్కృతః" అనే ధర్మ సూత్రం తెలియ జేస్తున్నది.

నూతనంగా వచ్చిన యీ 'సంస్కృతి' పదానికి వేర్వేరు విధాల అర్థం చెపుతున్నారు. పరిజ్ఞానం అనే అర్థంలో (Culture) కొందరు వాడుతున్నారు. నాగరికత అని కొందరి అభిప్రాయం. ఆయా జాతుల ఆచార వ్యవహారాలూ, అలవాట్లూ, సంప్రదాయాలూ వాటి సంస్కృతి అని కొందరి అభిప్రాయం, ఇదమిత్థమని స్పష్టంగా ఎవ్వరూ నిర్ణయించడం సాధ్యం కానట్లు తోస్తున్నది. అయినా యీ పదాన్ని వాడడం ఘనతగా చాలామంది భావిస్తున్నారు. వాఙ్మయం గురించి ఉపన్యసించినా, ఇతరవిషయాలలో అభివృద్ధిని గురించి మాట్లాడినా యీ పదం దొర్లుతూనే ఉంటుంది. దీన్నిగురించి కొంత ఆలోచించవలసే ఉన్నది.

సంస్కారం ప్రత్యేకవ్యక్తికిసంబంధించినది. సంస్కృతి సంఘానికి సంబంధించినది.

సంస్కృతివలెనే సంస్కరణం అనే మాట కూడా మిక్కిలి వ్యాప్తిలో ఉన్నది. సంఘంలోని పాతపద్ధతులనూ, సంప్రదాయాలనూ విడిచి, కొత్తపద్ధతులనూ, అలవాట్లనూ- సంఘాభివృద్ధికి తోడ్పడేవాటిని ప్రవేశపెట్టడం ఈ సంస్కరణ. అయితే ఈ సంస్కరణానికీ, 'సంస్కృతికీ'భేదం ఉన్నది. 'సంస్కార' పదం కంటె 'సంస్కృతి'అన్నది బలవత్తరమైనది.

మానవునికి మన ప్రాచీనులు ఏర్పరచిన సంస్కారాలు ఉన్నా, లేకపోయినా సంస్కృతి అవసరం. సంస్కృతి ఒకే కట్టుబాటునకు ప్రతీక. కట్టుబాటు లేక తెగిపోయిన గాలిపటం వలె తిరిగే వ్యక్తి తాను బాగుపడలేడు; సంఘాన్ని బాగుచెయ్యలేడు. ఒక్కొక్క ప్రాంతానికీ ఒక్కొక్క విధమైన నాగరికత, అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి, అవే ఆ ప్రాంతీయుల ప్రత్యేకతను కళ్లకు కట్టినట్లు చూపుతాయి.

కాలాన్నిబట్టి ఇతరములతో పాటు సంస్కృతి కూడా మార్పు చెందుతుంది. ఆ మార్పు సంఘానికి మేలుకూర్చే విధంగా ఉండాలి. సంస్కృతిని గురించి మాట్లాడేవారి దృష్టి, అభివృద్ధిమీదనే ఆధారపడి ఉంటుంది. సమాజాభివృద్ధికి ఉపయోగించని సంస్కృతివల్ల ప్రయోజనం వుండదు.అట్టి సంస్కృతి లేకుండా ఉంటేనే ఎంతో మేలని అనిపిస్తుంది.

వుందని తెలసింది. అందుకు గాను కాగితం పెట్టుకుంటాను. తనకు తెలిసిన వారు చాలమందున్నారు. తప్పక సహాయం చేయాలి సార్ !"

"అలాగే సీనయ్యా! తప్పక చేస్తాను – ఇష్టంలేనివారిని ఎవరినో వేసి బాధపెట్టేకన్న మీ ఊరు సంతోషంగా కాలం గడపవచ్చు. ఉన్న ఊర్లో నాలుగు డబ్బులు మిగిలించి కూడబెట్టు – ఖర్చు తగ్గించు – పిల్లల భవిష్యత్తు చూసుకో" మంచి మనసుతో దీవించి చేసిన పని.

సీనయ్యకు కడప వేసినట్లుగా కాగితాలు వచ్చాయి ...

సంతోషంగా అందరివద్ద సెలవు పుచ్చుకుని స్టేషన్‌కు బయలుదేరాడు. అందరివద్దా సెలవు పుచ్చుకున్నాడు. గాని తనకు భిక్ష ప్రసాదించిన అమర్‌నాథ్ జాడ కనుపించటం లేదు.

ఇరవైసూత్రాల పథకంపై కాలేజీ వాళ్లేర్పాటు చేసిన గోష్ఠిలో పాల్గొని కేంద్రానికి కావలసిన కార్యక్రమం తయారు చేయటానికి హుటాహుటి పోవలసి వచ్చింది అమర్‌నాథ్‌కు.

ఏం చేయలేని పరిస్థితిలో ఆయన ఆఫీసు గదిలో టేబిల్ మీద ఓ గ్లాసులో నీళ్లు దానిమీద మూతపెట్టి (కోటను) మొక్కకు ఆఖరు సారిగా నీరుపోసి వచ్చాడు.

స్టేషన్‌కు ఒకరిద్దరు బంట్రోతులు తెలిసిన గుమస్తాలు వచ్చారు. అందరిలోనూ ఆఖరుసారిగా మాట్లాడుతున్నా అమర్‌నాథ్ గారిని చూడలేకపోయానే అని సీనయ్య బాధ పడుతున్నాడు.

దూరం నుంచే చేతులూపుతూ అమర్‌నాథ్ స్టేషన్‌లో అడుగు పెట్టారు

సీనయ్య ఆనందాని కంతులేదు. కాళ్లకు వందనం చేశాడు.

ప్రక్కనుంచే పోతున్న గోల్డ్‌స్పాట్‌ని తీసుకుని స్వయంగా విప్పి "తప్పక పుచ్చుకోండి సార్"' అని దీనాతి దీనంగా వేడుకున్నాడు.

"తిపి తగిలిందో మళ్లీ గొంతు గురగుర్మంటున్నాదగ్గు– మిగిలిన ప్రోగ్రాం రామారావు గారికి అప్పజెప్పి పరుగు నడకలమీద వచ్చాను– దాహంగా ఉంది. మంచినీళ్లు కావాలి. అదిగో రైల్వేవాళ్ల ధర్మమా అని ఆ పైపులో ఐస్ నీళ్లు– గ్లాసులో త్వరగా తీసుకురా! రైలు కదిలే సమయం కావస్తోంది"

సీనయ్య స్వయంగా తెచ్చిన మంచినీళ్లను తృప్తిగా త్రాగారు.

రైలు కూతతో బయలు దేరటానికి బండెక్కిన సీనయ్యకు ఖాళీ గ్లాసు కాదు అమర్‌నాథ్ అందించింది. అందులో తన కోసం విప్పి వుంచిన గోల్డ్‌స్పాట్ నింపి మరీ ఇచ్చారు.

రైలు కూతలో కూడ మంచినీళ్లు కావాలన్న ధ్వని ప్రతిధ్వనిస్తోంది.

కేళాళి

కె. రామలక్ష్మి

కె. సి. హెచ్; వై. ఏ. కె. గన్నేరువరం

నేటి నవయువతులు రోడ్లపై జుగుప్సా కరంగా అర్ధనగ్నంగా కనిపిస్తూ మగవారిని ఆకర్షిస్తున్నారే —ఇందుకు బహుశా మీ లాంటి రచయిత్రులే కారణం ఏమో?

కాదు. రోడ్లపై మగవాళ్ళు చేసే జుగుప్సా కరం అయిన కామెంట్సు కారణం. యీ తిరుగుబోతులకి జాకెట్లకంటే బిగువైన షర్టులు. అమ్మాయిల జాట్టుకంటే పొడవైన కేశాలంకరణ, ఆడంగి నడకలు, ఇవన్నీ అమ్మాయిలని జుగుప్సా కరంగా కనిపించేలా చేయడం లేదా మీకు? పెళ్ళయ్యేదాకా సరదాగా ఫాషన్‌కి వేసుకునే అమ్మాయిల దుస్తులేనా అసహ్యంగా వుండేది? ఒంటి నిండాబట్ట కప్పుకున్నంత మాత్రాన మీరు కామెంట్‌చేయరా? అదిగో వెడుతోందిరా పతివ్రత! అనే స్తారు. మీ మాటలు పట్టించుకోకుండా వాళ్ళిష్టమువచ్చినట్లు వాళ్ళుండ కల్గడమే నయం అమ్మాయిలకి.

వి. ఎస్. వి. కందికుప్ప

కొన్ని కొన్ని సన్నివేశాలలో తెర మీద వచ్చే డైలాగులు ప్రేక్షకులే చెప్పేస్తున్నారు.

అవి రాసినందుకే డైలాగు బ్రహ్మలనీ డైలాగు కింగ్‌లనీ భుజం తట్టుకుంటున్నారు! స్లోగనులు డైలాగుల కింద చలామణి చేసిన పిచ్చి మామూలు మనుషులు ఎలా మాట్లాడుకుంటారో మరిచి పోయారు.

కె. బి. కొవ్వూరు

మిమ్మల్ని నరికి కాకులకి గద్దలకి వేయాలని రాసిన పాటకునికి ఎంతో సాహసం ఉన్నప్రదర్శించి రాసిన మీకు ధన్యవాదాలు.

అనవసరం సోదరీ, నేనూ అతగానిలాగే రాస్తే నా ప్రత్యేకత పోదా!! అయినా ఈ దేశంలో సగటు మగవాడు ఎలా ఊహిస్తాడు అన్నది రాస్తేనా పాటకులు రుచిమూస్తారనే ఆ ఉత్తరం వ్రాస్తే ఆయన తను చెప్పదల్చుకున్నది నిర్భయంగా చెప్తే —అలా అనిపిస్తుందట.

బి. ఎల్. నెల్లూరు

మధ్యలో ఉంటూలు పడి రాస్తేకి అత్త కొడుకుని చేసుకుని పూర్తిచేస్తారు కాని నిజ జీవితంలో అత్త కొడుకులు ఏభయిలరవై వేలు అడుగుతారే—వాళ్ళకి మీ జవాబు ఏమిటి?

ఏంలేదు—ఆ ఏభయ్యో అరవయ్యో అమ్మాయితే యిస్తే పోయి అని! అమ్మాయిలు యీ మాట అడగకలిగిన రోజున — అన్నీ సర్దుకుంటాయని!

పి. ఆర్. ఎమ్. తాడికొండ

సృష్టికి మూలం ఆదిశక్తి కదా? శక్తి అంటే స్త్రీశబ్దం పలుకుతోందికదా? ఆ శక్తివల్ల సృష్టింపబడ్డ పురుషుడు గొప్పగా చెప్పలేక పోయినప్పటికీ సమానంగా చూడక అవకాశం వస్తే ఆ శక్తిని అణగ్రతొక్కాలని చూస్తాడు. ఎందుచేత?

సృష్టికి కారణం కాగలదేగాని సృష్టించిన్న దానేమన్న [illegible] [illegible] వుంటుంది.

ఎస్. ఎమ్. కె. ఆర్. రాజాం

కె. రా. గారు మంచికి మారుపేరు ఏమిటి? మనిషి!

మీరు ఎక్కువగా ప్రేమించేది రచనా జీవితంలోనా? సంసార జీవితంలోనా?

రెండింట్లోనూ —నేను —తామరాకుపై నీటి బొట్టులాగ!

జి. వి. జి. కరీంనగర్

తమ వంకలు చూసుకోరుగాని ఎదుటి వారికి వంకలు పెడ్తా రెందుకు?

ఎదుటివాడి వంకలు మనకు కనిపించినంతబాగా అతగాడికి కనిపించవు అలాగే మనవి పై వాళ్ళకి కన్పించినట్టు మనకి కన్పించవు!

బి. ఎస్. బి. కనిగిరి

ప్రయోజనకరమైన వర్ణాంతర వివాహాలను సినిమాలలో పెట్టే నిర్మాతలు వారి నిజ జీవితాలలో వీటిని అంగీకరిస్తారంటారా?

ముందు అనుమానించడం తప్పు వారు సదుద్దేశ్యంతో చేసిన పని, సినిమాలో అయినా శంకించడం దేనికి ఆ మాత్రం అభ్యుదయ ధోరణినా కనుపరచినందుకు సంతోషించాలి. మనలో మాట! ఈ ఆదర్శాలువల్లె వేసేవాళ్ళు, వివాదాలలో, ఉపన్యాసాలలో కంటులేచే వాళ్ళు— నమ్మి చేస్తున్నారనుకుంటున్నారా? నాకు తెలిసిన ఓ మహా విప్లవకవి ఇంట తద్దినాలు పెడతారు. బయట ఏ నమ్మకంలేదని అంటున్నానే వుంటారు!

కె. ఎమ్. ఎస్. పెనుమంట్ర

[illegible] [illegible] చాలాగారం [illegible] చూసినవన్నీ రాసాని [illegible] [illegible]. ఇలా అయితే పెద్ద [illegible] [illegible] [illegible]?

[illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉండాలి—ప్రయత్నించి కూడా [illegible] [illegible].

ఎ. వి. ఏ. పామర్రుకోట

స్త్రీలంటే పురుషులకు చులకనాభావం అంటారేం [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

అంటే చులకనాభావం వుంటుని [illegible] [illegible] బాధగా వుందనా, మీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible], తెలియదా?

ఎస్. ఆర్. జి. ఆర్. నిజామాబాదు


రంగనాయకమ్మగారు నాస్తికవాది [illegible] [illegible] [illegible] నాడంలో పరిశీలిస్తూ స్త్రమమైన నిర్ణయాలు తీసుకుంటారు [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] వ్యక్తిత్వంలో వుందని [illegible] [illegible] [illegible]

చిత్రం నా ఉనికి రంగనాయకమ్మలదిప్పుడు. నా ఆలోచనలు రంగనాయకమ్మ ఆలోచించిపెట్టదు నా బ్రతుకుని బ్రతికి పెట్టదు నా బాధ్యత తాను మోసిపెట్టదు. అందుచేత నన్ను నా వ్యక్తిత్వం ప్రయత్నిస్తే [illegible] [illegible] మారడానికి నేనెందుకిష్టపడను, ఒంటరిగా మనిషి కాదు. నా బాధలు పంచుకొని వాళ్ళు నా బాధ్యతలు పంచుకోలేరు [illegible]

విశాల్. బరంపురం

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎలా?

అందుకేనని [illegible] [illegible]... [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?



వారఫలం

మహేష్

25-2-1977 శుక్రవారం మొదలు
3-3-1977 గురువారం వరకు

మేషం :— ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలనువింటారు. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి,

వృషభం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ముమ్ముందు ఉపయోగించగల వ్యక్తులను కల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

మిథునం :— మీ కార్యక్రమాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మిఠాయిలూకు వస్తువులు పోవచ్చును.

కర్కాటకం :— మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం :— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారితో గౌరవం బాగుంటుంది.

కన్య :— అనుకూలమైన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల :— ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

రాలిన ముత్యాలు

శ్రీ సోమసుందర్ ....

'గాడ్‌ని తిరగేస్తే డాగ్'
అవుతుందన్నాడు ఇంగ్లీషు వాడు !
చిచ్చీ వాన్ని ముట్టకు; ఒళ్ళంతా చీడలు
గజ్జి కుక్కకి కలవరం ఎక్కువ!

వృశ్చికం :— భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన వ్యయంచేస్తారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది అలంకార వస్తువులు కొంటారు

కుంభం :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఏ వ్యవహారంలోను మొగమాటాలు తగవు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది.సంతోషకరమైన సమాచారం అందగలదు.★

సీరియల్

మగాడి కళ్ళు

పైడిపాటి సుబ్బరామశాస్త్రి

సరోజిని చూడడానికి తిరిగి రెండు రోజులలో చింపమ్మ తిరిగి వచ్చింది. తాను విజయవాడలో వున్న రోజులలో సరోజిని కోసం ఎన్నో సంబంధాలు వాకబు చేసింది. వాటి విషయం సరోజినికి చెప్పింది. ఇప్పుడు మరికొన్ని సంబంధాలు సరోజిని చెవిని వేసింది.

"ఏటి సూతకం కదా! అని మనం ఊరికే కూర్చోకూడదు. అప్పటికప్పుడు సంబంధాలు దొరకవు. ఎక్కడివి అక్కడ బిగిసిపోతాయి. కనుక యిప్పటినుంచీ వాటిని అమలులో పెట్టాలి" అని చింపమ్మ మతం.

చెప్పినవన్నీ సరోజిని శ్రద్ధగా విన్నది.

"అన్నయ్య నీ పెళ్లి చూడకుండానే వెళ్లిపోయాడు. ఈ అత్తయ్య అయినా చూచే గీత వుందో లేదో! నీవు కల్యాణం బొట్టు పెట్టుకొని పెళ్లి పీటలమీద కూర్చుంటే, ఈ కళ్లతో చూసి సంతోషించాలని వుంది. కాని దానికి నోచుకోవద్దూ ?" అన్నది చింపమ్మ.

తన కొడుక్కి యిమ్మని తనను నాన్నను అత్తయ్య అడిగితే ఆయన నిరాకరిస్తే, నిరాశ చేసుకొని, తన తండ్రి పోయిన తర్వాత, అత్తయ్య తనకు సంబంధాలు వెతుకుతోందనీ, పెళ్ళి కాలేదనీ బాధ పడుతోందనీ అంటే ఎంత ఓర్పు వుండాలి! రక్త స్పర్శ వున్నవాళ్లకు అనురాగం పోదు — అనుకుంటోంది సరోజిని.

చింపమ్మ తిరిగి యిలా అంది :

"ఇప్పటికే నీ వయస్సు ఎక్కువమ్మా! కాలయాపన చేస్తే అసలు పెళ్లి కావడమే కష్టమవుతుంది. రెండవ పెళ్లివాణ్ణే చేసుకోవలసి వస్తుంది. అప్పుడు చాలా సమస్యలుంటాయి. ఆలోచించుకు మేలుకో.

నేనుకూడా 'హరీ' అన్నానా, నీకు పెళ్లి కాలేదని బాధపడేవారే వుండరు. మావాడికి మాత్రం నీ పెళ్లి సంగతి ఏమి పడుతుందమ్మా! నీమీద నాకున్న అభిమానం నా కొడుకుకు వుంటుందని ఎల్లా అనుకుంటాం ? ఆ వేలుకు ఆ వేలు ఎడం. అదీకాక, వాడి సొంత విషయాలు వాడు చూసుకోవాలి కదా !"

జీవితంలోని సత్యాలు చింపమ్మ విప్పి చెబుతూ వుంటే, తర్వాత తన గతి ఏమవుతుందో అని సరోజినికి ఆందోళన కలిగింది.

"అత్తయ్యా ! నాకున్న లోకజ్ఞానం, నా పెళ్లి సంబంధాలు నేను వెతుక్కోవడానికి చాలినది కాదు. నువ్వు వెదకినవాటిలో వున్న మంచి చెడ్డలు కూడా నేను విమర్శించుకోగలననే నమ్మకం నాకు లేదు.

పెళ్లికూతురు సంబంధాలు వెతుక్కోవడం హాస్యాస్పదం కదా! ప్రేమ పెళ్లిళ్ళు, నవలల్లో, కథల్లో, సినీమాలలో సమృద్ధిగా వుంటాయి. నిత్య జీవితంలో చాలా తక్కువగా వుంటాయి. వాటిలో చాలా వాటి ఫలితాలు భయంకరంగా వుంటాయి. ప్రేమ గుడ్డిది అనే మాట వుండనే వున్నదికదా!

కాబట్టి ప్రేమ పెళ్లిళ్ళు మన గుమ్మంలోకి రావు. నాన్నే నా పెళ్లి చేయవలసినది. ఆ అదృష్టానికి నేను నోచుకోలేదు. నాన్న తర్వాత నాన్న అంతదానవు నువ్వున్నావు. ఆలోచించు. నా దగ్గర వున్నవి ఆరువేల రూపాయలే అని నీకు ఎప్పుడూ

(గత సంచిక తరువాయి)

చెప్పలేదు. నువ్వు ఏది మంచి సంబంధమని నిర్ణయిస్తే దానికి ఒప్పేసుకుంటాను."

చింపమ్మ తెల్లబోయింది. మేనగోడలు దగ్గర చాలా డబ్బు వున్నదన్న భ్రమ పోయింది. అన్న ఎన్ని సంబంధాలు చూసినా ఆ ద్రవ్యపరిధిలోనే చూశాడన్న మాట! అందుకనే కుదురలేదు. ఉద్యోగాన్ని చూసి చేసుకుంటారని భ్రమపడి వుంటాడని అనుకుంది.

"అయితే కట్నం మనం ఇవ్వలేమన్న మాట! రెండు వేలు పైచిల్లర పెళ్లి ఖర్చే అవుతుంది కదమ్మా! ఉద్యోగాన్ని చూసి చేసుకునేవాడు వస్తేనే నీ పెళ్లి సాధ్యం."

"అత్తయ్యా! నాన్న సంవత్సరీముఖాలు వెళ్లాలికదా !"

"అవునమ్మా! నేను మా యింటికి వెళ్లి వస్తాను" అని చివాలున లేచింది. "ఏదయినా అవసరం కలిగితే కబురు చేయి. వస్తాను" అంది, వెడుతూ.

వెంటనే సురేఖ గదిలోకి సరోజిని వెళ్లింది. సరోజిని వెనుక కృష్ణప్ప ఆ గదిలో ప్రవేశించాడు. సురేఖ సరోజినిని గదిలోకి ఆహ్వానించింది.

"నువ్వెప్పుడు వచ్చావురా ?" అంది కృష్ణప్ప వంక చూసి.

"ఇప్పుడే. ఇంకా వస్తూ వుంటేనే" అన్నాడు కృష్ణప్ప

జరిగిన కథ-7: కొడుకు సూర్యానికి సరోజినిని యిచ్చి పెళ్లి చేయమని అన్న శేషయ్యని అడుగుతుంది చింపమ్మ. ఆస్తి, చదువు లేని సూర్యానికి సరోజినిని యివ్వటానికి ఒప్పుకోడు శేషయ్య. ఉన్న ఆస్తి సరోజిని చదువుకి కరిగిపోగా గత్యంతరం లేక హైస్కూల్లో టీచరుగా చేర్పిస్తాడు శేషయ్య. సూర్యం మంచి పురోహితుడుగా పేరు సంపాదించుకుంటాడు. ప్రయివేటుగా ఎం. ఏ. పూర్తి చేస్తుంది సరోజిని. తను తన భర్తకు ఎలా దూరమయ్యిందీ సరోజినికి చెప్తుంది తోటి టీచరు సురేఖ. తను తన సంపాదన దాచుకోవడం అన్నకి కంటగింపుగా వుందని అతని మాటలవల్ల గ్రహిస్తుంది సురేఖ. సురేఖ తండ్రి మరణిస్తాడు. సురేఖపట్ల పెడసరంగా వుంటుంది వదిన గంగమ్మ. అన్న ఇంటినుండి వెళ్లిపోయి వేరే వుంటుంది సురేఖ. తండ్రి పోయినతర్వాత ఒంటరితనంతో బాధ పడుతుంటుంది సరోజ.

"ఏమిటిరా, విశేషాలు ?" అన్నది సురేఖ.

"ఏమీ లేవు !"

"బిస్కట్లు పెట్టమన్నావా ? ఉప్మా చేయమన్నావా ?"

"ముందేమో బిస్కట్లు పెట్టు. అవి తింటూ ఉంటే ఉప్మాచేయి" సురేఖ నవ్వుకుంది సరోజిని బిగ్గరగానే నవ్వింది. సరోజిని వంక కృష్ణప్ప తెల్లబోయి చూశాడు. వాడికి తానన్నదానిలో నవ్వవలసినంత విషయం కన్పించలా. "మీ అమ్మా, నాన్నా, ఏమంటున్నారురా ?" అని అడిగింది సురేఖ బిస్కట్లు పెడుతూ.

"నువ్వు బోలెడంత డబ్బిచ్చావుటగా !" అని గట్టిగా కళ్ళు మూసుకొని తెరిచాడు.

"ఎవరు చెప్పారురా ?"

"నువ్వు చెప్పకపోతే నాకు తెలియదా ఏమిటి ? నాన్నే చెప్పాడు అమ్మతో. చెబుతూ ఉంటే విన్నాను. నువ్వు ఆడబ్బు ఇవ్వకపోతే, మాయింట్లో సామానంతా బాకీల వాళ్ళు తీసుకుపోయేవారుట !"

"అంత ఇరుకులో వున్నాడన్నమాట అన్నయ్య! జబ్బు వచ్చేదన్నమాట !"

"ఇరుకేమిటి ? ఇరుకులేదు. ముందుహాలులో కూర్చున్నాడు."

సురేఖ నవ్వింది. సరోజినికి నవ్వాగలేదు.

"మీ అమ్మ ఏమని అంటోందిరా ?"

"ఏమీ అనడంలా. నువ్వు మంచిదానివని అంటుంది."

"ఎప్పుడన్నదిరా ?"

"డబ్బు వచ్చిన రోజున" '.

"నిజంగా ?"

"నిజంగా. నేనేమీ అబద్ధం చెబుతానా ? అబద్ధం చెబితే కాశీలో కపిలగోవును చంపినంత పాపం వస్తుంది. తెలుసునా ?"

"నాకేం తెలుస్తుందిరా ?"

"అబ్బ ! తెలియదా ఏమిటి ? చిన్నపిల్లవాణ్ణి నాకే తెలిస్తే"

కాశీ పుణ్యక్షేత్రమనీ, అక్కడ మంచిపనులే చెయ్యాలనీ, గోహత్య ఘోరపాపమనీ, ఈ దేశంలో చిన్న పిల్లలకు కూడా తెలుసు. అసలు పాపం అంటే ఏమిటో వివరించడం కష్టమయినా, అది అంటే ఏమిటో తెలుసుకునే శక్తి చిన్నపిల్లలకు కూడా రక్తనిష్ఠంగా ఉన్నదని సురేఖ అనుకుంది. కనీసం తెలిసినట్లుగా అన్న అనిపించడం విశేషం—అనుకుంది.

"నన్ను మంచిమనిషి అని మీ అమ్మ ఎందుకందిరా ?"

''అనదా ఏమిటి డబ్బిస్తే? అనకపోతేవా, మానాన్న మళ్లీ దంచుతాడు.''

ఈ చివరిమాటకు ఇద్దరూ విరగబడి నవ్వారు.

''అమ్మా, నాన్నా, కులాసాగా ఉన్నారా ?'' అని అడిగింది సురేఖ. అడుగుతూ ఉప్మా ప్లేటులో పెట్టి ముందు ఉంచింది. దానిని ముట్టుకుని ''అబ్బ ! వేడి ! చెబుతానుండు'' అని ఆ వేలు నోట్లో పెట్టుకుని చప్పరిస్తున్నాడు. ''నేను విసురుతానుండు'' అని విసనకఱ్ఱతో విసరడం ప్రారంభించింది సురేఖ. కొంచెం చల్లారగానే తినడం ప్రారంభించాడు. వాడికి ప్రశ్న జ్ఞాపకం వచ్చింది.

''ఏమిటే అడిగావు ?'' అన్నాడు.

''అమ్మా, నాన్నా, కులాసాగా ఉన్నారా అని అడిగాను'' అని నవ్వింది సురేఖ.

''మరే, నాన్నకు మూడు రోజులనుండి జ్వరం. లంకణాలు.''

''వెధవా ! రాగానే చెప్పలేదేం ?''

''నువ్వు అడిగావా ? ఇప్పుడడిగావు. చెప్పాను''

''జ్వరం తగ్గలేదా?''

''లేందే !''

''డాక్టరుగారెవరయినా వస్తున్నారా ?''

''లేదత్తయ్యా ! మరేమో, డాక్టర్ ఇంటికి వస్తే పదిరూపాయలు ఇవ్వాలిట ! మందులు వ్రాసిస్తే మళ్లీ వాటికి డబ్బు అవుతుందిట !

''వృధాగా పాతిక రూపాయలవుతై. నాదగ్గర డబ్బులేదు. మిరియాల కషాయం త్రాగుతా'' నన్నాడు మా అమ్మతో నాన్న. మా అమ్మేమో వదినెదగ్గరకు వెళ్లి నేనయినా అప్పుపట్టుకువస్తాను. ఇది ఏజ్వరముక్రింద తేలుతుందో—అంది.

మా నాన్నేమో ఆయింటికి వెడితే కాళ్లు విరగ కొడతాను. మళ్లీ అప్పుకోసం రావద్దని మా అమ్మాయి చెప్పివేసింది. అన్నాడు. దానితో రావడం మానుకుంది.''

సురేఖ ముఖం చేతులతో కప్పుకొని ఏడవడం మొదలు పెట్టింది.

''ఇంతా అయితే మూడురోజుల జ్వరం. అన్న ఆరోగ్యం కోసం సురేఖ తపించి పోతోంది. అన్నా చెల్లెళ్ల అనుబంధం అల్లాంటిది. ఏమీ ఎరగవిదాన్ని నాకేం తెలుస్తుంది ?'' అనుకుంది సరోజిని.

''కిష్టప్పా ! నువ్వు వెళ్లిపో పెందరాడే'' అని సురేఖ వాడిచేతిలో అర్ధరూపాయి పెట్టింది.

''అత్తయ్యా ! నువ్వు వెడితే, నేను ఇక్కడకు వచ్చినట్లు మాత్రం చెప్పకు'' అని వెళ్లిపోయాడు వాడు.

''సరోజినీ ! మా అన్నయ్యను చూడంది నేను వుండలేను. తర్వాత నీకిస్తాను. ఒక పాతిక రూపాయలు ఇవ్వు. ఇప్పుడు బాంకుకు వెళ్లడానికి టయిము లేదు. తీసుకెళ్లి మా అన్నయ్య చేతిలో పెడతాను వెళ్లేదాకా ప్రాణం రెపరెప లాడుతోంది'' అన్నది.

''అక్కా ! దారిలో గ్లూకోజ్ నువ్వు కొనుక్కు పట్టుకు వెళ్లు, జ్వరంలో దానిఅవసరం ఉంటుంది'' అని ముప్పై రూపాయలిచ్చింది. సురేఖ రిక్షావాణ్ణి పిలిచి బేరమాడకుండానే కృష్ణలంకకు వెళ్లిపోయింది.

20

సరోజిని తన ఇంట్లోకి వచ్చి వెన్ను వాల్చింది.

''మా అమ్మ ఉన్నదా, వెళ్లిందా'' అని వచ్చి అడిగాడు సూర్యం.

''కొద్దిసేపు క్రింద వెళ్లిపోయింది బావా !'' అన్నది సరోజిని.

''అయితే, నేను వెడతాను'' అని లేచాడు సూర్యం.

''బావా ! కూర్చో ! నీతో ఒక పని కావలసి వచ్చింది.''

''నా తో నా ?''

''నీ తో నే !''

''ఆశ్చర్యం !''

''ఆశ్చర్య మెందుకు ? నీతోమాత్రం పను లుండవా ? అసలు న్యాయం చెప్పాలంటే నీవంటి వాళ్లతో పనులున్న వారే, ఎక్కువమంది ఉంటారు, తెలుసునా ?''

''తెలియదు. ఇప్పుడు తెలుసుకుంటున్నాను ! కాని నావంటి వాళ్లతోనే ఎందుకుంటాయి ? నాలో విశేషం ఏమిటి ?''

''విశేషం సంగతి అల్లా వుంచు. మనిషికి మనిషితో పని ఉంటుంది. ఇద్దరూ మనుష్యులు కనుక.''

''మనిషికాని వాటితోనూ మనిషికి పని ఉంటుంది కాని—నువ్వు చెప్పింది ఒప్పుకుంటాలే !''

''అందులో వైదిక వృత్తిలో వున్న నీవంటి బ్రాహ్మణోత్తముడితో, మనిషికి పుట్టిన దగ్గర నుండి, చచ్చేదాకా పని ఉంటుంది.''

''సరే ఒప్పుకున్నాం. ఇప్పుడు మనతో ఎల్లాంటి పని ?''

''ఎడంగా వున్న, లేక, ఎడబాటయిన, భార్యాభర్తల సంసారం పొత్తు చేయడం.''

''ఆ కలపడం నేర్పు నాకులేదే ! నేను కటిక బ్రహ్మచారిని. సంసారం లేనివాడు సంసారాలనేం పొత్తుచేస్తాడు ? అయినా పోట్లాడుకునే మొగుడూ పెళ్లాల మధ్యకు బుద్ధి వున్నవాడెవడూ వెళ్లడు. వాళ్ల ఏడుపు వాళ్లు ఏడిచి, ఎప్పుడో అప్పుడు, వాళ్లంతట వాళ్లు కలవాల్సిందే.''

''నీకు ఆనేర్పు వున్నదని నీకు తెలియదు. నాకు తెలుసు''

''ఇదొకటా ? నాసంగతి, నాకు తెలియనిది, నీకు తెలిసేటంతటి తెలివిగలదానవు నీవయినప్పుడు, నీవే కటిక్కిన ఆపని చేసి ఉండవచ్చునే !''

''నేనే చేయదలుచుకున్నాను—కాని నాఒక్కదాని వలన అది సాధ్యమయేది కాదు. మనం ఇద్దరం కలిస్తే అది అవుతుంది.''

''అయితే తప్పకుండా కలుద్దాం. కార్యం పూర్తిచేద్దాం ''

సరోజిని సూర్యం చమత్కారానికి అనుకుంది.

''ఏకార్యం ?'' అని ప్రశ్నించింది.

''స్త్రీ పురుషులను కలిపే కార్యం''

''అల్లా అనరాదు. భార్యా భర్తలను కలిపే కార్యం అనాలి. అంతకంటె ఒబ్బిడిగా మాట్లాడితే, ఒక సంసారాన్ని పొత్తుచేసే పుణ్యకార్యం అని అనాలి''

''సరే ! నువ్వన్నావుగా ! నేనూ అన్నట్లే ! వివరాలు చెప్పు !''

వంగదికుప్ప

''బావా ! నీ ధోరణి చూస్తే, నువ్వు నా మాట తేలికగా తీసిపారవేస్తున్నట్లుగా కన్పిస్తోంది. ఈ ఉపకారం నీవల్ల కావాలి బావా !'' అంది దీనంగా.

''ఎవరికి ?''

''నాకు – అని అనుకొని చెయ్యి !''

''నీకు అని అనుకుంటే తప్పకుండా చేస్తాను.'' సరోజిని, సురేఖ చరిత్రను, చెప్పదగినంతవరకు సంగ్రహంగా చెప్పింది. సురేఖ భర్త చిరునామా యిచ్చింది.

''నువ్వు ఆ గ్రామం వెళ్లి, ఆయన పరిస్థితి విచారించి, ఆయన తిరిగి ఆమెను స్వీకరించే అవకాశం వున్నదేమో తెలుసుకురావాలి. ఇది ఆ అమ్మాయి నా ద్వారా చేయిస్తోంది అని అనుకోకు. ఆమెకేమీ తెలియదు. తెలియకూడదు. నేనే చొరవ తీసుకుంటున్నాను. ఇవిగో పది రూపాయలు'' అని యిచ్చింది. ఇచ్చి –

''బావా ! సురేఖను నేను అక్కా ! అని పిలుస్తాను. ఆమె నా స్నేహితురాల. నేను మీ యింటికి వచ్చినప్పుడు నాన్న శవం దగ్గర ఆమె ఒక్కర్తే కూర్చొని, నాకెంతో ఉపకరించింది. ఆమెకు బోలెడంత బలగం వుంది. అయినా వారి సంసారాన్ని పొత్తు చేయలేకపోయారు. ఆమె చేసిన తప్పు అల్లా ఏమిటంటే – చొరవచేసి భర్త దగ్గరకు వెళ్లలేక పోవడమే. అందుచేత యౌవనకాలం అంతా శిక్ష అనుభవిస్తోంది.''

''సరోజినీ ! నీ వేదనను అర్థం చేసుకున్నాను. కాలం అనేది చాలా అమూల్యమైనది. అది గడచిన తర్వాత చేసే ప్రయత్నం మనుష్యాధీనమై యుండదు. దైవాధీనం ! దైవంమీద భారం వేసి ప్రయత్నిస్తాను'' అని లేచి వెళ్లిపోయాడు.

మూడు రోజుల తర్వాత సూర్యం తిరిగి వచ్చాడు.

''సరోజినీ ! వెళ్లివచ్చాను'' అన్నాడు.

అతని ముఖాన్నిబట్టి ఫలితం తెలుసుకోవడానికి సరోజిని ప్రయత్నించి విఫలురాలయింది.

''కాయా ? పండా ?'' అని అడిగింది.

''అంటే ?''

''స్వీకరిస్తాడా ? లేదా ?''

''దోర''

'అంటే !''

''ఆయన రెండవ వివాహం చేసుకున్న మాట నిజమే. కాని యిటీవల ఆమె చనిపోయింది ఆమెకు అయిదేళ్ల పిల్లవాడున్నాడు. నేను ఏదో పరదేశ బ్రాహ్మణుడు వెళ్లినట్లుగా వెళ్లి, వాళ్ల యింట్లో పరిచయం చేసుకున్నాను. పాపం ! రామబ్రహ్మం గారు, తన రెండు వివాహాలూ, రెండు విధాలుగా అయినందుకు విచారించారు. '

సరోజిని నిట్టూర్చింది.

''మొదటి పెళ్లాం వస్తుందేమో, ప్రయత్నించరాదా ?'' అని అడిగాను. ఆయినకు ఇప్పటికీ, ఎప్పుడో కత్తిరింపబడిన శిఖ సంగతి జ్ఞాపకం వుంది. బ్రాహ్మణుడికి శిఖా, యజ్ఞోపవీతాలు ముఖ్యమనీ, శిఖ తరిగినవాళ్ల ముఖం చూడననీ చెప్పారు.''

''నా మొహం! ఇక దొర అంటావేమిటి ?''

''మరి, మీ మొదటి భార్య మంచిదేనా ?'' అని అడిగాను. ''మంచిదే, అయినా ఆ తామలో ముక్కేగా ? తాను తగుదునమ్మా అని వుద్యోగం మిడుకుతోందీ అంటే, భర్త అక్కర్లేకనేగా?'' అని అన్నారు.

''నువ్వు మంచి అభిప్రాయం కలిగించక పోయావా ?''

''సురేఖకు చిన్నతనంలో తండ్రిని ఎదిరించే శక్తి లేకపోవచ్చునని, బలవంతంగా చదివింపబడి, ఉద్యోగంలో ప్రవేశపెట్టింపబడి, వుండవచ్చునని అన్నాను. మీరు ద్వితీయ వివాహం చేసుకున్నతర్వాత, మీ దగ్గరకు వచ్చే అవకాశం సన్నగిలిందని భావించి వుండవచ్చునని అన్నాను.''

''ఇంతకీ నువ్వు సాధించిందేమిటి బావా!'' అంది గుమస్తా.

''ఏమయినా నేను గ్రహించగలిగింది ఏమంటే, ఆయనకు సురేఖ యందు వ్యతిరేకత లేదు. వెంటనే



ఆయన తల్లి రుక్మిణమ్మగారి దగ్గరకు వెళ్లి కూర్చొని "పెద్ద కోడలిని తెచ్చుకోరాదా? ఎంత కాలమని కష్టపడతారు?" అన్నాను. "అంత అదృష్టమా? నాయనా! ఈ పిల్లవాణ్ణి పెంచ లేకుండా వున్నాను. అదయినా వచ్చి పెంచితే, స్వర్గంలో వున్న మా రెండవ కోడలూ సంతోషిస్తుంది. దాని కడుపువా ఒక కాయ కాస్తే చూస్తాను. ఒక్క కొడుకు కొడుకు కాదుకదా నాయనా!" అని రామబ్రహ్మంగారి ఎదుటే అంది. "ఏమండీ! మీ తల్లిగారి కోరిక తీర్చడం మంచిది" అన్నాను. దానికసలు రావాలనే అభిప్రాయం వుంటే, అప్పుడు విచారణ భాగంలో పెడతానన్నారు. అంత వరకూ అనిపించుకున్నాను కనుక, అది దొర!"

సరోజిని ముఖం కొద్దిగా వికసించింది.

"బావా! నువ్వు కష్టపడ్డావు. చీమకాలంత సాధించావు."

"మరి నువ్వు దానిని బందరు దర్వాజా అంత చెయ్యి."

సరోజిని నవ్వింది. "ఇది ఆడవాళ్ల వల్ల అయ్యే పనికాదు బావా! నేనా ఊరు వెళ్లగలనా, చెప్పు! చీమకాలంత సాధించినా నువ్వే సాధించావు. ప్రజ్ఞ నీదే! మరి యిప్పుడేం చెయ్యాలి?"

"మరి యిప్పుడేమి చెయ్యాలి? సరోజిని ఏమి చెయ్యమంటే, అది చేయాలి. సమాచారం సేకరించమన్నావు. సేకరించాను. నువ్వు ఏది చేయమంటే అది చేస్తాను."

"నాకేమీ తోచిచావడంలేదు, బావా! ఇది కాయా కాకపోయె! పండూ కాదాయె! దొరయి కూర్చొనె! నేను సంప్రదింపుగా నిన్ను అడుగుతున్నాను. నాకు కావలసినదల్లా వాళ్ల సంసారం పొత్తుకావడం. దానికేది ముఖ్యమో అది చేసిపెట్టు. ఇంతవరకు నేను చెప్పినట్లుగా నువ్వు చేశావు. ఇక నువ్వు చెప్పినట్టు నేను చేస్తాను."

సూర్యం ఆలోచించాడు.

"అసలు ఈ పొత్తు సురేఖ కిష్టమేనా? అది ముందు తెలుసుకో. మనం ఇంకొక అడుగు ముందుకు వేసినతర్వాత ఆమె 'నసేమిరా' విననంటే, మనం చేసిన పని వ్యర్థమవుతుంది."

"కనుక్కుంటాను, బావా!"

"సరోజినీ! ఈ చదువుకున్న ఆడవాళ్లు తాము తెలివిగలవాళ్ల మనుకుంటారు. అందుచేత మనం వాళ్ల బాధ్యత నెత్తిని పెట్టుకోబోయే ముందు ఆలోచన అవసరం. ఒకప్పుడు వాళ్లకేది లాభమో వాళ్లకే తెలియదు. అతి తెలివికీ, అతి బెట్టుకూ పోయి, కార్యనాశం చేసుకుంటారు."

"బావా చదువుకున్న వాళ్లమీద నీకున్న అభిప్రాయం తెలిసింది. నన్నుకూడా కలిపి అంటున్నావేమో నాకు తెలియదు. సురేఖా, నేనూ, ఆడవాళ్లమే. చదువుకున్న వాళ్లమే. మగవాళ్లు చదువుకోని ఆడవాళ్లమీద మంచి అభిప్రాయం ఎందు కేర్పరచుకుంటారో తెలియదు. కాలాన్నిబట్టీ, అవసరాన్నిబట్టీ, చదువుకున్న దురదృష్టం ఉందనుకో! ఏంచేస్తాం? నువ్వేమని అన్నా నేను మనసులో పెట్టుకోను. అది నీ స్వభావం అనుకుంటాను, ఇవాళే సురేఖ అభిప్రాయం తెలుసు

కుంటాను. రేపు సాయంత్రం మాత్రం నువ్వు తప్పక రావాలిసుమా!"

"అల్లాగే" అని వెళ్లిపోయాడు సూర్యం.

సరోజిని సురేఖను సినిమా చూద్దాం రమ్మని తీసుకు వెళ్లింది. దారిలో తన అన్న ఆరోగ్యానికి ఫరవాలేదనీ, తాను వెడితే గంగమ్మ వదినె సంతోషించిందనీ, పాతిక రూపాయలు చేతులో పెట్టేటప్పటికి రాజయ్యన్న కళ్లు కృతజ్ఞతతో మెఱిసిపోయినవనీ, దారిలో సురేఖ సరోజినితో చెప్పింది. సినిమా చూసివస్తున్నారు.

"అక్కా! నీవదినె నిన్ను హింసపెట్టినా ఆమె పిల్లలను ప్రేమించావు. నీకే సొంతపిల్లలు ఉంటే ఎంత ఆప్యాయతతో చూసుకునేదానవో!" అన్నది దారిలో సరోజిని.

"ఈజన్మకు ఆ అదృష్టం లేదు సరోజినీ! ఆవిషయాలు త్రవ్వి నన్ను ఏడిపించకు!"

"అక్కా! కాలం మాహాత్మ్యం చాలా గొప్పది. పుట్టింటినుండి వేరుచేసి వేరుకాపురం పెట్టించిన కాలం, రేపు నిన్ను అత్తింటితో కలపకూడదా?"

"అంతటి అదృష్టమా!" అని సురేఖ పెదవి విఱిచింది.

"అదృష్టం అంటేనే, మనకు కనబడనిదికదా! మనకు తెలియకుండా మనకు మంచి జరగకూడదని ఏమున్నది? అలా జరగవూ వచ్చు. నీకూ పిల్లలు పుట్టవచ్చు. గృహిణివిగా తలఎత్తుకొని తిరుగవచ్చు"

"చాలా 'వచ్చు'లు వున్నయ్యనుకో! అయినా ఆ రెండవ అమ్మ మొదటిదానిని రానిస్తుందా?"

"ఎందుకు రానివ్వదు? అల్లా యిష్టపడి రానిచ్చినవారు లేరా? మొదటి భార్య ఉసురుకొడితే, మనకు జయం కాదని అనుకునే రెండవ భార్యలు సృష్టిలో ఉండరా? రెండవ భార్య పోయిన తర్వాత మొదటి భార్యను ఏలుకున్నవాళ్లు వుండరా?"

"సరోజినీ! అలా అనకు. నువ్వు చిన్నదానవయినా నీకు దణ్ణం పెడతాను. నాకు శుభం కలగాలనీ, నా సవతి అశుభాన్ని మాత్రం కోరవద్దు."

"నీ భర్త నిన్ను ఏలుకుంటాను రమ్మంటే నువ్వు ఆయన దగ్గరకు వెళ్లడానికి సిద్ధంగా వున్నావా?"

"సంసిద్ధంగా వున్నాను. ఉద్యోగం వదలి అయినాసరే! భర్తకంటె వెధవ వుద్యోగం ఎక్కువా, చెల్లీ! అయినా, మా నాన్న చేసిన ఉపదేశం కూడా అదేగా!"

"ఉద్యోగం వదలివేస్తావా?"

"తప్పక!"

"అక్కా! విను... అదే ప్రశ్నను యింకొక విధంగా అడుగుతున్నాను నువ్వేలుకోమని కోరితేనే మీ ఆయన ఏలుకుంటానని అంటే, నువ్వు అల్లా ప్రాధేయపడడానికి సిద్ధంగా వున్నావా?"

"సర్వసిద్ధం! భార్యా భర్తల మధ్య పంతాలూ పట్టింపులూ ఏమిటి? ఎవరు ముందు అంటే ఏం? ఎవరు వెనుక అంటేనేం? కొమ్ములూ గొలుసులూ పోతయ్యా? నా విషయంలో అయితే నేనే పురుషుణ్ణి అర్థించడం అందం. ఎందుచేతనంటే, తప్పు నాదేకదా!"

"అయితే ఒక్క మాట! బెంగారు పడకు! నీ సవతి చచ్చిపోయింది. చాలా కాలమయింది. ఇంటికి వెళ్లిన తర్వాత స్నానం చెయ్యి. ఆమెకు అయిదేళ్ల కొడుకున్నాడు."

"నీకెల్లా తెలిసింది?"

"ఆ ప్రశ్న నీ వడుగకూడదు. తెలిసింది, అంతే."

ఆ రాత్రల్లా సురేఖ సవతి కోసం ఏడుస్తూ పడుకుంది.

21

చింపమ్మ కాలం చేసిందని మరు రోజు ప్రొద్దున్నే వచ్చి చెప్పాడు సూర్యం, సరోజినికి. ఏడుస్తూ కడసారి చూపులకు గుణదల పరుగెత్తింది.

"అత్తా! బావకు ఆమాత్రం ఆధారం కూడా లేకుండాపోయావా?" అని ఏడ్చింది సరోజిని, చింపమ్మ శవంమీద పడి. స్కూలుకు సెలవు పెట్టి కర్మ పూర్తి ఆయేదాకా గుణదలలో సూర్యం పాకలోనే వుండి, కావలసిన వస్తువులందిస్తూ వుంది. ప్రధానమయిన వంటకు సూర్యం మనిషిని ఏర్పాటు చేశాడు.

కర్మ పూర్తి అయిన తర్వాత, సరోజిని విజయవాడ వచ్చి స్కూలుకు వెళ్లింది. ఇన్నాళ్లూ తనకు అత్త అనే ఒక ఆప్తురాలు వున్నదనీ, ఎప్పుడు వార్త పంపినా వచ్చి, తెక్కసాయం చేస్తుందనే ఆశ వుండేది. ఇప్పుడా ఆశ కూడా లేదని సరోజిని బెంబేలు పడిపోయింది. అత్తకు తీరని కోరికలు రెండు. ఒకటి సూర్యం పెళ్లి. రెండు తన పెళ్లి. తన పెళ్లికి కట్నం అనే పెద్ద సమస్య వున్నదిసరే! మరి బావ పెళ్లికి ఆ సమస్య లేదుకదా! కల్యాణ ఘడియ రాలేదు. కల్యాణ ఘడియ రానిది ఎవరి పెళ్లి జరుగదు. అది వస్తే ఏదీ ఆగదు.

శేషయ్య మాసికాన్ని పెట్టడంకోసం సూర్యం సరోజిని యింటికి వచ్చాడు.

"బావా! సుమారు మూడు నెలల తేడాతో, అన్నా, చెల్లెలూ కూడ పలుక్కున్నట్లుగా స్వర్గానికి వెళ్లిపోయారు. నీకు నీవు ఒంటరివాడవు. నాకు నేను ఒంటరిదానను. మామయ్య మాసికాలు పెట్టడంకోసం నువ్వు నెల నెల యిక్కడకు వస్తున్నావు. కాని అత్తయ్య మాసికాలకు నేను గుణదల రాలేనుకదా! నాకు స్కూలు అనే ప్రతిబంధకం వున్నదికదా! కనుక అత్తయ్య మాసికాలు కూడా యిక్కడే పెట్టు. ఎల్లాగూ వంటమనిషిని ఏర్పాటు చేయవలసిందేకదా!"

"మా అమ్మకు మాసికపు ద్రవ్యం నేను తెచ్చుకుంటాను. దానికి నీవు ఒప్పుకుంటే నా కభ్యంతరం లేదు."


"బావా! అత్తయ్యకు నేను పరాయిదాననా? నా ద్రవ్యం పనికిరాదా? పాపిష్ఠిదా?"

సూర్యం మాట్లాడలేదు.

"సరే! దానికి నేను ఒప్పుకోకపోతే, మాసికం యిక్కడ పెట్టనంటావు. అల్లాగేకానీ! స్వల్ప విషయంలో అభిప్రాయభేదం ఎందుకు?"

అల్లాగే జరిగిపోతోంది. తాను తెచ్చిన పదార్థాలలో మిగిలినవి కచ్చితంగా తీసుకువెళ్లిపోయేవాడు. సరోజినికి అతని ప్రవర్తన ఆశ్చర్యాన్ని కలిగించింది.

మిగతా సైకిళ్ళన్నీ పనిచేయటం మానేసిన తర్వాత కూడా నడుస్తూనే ఉంటుంది ఈసైకిల్



హింద్ ఎంబాసిడర్.

హింద్ ఎంబాసిడర్ నేడు దొరికే సైకిళ్ళన్నింటిలోకి మేలైనది. ఎక్కువ బరువుల్ని మోయగలుగుతుంది —ఎందుకంటే, అది తయారుచేయబడిన తీరే అలాంటిది గనక. ఎంతో ఒడుదుడుకుల రోడ్డు పైన గూడా, ఏమాత్రం పాడుకాకుండా, ఎంతో సునాయాసంగా నడవగలుగుతుంది.

స్వయంగా వృత్తి చేసుకునే వేనకివేల మంది మరే యితర సైకిళ్ళ కన్నా హింద్ ఎంబాసిడర్‌నే ఎందుకు కొనాలనుకుంటున్నారో ఒక్కసారి చూడండి మీరే.

- విశేష నాణ్యతగల గట్టి ఉక్కు ఫ్రేమ్.
- ఎక్కువ బరువును మోసే వీలుకోసం శక్తి నింపబడిన ఫోర్క్.
- మందమైన గాజ్ గలిగి ఉక్కుతో చేయబడ్డ రిమ్‌లు, హబ్బులు, మడ్‌గార్డులు.
- అధిక శక్తి కోసం, చదరంగా గల మందమైన క్రాంకులు..
- 35 ఏళ్ళ అనుభవంతో, నిశితమైన నాణ్యతగల ప్రమాణాలతో తయారుచేయబడినది.
- ప్రతి సైకిల్‌తోనూ ఒక ఏడాది పాటు చోరీనుంచి రక్షణకు ఉచితమైన భీమా.

హింద్ సైకిల్స్ వారు డిజిఎస్ అండ్ డి రేట్ కాంట్రాక్టు క్రింద ప్రభుత్వం వారికి నిర్దుష్టమైన సప్లయిదారులు. రక్షణ శాఖ సిబ్బంది కోసం మా సైకిళ్ళు కాన్‌టిన్ స్టోర్సులో లభిస్తాయి.

భారతదేశంలో తయారైంది.
ప్రపంచమంతటా వాడబడుతోంది.

ప్రతివారికి సరిపోయేలాగ ఒక హింద్ సైకిల్ ఉంది.
పాప్రికా • స్పీడ్‌కింగ్ • యూనిబైక్ • నార్టన్ • సూపర్బ్

HCL

హింద్ సైకిల్స్ లిమిటెడ్
భారత ప్రభుత్వ యాజమాన్యము

SAA/HCL/8 TL

కొత్త దర్శకుని ప్రయోజనాత్మక చిత్రం

శ్రీ కోటేశ్వరీ ఆర్ట్ కంబైన్స్ (గుంటూరు) అనెడి నూతన చిత్ర నిర్మాణసంస్థ "సంఘం చెరిచింది" పేరిట నిర్మిస్తున్న ప్రయోజనాత్మక చిత్రానికి అభ్యుదయ భావాలున్న యువకుడు సూరిబాబు దర్శకుడు గావడం ముదావహం.

దర్శకుడే కథకుడు గాబట్టి, కథలోని ముఖ్య అంశాలను టూకీగా చెప్పమని అడిగాడు యీ విలేఖరి.

కథకుడు సూరిబాబు తను తీసుకున్న కథలోని ముఖ్య అంశాలను వివరించిన సారం.

"జీసస్ క్రైస్ట్ కాలంలో ఒక వూరిలో ప్రజలు, ఒక స్త్రీని రాళ్లతో కొట్టి, ప్రభువు కాళ్లపై పడవేశారు.

ఇది వేశ్య. పాపం చేసిన యీ వేశ్యకు ఏ శిక్ష విధించాలి అని ప్రభువును అడిగారు.

ప్రభువు లేచి "మీలో పాపం చెయ్యనివారు ఆమెపై రాళ్లు విసరండి" అని ఆదేశించారు.

* సినిమా విశేషాలు *

అందరూ తలలు వంచారు.

"అమావాస్య...అర్ధరాత్రి" పూట ఒక స్త్రీ నిర్భయంగా ఒక వూరి పొలిమేర నుంచి మరొక వూరి పొలిమేరలకు చేరుకోగలదో, ఆనాడే మనది నాగరిక సంఘం... స్వతంత్ర దేశం, అన్నారు పూజ్యబాపూజీ

"జీసస్... గాంధీజీ"గార్ల పవిత్ర సూత్రాల నాధారంగా గొని, సహజమైన సంఘటనల లెన్నిటినో కూర్చి అల్లబడిన కథే "సంఘం చెరిచింది.", అన్నారు దర్శకుడు సూరిబాబు.

మీ చిత్రంలో నటీనటులు ఎవరు అని ప్రశ్నించాను. అందరూ కొత్త వాళ్లే, అన్నాడు సహకార దర్శకుడు నాగరాజు.

వీటూరి కథకు తాతినేని దర్శకుడు

తెలుగు కవితా లోకంలో, సాహితీ రంగంలో వీటూరికి ఒక ప్రముఖ స్థానం వుంది. ఎంత చక్కగా పాటలను వ్రాయగలడో, అంత చక్కగా కథలను సృష్టించగలడు.

వీటూరి వ్రాసిన కథను, నిర్మాత కోగంటి కుటుంబరావుగారు ఆమోదించారు తాతినేని ప్రకాశరావుగారు దర్శకుడు.

ఫిబ్రవరి ఆరు నుంచి మార్చి 31 వరకు ఒకే షెడ్యూలులో (రాజమండ్రిలో) చిత్రాన్ని పూర్తి చెయ్యదలచినట్టు, పద్మజా ఆర్ట్ పిక్చర్స్ అధినేత చెప్పారు.

రంగుల్లో నిర్మితమయ్యే యీ చిత్రంలో జమున... మంజుల... గిరిజారాణి... బేబి రోహిణి... బాలయ్య... రంగనాథ్... సారథి మరియు అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు.

జనవరి యిరవై నాలుగున, సంగీత దర్శకుడు జె. వి. రాఘవులు సుశీల పాడిన "పూజామందిరం" పాటను రికార్డ్ చేశారు.

బావ వున్నవాడు కాదుకాని, ఆత్మగౌరవం వున్నవాడు. మాసికాలకు కూడా డబ్బు పెట్టుకోలేనంత పేదవాడనికానీ, తేరగా డబ్బు వస్తే ఆశ పడేవాడనికానీ, తాను అనుకోకూడదని అతని వుద్దేశ్యం కావచ్చు. లేదా పితృకార్యానికి స్వార్జితమైన ద్రవ్యమే వాడాలనే నియమం వున్నవాడు కావచ్చు. మిగిలిన పదార్థాలు యిక్కడ వదలివేస్తే "నా సొమ్ము నీకు పనికిరానిది, నీ సొమ్ము నాకెల్లా పనికివస్తుంది? తీసుకుపొమ్మని" నేను అంటానేమో భయంతో, మిగిలిన పదార్థాలు తీసుకువెడుతూ వుండి వుండవచ్చు — అని సరోజిని అనుకుంది.

సూర్యం, తన తల్లి జీవించి వున్నప్పటికంటె యిప్పుడు తరచుగా సరోజిని యోగక్షేమాలు విచారించడం ప్రారంభించాడు. తెల్లవారకముందే తన అనుష్ఠానం పూర్తిచేసుకొని విజయవాడ రావడం, ఆహ్వానించినచోట భోజనం చేయడం, లేకపోతే గుణదల వెళ్లి కుంపటిమీద వారెడు బియ్యం పెట్టుకొని, భోజనం చేసి, ఒక కునుకు తీసి, మళ్లీ అరండేలు సత్రం సెంటరుకు వచ్చిపడడం అతని పని. ఆ సెంటరులో ఎక్కడెక్కడ ఏ శుభకార్యాలున్నవో వైదిక బ్రాహ్మణులు ముచ్చటించుకొంటూ వుంటారు. ఒక్కొక్కప్పుడు సత్యనారాయణపురంలో సెంటరుకూ, మరొకప్పుడు పాత శివాలయం సెంటరుకు కూడా సైకిలుమీద వెడుతూ వుంటాడు. ఏమయినా రాత్రి అయేసరికి గుణదల మకాం తప్పదు.

కాలం గడచిపోతోంది.

"బావా! సురేఖ వ్యవహారం అల్లాగే వుండిపోయింది" అన్నది సరోజిని, ఒక రోజున.

"ఏవీ! చికాకులన్నీ వచ్చిపడ్డాయిగా! ఆమె అభిప్రాయం తెలుసుకున్నావా?"

"తెలుసుకున్నాను ఆ రోజునే. ఆమె కిష్టమే"

"నీ ప్రశ్నవలన ఆమెకు సందేహమేమీ రాలేదా?"

"సందేహం కలిగేట్టు అడగకుండా, సినిమాకు తీసుకువెళ్లి, దారిలో ప్రస్తావనలో తెలుసుకున్నాను. కాని ఒక్కపని మాత్రం జరిగిపోయింది. ఆమె సవతి

వంగ ది కు

పోయిందనీ, ఆమెకొక కొడుకున్నాడనీ చెప్పివేశాను. నీకు ఎల్లాతెలుసు? చెప్పమని నాప్రాణాలు తీస్తోంది, చెబితే నీవేమంటావో, అని, ఆమాట మాత్రం నన్ను అడుగవద్దంటున్నాను."

"ఈ వ్యవహారంలో ఇకముందు నేను చెప్పినట్లు వింటానన్నావుగా! నేను చెప్పనిదే నీవు అతితెలివి చూపించవన్నమాట!"

"నువ్వు దెప్పిపోస్తావని తర్వాతనాకు తోచింది. కాని ఆసమయం చెప్పడం న్యాయమని అనుకునే చెప్పాను. ఒకకారణం: విరక్తితో నిరాశతో ఉన్న మనిషికి ఒక ఆశఅంటూ బీజంగా ఏర్పడుతుంది. దానిని పెంచుకుంటే మన కార్యం సులువవుతుంది."

"కార్యం సులభమవుతుంది. రెండవ కారణం?"

"ఆమె మైలస్నానమన్నా చేయకుండా నాతో కలిసి తిరగడం నాకిష్టంలేదు."

"రెండవ కారణమే సరియైన కారణం — మొదటిది ఒక మాదిరిది. అయితే ఉద్యోగం వదులుకోవలసివస్తే వదులుకుంటుందా?"

"ఆమాట కూడా అనిపించాను. వదలుకొని భర్తదగ్గరకు వెళ్లిపోతానంది."

సూర్యం ఆశ్చర్యపోయాడు.

"ఈ కాలంలో అంత త్యాగలక్షణం ఉన్న ఆడవాళ్లు వున్నారా?"

సరోజిని నవ్వింది.

"బావా! భర్తకోసం ప్రాణత్యాగం చేసే ఆడవాళ్ళు ఒకప్పుడువున్నారని వింటున్నాము కదా! ఉత్తమ లక్షణం కల స్త్రీలు ఏ కాలంలోనూ వుంటారు. ఒక కాలంలో వారి సంఖ్య ఎక్కువ. ఒక కాలంలో తక్కువ. అంతే తేడా! చట్టం నిషేధిస్తున్నా ఈ కాలంలోకూడా సహగమనం చేసేవారున్నారు. ఈ మధ్యనే పత్రికలో చూశాను. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఛత్రపూరుజిల్లాలో నలభై ఆరు సంవత్సరాల మహిళ, భర్త శరీరం దహనం అయిపోతు వుంటే, అకస్మాత్తుగా ఆ చితిమీద దూకేసింది. ఎవరూ నిరోధించలేక పోయారు. ఆహుతి అయిపోయింది. కనుక జకానొక స్త్రీ త్యాగం సామాన్యమైన త్యాగం అనుకోకు. ఉద్యోగ త్యాగం ఒక త్యాగమేనా?"

"అల్లాంటి త్యాగం గల స్త్రీలు వుంటారని ఒప్పుకుంటాను. కాని వుద్యోగినుల మనస్తత్త్వం అల్లా వుంటుందా, అని!"

"బావా! ఉద్యోగినులు కూడా, ముందు ఆడవాళ్ళు. తర్వాత నౌకరీ చేసే వాళ్ళు. అందు చేత వారి మనస్తత్త్వం భర్తపట్ల అనుకూలంగా వుండకూడదనేది లేదు"

"అల్లాగా!"

"బావా! ఉద్యోగినుల పట్ల నీకు తేలిక భావం వున్నట్లు కన్పిస్తుంది. సాధారణంగా ఆడది, తన రూపాన్ని భర్త కాని వాడు చూచి ఆనందించాలని అనుకోదు. అల్లా అనుకునే వాళ్లుంటే, వాళ్ల తరహా వేరు.

స్త్రీ తన కదలికను, కనీసం వంటింట్లో కూడా, పర పురుషుడు చూడడానికిష్టపడదు. స్త్రీ వుద్యోగంలో ప్రవేశించింది అంటే, దానికి కారణాలు వేరు"

"ఏమిటవి?"

"బాగా సంపాదించగల భర్త వుంటే, అన్నం పెట్టగలిగితే హాయిగా ఇంట్లో కూర్చోవాలని అనుకునే వాళ్లే స్త్రీలలో ఎక్కువ మంది.

అయితే కొందరు ఇంట్లో గడవక, అవసరం కొద్దీ చేస్తున్నారు కొందఱు దర్జాకూ, కొందఱు కాలక్షేపానికీ చేస్తున్నారు. అవసరానికి చేసే వాళ్లే ఎక్కువ మంది.

బావా! అహమస్మి. నేను పోషిస్తానసే నాథుడుంటే, ఆ ఒక్కడి సేవా చేస్తూ కూర్చోక, ఆడది బయటి సేవ ఎందుకు కోరుతుంది బావా! ఉద్యోగం అనేది పూలశయ్య కాదు.

అబ్బ! ఎన్ని బాధలు! ఆ గొడవలన్నీ ఎందుకుగాని, సురేఖ కాపురం పొత్తుపెడుచు. నీకు పుణ్యం వుంటుంది."

"చేస్తానని చెప్పానుకదా! కలం యిల్లా తే."

సరోజిని కలం యిచ్చింది. సూర్యం జాబు వ్రాశాడు.

[ఇంకా వుంది]


1952-1977



సినిమా

చెయ్యకపోవడం...విశ్వనాథ్‌గారి విశిష్టతకు 'రక్ష'గా వుంటున్నాయి.

ప్రేక్షకులు విశ్వనాథ్‌గారి చిత్రంపట్ల ప్రత్యేకాసక్తి చూపించడానికి కారణంకూడా అదే.

యువ చిత్ర వారి ఆరంభ వార్త

''వేల్యూబుల్ విశ్వనాథ్''గారిని దర్శకుడుగా ఎంపికచేసిన అదృష్టవంతుల్లో యువ చిత్ర నిర్మాత మురారి ఒకరు.

నిర్మాత మురారికి జఛే కథ దొరికింది. (విశ్వనాథ్‌గారి కథ) ప్రస్తుతం పేపర్ వర్కు జరుగుతూవుంది.

యువ చిత్రకు జంధ్యాల, వేటూరి సుందరరామ్మూర్తి, సుకదేవ్, మహదేవన్ ముఖ్య సాంకేతిక సారథులు.

కొత్తవాళ్లకు అవకాశం

విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో నటించడానికి ''అందం ... నటనానుభవం'' వున్న కొత్తవాళ్ళు కావాలి ... అలాంటి నటీనటులు నెంబర్ సిక్స్, భారతీనగర్ రెండో వీధి, మదరాసు–600017 కు దరఖాస్తులు, ఫొటోలను జతపరిచి పంపొచ్చు అని తెలిపారు, నిర్మాత మురారి.

సుభద్రా పరిణయం !

ప్రముఖ చిత్ర నిర్మాత, తెలుగు చిత్ర నిర్మాతల సమాఖ్య అధ్యక్షుడు, పార్లమెంటుకు పోటీ చెయ్యనున్న ముఖ్యుడు శ్రీ డి. వి. ఎస్. రాజుగారు తన కుమార్తె సౌభాగ్యవతి సుభద్రను, గుంటూరు బలరామరాజుగారి కుమారుడు చిరంజీవి విజయకుమార్‌రాజుకు యిచ్చి స్థానిక **టాజ్** హోటల్‌లో వైభవోపేతంగా పెండ్లి జరిపారు.

జనవరి 30, ఆదివారం ఉదయం ఎనిమిది గంటలా నలభై అయిదు నిమిషాలకు, ''**టాజ్**'' హోటల్ సినీ రాజకీయ ప్రముఖులతో కలకలలాడింది. అమాత్యశేఖరులు పిడతల రంగారెడ్డిగారు, పురుషోత్తమరెడ్డిగారు వధూవరులను ఆశీర్వదించారు.

అదేరోజు మధ్యాహ్నం శ్రీరామ కళ్యాణ మండపంలో షడ్రసోపేతమైన విందు భోజనాన్ని నేలమంది ఆరగించారు.

పేర్ల పొందికవలెనే, నూతన దంపతులు చూడముచ్చటగా వున్నారు.



'కల్పన'లో జయమాలిని

అన్నపూర్ణాలో ఎక్కువ నటించినదెవరు ?

1976 సంక్రాంతి రోజున ఆవిర్భవించిన ''అన్నపూర్ణా స్టుడియోస్'' రాబోయే ఉగాదిరోజుకి మూడు ఫ్లోర్లతో, థియేటర్‌తో శోభిల్లుతున్న సంఘటన, అక్కినేని కార్యదీక్ష దక్షతను సూచిస్తుంది.

అన్నపూర్ణా స్టుడియోస్‌లో నిర్మాణం అవుతున్న చిత్రాలలో ఎక్కువ నటించినదెవరు అని ప్రశ్నిస్తే, ''అగ్రనటి'' అని ''రిప్లయి'' వస్తుంది. ''సెక్రటరీ ... చక్రధారి ... సుగుణా పిక్చర్స్...ఆలుమగలు'' చిత్రాలలో ''అగ్రనటుడు... అగ్రనటి'' కలిశారు.

ప్రజలు కోరేది

లక్షలాది ప్రేక్షకులు ఆశించేది కూడా అక్కినేని ... వాణిశ్రీగార్ల కాంబినేషన్నే. అందుకనే నిర్మాతలు అగ్రద్వయాన్ని భరిస్తున్నారు. భరించడం వల్లనే, మంచి ధరలకు చిత్రాలను అమ్మగలుగుతున్నారు. ఇది జరుగుతున్న నిజం.



'జీవిత నౌక'లో జయసుధ

విశ్వనాథ్‌కు మరొక హిట్

"సిరిసిరిమువ్వ" చిత్రం విజయం సాధించ డానికి ఎవరు కారణం? దర్శకుడు... కథకుడు అయిన విశ్వనాథ్‌గారే. చిన్ని ఎలిమెంటునుకూడా, చెప్పేవిధంగా చెపితే, అది జనరంజకం అవుతుంది అని విశ్వనాథ్‌గారు "మువ్వ" ద్వారా నిరూపించారు.

ప్రముఖ చిత్ర నిర్మాత డి. వి. ఎస్. రాజుగారు రంగుల్లో రూపొందిస్తున్న "జీవితనౌక" చిత్రం, విశ్వనాథ్‌గారి.కున్న ఖ్యాతిని మరింత యినుమడింప చేస్తుంది.

ఈ చిత్రంలో నవరసాలు సమపాళ్ళలో వుండడంవల్ల, ప్రతి పాత్రకు ప్రత్యేకమైన పరిధి వుండడంవల్ల, "జీవితనౌక" విజయయాత్ర సాగించడం తథ్యం.

పాటల మాధుర్యం

"మామ" అంటే మహదేవన్, విశ్వనాథ్‌గారి చిత్రాలకు స్పెషల్ యింటరెస్ట్ తీసుకుంటారేమో అనిపిస్తుంది, "జీవితనౌక" పాటలు విన్నప్పుడు.

హీ మాన్ పాత్ర

శోభన్‌బాబుగారికి విశ్వనాథ్ చిత్రాలలో దొరికే పాత్రలు, ప్రేక్షకులు పదేపదే మెచ్చుకునేవిగా వుంటాయి అని "జీవితనౌక" చిత్రంలోని పాత్ర మరొకసారి నిరూపిస్తుంది.

ఈ చిత్రంలో జయప్రద నాయికగా నటించ, జయసుధ, ముక్కామల, త్యాగరాజు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

ఫిబ్రవరి షెడ్యూలుతో చిత్ర నిర్మాణం పూర్తయ్యే "జీవితనౌక" చిత్రం, మార్చి...ఏప్రిల్ ప్రాంతంలో విజయాపిక్చర్స్‌ద్వారా విడుదలవుతుంది.

ఈ చిత్రానికి సముద్రాల రచన్ను. జి. కె. రాము ఛాయాగ్రహణాన్ని, కళాధర్ కళను నిర్వహిస్తున్నారు.

విశ్వనాథ్‌కు "జీవితనౌక" మరొక కిరీటాన్ని ఆర్జించిపెడుతుంది.

అక్టోబర్ నుంచి కొత్త చిత్రం

డి. వి. ఎస్. రాజుగారి కొత్త చిత్రం అక్టోబరులో ప్రారంభమయ్యేందుకు అనుకూలంగా దర్శకుడు విశ్వనాథ్, నాయకుడు శోభన్‌బాబు కాల్‌షీట్లు కేటాయించారు.

ప్రతి సంవత్సరం ఒక రంగుల చిత్రాన్ని విశ్వనాథ్...శోభన్ కాంబినేషన్‌లో రాజుగారునిర్మిస్తారు.

విశ్వనాథ్ విశిష్టత

సంవత్సరానికి రెండు చిత్రాలు మాత్రమే చెయ్యడం, ఒక చిత్రం షూటింగు జరుగుతున్న సమయంలో, మరొకదాన్నికూడా సెట్‌కు తయారు

బాపుగారి "స్నేహం"!

కళాత్మకంగా, జనరంజకంగా చిత్రాన్ని రూపొందించే దర్శక ప్రముఖుడు బాపుగారి వద్దనుంచి వస్తున్న మరొక అపురూప వర్ణచిత్రమే "స్నేహం".

ప్రాణం అంతటి విలువయిన వస్తువు "స్నేహం". అట్టి విలువయిన కథావస్తువును, బాపుగారు మనోజ్ఞంగా రూపొందించారు.

ఈ చిత్రానికి ఎమ్వీఎల్ మాటలను, మహదేవన్ సంగీతాన్ని, ఇషాన్ ఆర్యా ఛాయాగ్రహణాన్ని నిర్వహించారు గనక, ఆ శాఖలు తేజోవంతమయ్యుంటాయి.

42 రోజులు షూటింగు

"స్నేహం" వర్ణచిత్రం గౌరివానతో ప్రారంభమై, 42 రోజుల్లో నిర్విఘ్నంగా సమాప్తమయ్యింది. రాజమండ్రి, బొమ్మూరు, ధవళేశ్వరం మున్నగుచోట్ల "స్నేహం" చిత్రీకరణ జరిగింది.

ఈ చిత్రంలో రావు గోపాలరావు, శంకర్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, హలం, మాధవి, సుమంగళి, రోహిణి ముఖ్య పాత్రలను పోషించారు. సాగర్ చిత్ర సీతారామరాజు దీన్ని నిర్మించారు.

తాతినేనికి మెచ్చేసే అక్కినేని చిత్రం

తమిళ రచయిత బాలమురుగన్ కథ వ్రాసి, ఆచార్య ఆత్రేయ మాటలు సమకూర్చి, అక్కినేని... వాణిశ్రీ... గుమ్మడి... రోజారమణి...రాజబాబు... రమాప్రభ... నారాయణరావు... రాజకుమారి... లక్ష్మీకాంత్... విజయలలిత... అనిత... సంగీత... జయమాలిని... హలం నటించిన "ఆలుమగలు" వర్ణచిత్రంపై మదరాసులో బ్రహ్మాండమైన "టాక్" వచ్చింది. దర్శకుడు తాతినేని రామారావుగారికి మెచ్చేసే చిత్రం కాగలదని, చిత్రాన్ని చూచిన వ్యక్తులు చెప్పారు.

"దసరాబుల్లోడు" లెవెల్‌లో "ఆలుమగలు" చిత్రం ప్రేక్షకాదరణ పొందుతుంది అన్నాడు మరొక వ్యక్తి.

అక్కినేని... వాణిశ్రీగార్ల నటన చిత్ర విజయానికి తోడ్పడుతుంది, మరొక వ్యక్తి.

తాతినేని చలపతిరావుగారి బాణీలు బలే బలేగా వున్నాయి, అన్నాడు మరొకాయన.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేతకు (ఎ. వి. సుబ్బారావుగారికి) శుక్రదశ ప్రారంభమైంది, అన్నాడింకొక వ్యక్తి.

'స్నేహం'లో మాధవి





'అడవి రాముడు'లో ఎన్. టి. ఆర్.

సినిమా

అక్కినేనితో త్యాగయ్య

''చక్రధారి'' వర్ణ చిత్రాన్ని అందరి చిత్తంగా రూపొందించిన లక్ష్మి ఫిలిం కంబైన్స్ యూనిట్ తమ రెండవ చిత్రంగా సంగీత భక్తిరస ప్రపూరితమైన ''త్యాగయ్య''ను తీయాలనుకుంటున్నారు.

నిర్మాత అనురాధాదేవికి, సమర్పకురాలు కృష్ణవేణికి ''త్యాగయ్య'' మీద మోజు వున్నవిజాన్ని, వారి ఆత్మీయుడు విజయకుమార్ వెల్లడి చేశారు.

''త్యాగయ్య''గా అక్కినేని, ఆయన సహధర్మచారిణిగా వాణిశ్రీ నటించగలరని, టెక్నికల్ సైడ్ మార్పు వుండబోదని, నిర్మాత అనురాధాదేవి చెప్పారు.

శుభం అగుగాక !

'జీవితంలో వసంతం'లో రామకృష్ణ, ప్రభ



నటరత్నతో రుక్మిణి కళ్యాణం

పురాణ కథలలో అత్యంత రమణీయత వున్న వాటిలో ''రుక్మిణీ కళ్యాణం'' ఒకటి ఈ కళ్యాణ వైభవాన్ని, రామారావుగారు ''శ్రీకృష్ణ పాండవీయం'' చిత్రంలో ఎంతో అందంగా చూపించారు.

ఇన్నాళ్ళదాకా, ఏ నిర్మాత ఆ కథనుగూర్చి ఎందుకు సంశయించారో తెలియదుగాని, యిప్పుడు ఆ ఘట్టాన్ని వర్ణ చిత్ర కావ్యంగా నిర్మించడానికి ''రాజా లిద్దరు'' సిద్ధపడ్డారు.

డాక్టర్ రాజాగారు, విజయరామరాజాగారు చేస్తున్న యీ మంచి పనికి ''నటరత్న'' తన అంగీకారాన్ని వ్యక్తపరచారు.

ఈ కలర్ చిత్రానికి డి. వి. నరసరాజుగారు సంభాషణలు వ్రాయడం మొదలెట్టారు.

''నటరత్న'' సరసన రుక్మిణిగా నటించగల అర్హత తెలుగులో ఒక్క నటికి మాత్రమే వుంది. ఆమె ఎవరో మీరే వూహించండి.

గురువిచ్చిన కథ !

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌కు వెళ్ళిన నాకు, దర్శకుడుగా ప్రమోషన్ అందుకున్న మోహన్‌గాంధీ కనిపించారు. ''అభినందనలు'' అందచేశాను.

''పత్రికలో కథ నాది అని వ్రాశారు. కానీ కథను గురువుగారు (ప్రత్యగాత్మ) యిచ్చారు. సత్యానంద్ మాటలను వ్రాస్తారు'' అన్నారు గాంధీ.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత ఎ. వి. సుబ్బారావుగారికి టాలెంటు వున్న వ్యక్తులను ప్రోత్సహించడం ఆదినుంచి వస్తున్న ఆచారం. ఆయన హస్తవాసి వుత్తమ ఫలితాలను యిస్తుంది. అలా పైకొచ్చినవారిలో ప్రత్యగాత్మ... తాతినేని రామారావుగార్లు ముఖ్యులు.

తన ''అత్తవారిల్లు'' చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసిన మోహన్‌గాంధీలోని మంచి తనాన్ని, విద్యను సుబ్బారావుగారు మెచ్చారు. అందుకే దర్శకత్వాన్ని యిచ్చారు.

మోహన్‌గాంధీ దర్శకత్వంలో ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే చిత్రంలో కొత్త తారలతోబాటు పాతవాళ్ళుకూడా వుంటారు.

ఈ చిత్రంలోని నాయకురాలుగా ఎవరు నటిస్తారోగాని, ఆమెకు శుక్ర దశ తథ్యము.

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్

''దేవుడు చేసిన పెళ్ళి, రాజువెడలె'' చిత్రాలను నిర్మించిన శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ ఏప్రిల్ నుంచి తలపెట్టిన కలర్ చిత్రానికి, శోభన్‌బాబుగారిని నాయకుడుగా ఎంపిక చేసినట్టు, దర్శకుడు తాతినేని రామారావు చెప్పారు.

తాతినేని రామారావుగారు చెప్పిన వార్తను, ''హి–మాన్'' సమర్థించారు.

ఉత్సాహాభిరుచులున్న నిర్మాత పూర్ణచంద్ర రావుగారికి, యీ కొత్త చిత్రం విజయాన్ని చేకూర్చుగాక !

పరిశ్రమ మనుగడకు పూర్ణచంద్రరావుగారి లాంటి మంచి నిర్మాతలు కావాలి. అందుకే మంచి చిత్రాన్ని ఆకాంక్షించడం.


SURYASRI PICTURES
సూర్యశ్రీ పిక్చర్స్
జడ్జిగారి కోడలు
అన్నపూర్ణా రిలీజ్
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
వి.మధుసూదనరావు
నిర్మాత
కె.ఎస్.రామకృష్ణారావు
సంగీతం
కె.వి.మహదేవన్
ANNAPURNA

సినిమా



'సీత గీత దాటితే'లో కవిత

వేలసంఖ్యలో ఉత్తరాలు

సంక్రాంతి రోజున విడుదలయిన "కురుక్షేత్రము" చిత్రాన్ని లక్షలాది ప్రేక్షకులు శోభన్‌బాబుగారి కృష్ణ పాత్ర కోసం చూశారన్నది యీ విలేఖరి అభిప్రాయం.

శోభన్‌బాబుగారు కృష్ణుడుగా ఎలా వుంటారు అనెడి సంశయం ఎందరికో (చిత్ర నిర్మాణ సమయంలో) ఏర్పడింది.

కానీ చిత్రం విడుదలయిన తర్వాత, అందరూ శోభన్‌బాబును "అందాల కృష్ణుడు" అన్నారు.

చిత్రం విడుదలయిన లగాయితు, కృష్ణుడి పాత్రను అభినందిస్తూ, వేలాది ప్రేక్షకులు శోభన్‌బాబుగారికి వుత్తరాలు వ్రాస్తున్నారు.



'మోహినీ విజయం'లో వాణిశ్రీ

ఏ అభిమానుల కోరిక ననుసరించి శోభన్ కృష్ణుడి పాత్రను పోషించారో, అట్టి అభిమానుల అభినందన లభించినప్పుడు, "అనుభూతి" సహజమే గదా !

మరో పౌరాణికం

ప్రేక్షకుల అభినందనలు శోభన్‌చేత మరొక నిర్ణయాన్ని చేయించింది. ఈ ఏడు మరొక పౌరాణిక పాత్రను ఆయన పోషించగలరు.

సినిమాస్కోప్ వర్ణచిత్రంగా రూపొందబోయే ఆ పురాణ కథకు, దర్శకుడెవరు ? టెక్నికల్ యూనిట్ ఎవరు ? అనెడి వివరాలను మరో మూడు వారాల్లో పాఠకులు తెలుసుకోగలరు.

మారుతీ ప్రొడక్షన్స్

"హీ—మాన్"తో సంవత్సరానికి ఒక చిత్రం నిర్మించాలని మారుతీ ప్రొడక్షన్స్ అధినేత చేసుకున్న నిర్ణయాన్ని పాఠకులకు తెలిపాను. (రెండు వారాల క్రితం).

నిర్మాత ఎ. లక్ష్మీకుమార్‌గారు ఒక పురాణ కథను సినిమాస్కోప్ వర్ణచిత్రంగా నిర్మించడానికి నిర్ణయించారు. జులై నుంచి షూటింగు ప్రారంభం.

రాజా రాణి కలిసిన చిత్రం

"అందాల రాజా" శోభన్, "అందాల రాణి" మంజుల కలిసి నటించిన చిత్రాలకు ప్రత్యేక ఆకర్షణ వుంది. ఆ జంటను యువతీ యువకులు, విద్యార్థులు ఎంతో లైక్ చేస్తారు.

"శోభన్... మంజుల" నటించిన "మంచి మనుషులు, జేబుదొంగ" చిత్రాలు ఎంతటి ప్రజాదరణ పొందాయో, ప్రేక్షకులకు తెలుసు.

"అందాల జంట" ఎక్కువగా అగుపించడం లేదన్న నిరాశ ప్రజల్లో వుంది. ప్రేక్షకుల ఆశను గుర్తించారు, యువనిర్మాత రామకృష్ణారెడ్డి.

"వసూళ్ల" బాపయ్య దర్శకత్వంలో, శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్న "గడుసు పిల్లోడు" వర్ణచిత్రంలో "అందాల రాజా... అందాల రాణి" కలిసి పనిచేస్తున్నారు.

(34 వ పేజీ చూడండి)

'మల్లెల మనసులు'లో విజయనిర్మల, హరనాథ్



"సామీ!"

ఇంటి ముందు నిలుచుని కేకేశాడు వీరయ్య.

వీరయ్య కేక విని బయటికి వచ్చాడు రామలింగయ్య భుజంమీద కండవా సర్దుకుని ''ఏరా? ఏం పని? నేను వూరికి పోతున్నా'' అన్నాడతను.

మంచితనం

వేసుకున్న జుబ్బా లోపలి జోబులోంచి డబ్బు తీసి వసారా అరుగుమీద పెట్టాడు వీరయ్య.

''డబ్బు తెచ్చినావా? ఎంతుంది? సమయానికి తెచ్చినావురా!'' అని డబ్బందుకుని లెక్కపెట్టి 'ఇన్నూరుందే'' అన్నాడు మళ్లీ.

''అవును సామీ''

''ఊఁ ఎంతయిందో ఏమో? లెక్కచూస్తే గానీ తెలియదు. గుర్తు లేదు. అయినా ఎక్కడికి పోతుందిలే. నీవు జమ యిచ్చినప్పుడల్లా లెక్కరాసి పెడుతూనే వున్నాను'' అని ''ఆఁ నాకు బస్సుకు టైమైతుందేమో వస్తాను'' అన్నాడు రామలింగయ్య.

''ధర్మప్రభువులు. మీకాడ నా లెక్క యాడికి పోతుంది. బద్దరంగా రాస్తారని కదా యిస్తున్నాను'' అన్నాడు వీరయ్య.

నవ్వాడు రామలింగయ్య ఆ మాటలకి. మీసాలు



యామినీ సరస్వతి

దుప్పుకుని "ఒరే వీరయ్యా! ఈ సారి వచ్చినప్పుడు బాండు రాయించుకోరా. ఎందుకయినా మంచిది. తల్లయినా, పిల్లలయినా లెక్క లెక్కే! తర్వాత ఏ వ్యత్యాసం వచ్చినా నలుగురూ నన్నే అంటారు మాట పడటంకంటే మరణం మేలు అన్నారు పెద్దలు. దమ్మిడీకి పోయిన మర్యాద తనువెత్తు ధనం ధారపోసినా రాదు" అన్నాడు మళ్లీ.

"సామీ! నా సిన్నప్పటి నుంచి మీ వుప్పు తింటుండాను. మీ కాలికింద బతుకుతున్నాను. మీ ఎంగిలి తిని, మీ చెమటమాసిన బట్ట కట్టు కట్టుకున్నాను. నే నెంత? నా దాసరికం ఎంత? నా లెక్కంతా కలిసినా మీ చేతిలో నారుమడిలో పండిన ఒక కారు పంటంత కాదు. మీరు నన్ను మోసం చేస్తారా?' అన్నాడు వీరయ్య.

"ఊఁ ఊఁ ఆమాత్రం నమ్మకం వుంటే చాలు బతికిపోతాము. మరి నే వెళ్లివస్తాను" అని కదిలిపోయాడు రామలింగయ్య.

అంతలో అటుగా వచ్చింది జయమ్మ.

జయమ్మ భారీగా వుంటుంది. మనిషి నడుస్తూ వుంటే గున్న ఏనుగులా వుంటుంది. ఆమె ముఖంలో పునిస్త్రీ కళ కాగడాపెట్టి వెతికినా కనిపించదు. పదవనాటి ముత్తయిదువులా వుంటుంది. ఆరుగురు పిల్లల తల్లయినా ఆమెకి అలంకరణలో యావ చావలేదు. ఆ మాటకొస్తే ఆమెకు చావని యావలు చాలా వున్నాయి. ప్రతిరోజూ మట్కా ఆడుతుంది. ఓపెన్‌కి కొంత, క్లోజ్‌కి కొంత, బ్రాకెట్‌కి కొంత అని విడివిడిగ ఎలాట్ చేసుకుని డబ్బు కడుతూవుంటుంది. భర్త పైసా విదల్చడు. అందుకని యింట్లో కొడుకులకీ కూతుళ్ళకి తెలియకుండా బియ్యమ్మూ, కందిపప్పులు అమ్ముతూ వుంటుంది. అంతేకాకుండా అయిదారు నెలలు వాడిన చీరలూ రవికలూ నూర్‌మహమ్మద్‌కి సగం రేటుకి అమ్ముతుంది. ఈ డబ్బే ఆవిడకి అన్నిటికీ పెట్టుబడి

"ఏరా వీరయ్యా! యెక్కడికి వచ్చావ్?" అని అడిగింది జయమ్మ.

"ఏం లేదమ్మా! అయ్యకు డబ్బిచ్చి వెడుతుండాను" అన్నాడు వీరయ్య.

ఈర్ష్యగా చూసింది జయమ్మ.

"నీదే అదృష్టం వీరయ్యా! ఒక కొడుకు మిల్లులో పని చేస్తూ వాడి బ్రతుకు వాడు బ్రతుకుతున్నాడు. మరొకడు రిక్షా తొక్కుతూ బ్రతుకుతున్నాడు కూతురూ భార్యా కూలీనాలీ చేసి సంపాదిస్తున్నారు. నీవు పొలాలు కౌలుకి తీసుకుని సంపాదిస్తున్నావు. మీకంతా ఆదాయమే" అంది.

నవ్వాడు వీరయ్య.

"కుంటను చూసినముద్దరం అసూయపడితే ఎట్లా అమ్మా" అన్నాడు.

"సరే! సరే!" అని అటూ యిటూ చూసి "వీరయ్యా! బియ్యం కావాలంటె తీసుకపో... సంక్రాంతి వస్తుందికదా!" అంది.

"వద్దులే అమ్మా! పరిగ ఏరుకుని తెచ్చిన వడ్లున్నాయి. దంచుకుంటాం" అని "వస్తానమ్మా, చేనితట్టు కెళ్ళాల" అని కదిలాడు.

"వీరయ్యా! కాసిన్ని కూరగాయలు పంపిస్తావా?" అంది ఆమె.

"అట్లాగే అమ్మా! మాపటియాళ తెస్తాను" అని వెళ్ళిపోయాడతను.

ఇంటికి వెళ్ళిన వీరయ్య తన పక్కింటివాళ్ళ గోడకు బొగ్గుముక్క తీసుకుని రెండు వందలు గుర్తు రాసుకున్నాడు. ఈ నాలుగయిదేళ్లలో అతను రామలింగయ్యకు యిచ్చిన డబ్బంతా యెప్పటికప్పుడు ఆ గోడమీద గుర్తు రాసుకుంటూ వస్తున్నాడు. ఒక్కసారి ఆ అంకెలవంక తృప్తిగా చూసి లెక్కపెట్టి "మూడువేల నాలుగొందల అరవై" అనుకున్నాడు. ఆ మొత్తాన్ని చూశాక అతనిలో కొద్దిగా గర్వం తలెత్తింది.

* * *

"సిన్నదానికి యాన్నైన సంబంధం చూసి ముడి పెట్టాల" అంది సుబ్బమ్మ వీరయ్య తల్లో పేలు కుక్కుతూ

అదో రకమైన పారవశ్యంలో వున్న వీరయ్య "ఊఁ, ఊఁ" అన్నాడు.

"అది ఎదిగి యాడదవుతోంది. మీ అక్క కొడుకు శేషయ్యని అడగరాదా?"

"వాడా? మనమాట యింటాడా అబ్బా! సదువు కుంటున్నాడు కదా! సదువు'కున్నపిల్లే కావా లంటాడేమో మరి"

"ఆఁ సంబడం! ఎనకా ముందర ఏమీ లేదు. సదువుకుంటే సాలా. వుజ్జోగం రావద్దూ?"

"ఆడికేమే! ఫాద్రీనాస్తంగా వుంటాడు. ఆళ్ల దేశం ఎళదామా అని కూడా అడిగాడంట."

"అయితేనేం — మన గిరిజని చూస్తే కాదన బుద్ధి అవుతుందా?"

"సర్లే! సర్లే! రేపో ఎల్లుండో ఎళ్లొస్తా" అన్నాడు వీరయ్య ఆవలిస్తూ.

అంతటితో ఆ సంభాషణ ఆగిపోయింది.

* * *

వీరయ్య పక్కింటి ఆసామీ పరంధామయ్య. బాగా వున్న మోతుబరి రైతు. నలుగురు కొడుకుల తర్వాత అపురూపంగా పుట్టిన జయంతికి బాగా చదువుకుని కలెక్టరేట్లో పనిచేస్తున్న జయరామన్‌కి ఖాయం చేశాడు. పెళ్లి యింకో నెల రోజులుంది. భారీ ప్రయత్నాలు ప్రారంభించాడతను. ఇంటి ముందు పెద్ద వసారా వేయించాడు. వసారా ఓ వారన గది కట్టించాడు. మేడ వుంటేనే షురానాగా వుంటుందని అందరూ అంటే కాదనలేక పైన ఓ గది వేయించాడు.

ఇంటిముందు కాంపౌండ్ వాల్ కట్టించాడు. మంచి ఇనుపగేటు వేయించాడు. గేటునుంచి వసారా వరకు కొత్తమట్టి తోలించాడు. రకరకాల మొక్కలు నాటించాడు. మధ్య రోడ్డులాగ ఇసుక పోయించాడు. ఇంటికి నాలుగువేపులా వెల్లవేయించాడు.

ముందుభాగాన రంగులు వేయించాడు.

అలనాడు జానకీ పరిణయవేళ జనక మహారాజు పొంగి పోయినట్లుగా ఆనందంతో పొంగిపోయి అన్ని తన ఘనతకి తగినట్లుగా చేస్తున్నాడు. ఊరందర్నీ పిలవాలనీ, పెళ్లినాటికి డాన్సర్‌ని పిలిచి బ్రహ్మాండంగా డాన్సులు చేయించాలనీ, రికార్డుల ధ్వనులతో ఆకాశం దద్దరిల్లి పోవాలని, ఎన్ని విధాల భారీపెళ్లి అనిపించాలో అలా చేయాలని ప్లాన్స్ వేయసాగాడు పరంధామయ్య.

* * *

"ఏమయ్యో! నీకేం సీమ కుట్టినట్టుగా కూడా లేదే?" అంది సుబ్బమ్మ భర్తకి పళ్లెంలో అన్నం వడ్డిస్తూ.

వడ్డించిన అన్నాన్ని చింతకాయ పచ్చడితో కలుపుకుంటూ "ఏందే?" అని అడిగాడు వీరయ్య.

"పరందామయ్య బిడ్డ పెళ్లి సేస్తున్నాడు. జయంతమ్మ మన గిరిజ ఒకీడువాళ్లే."

"కాన్లేయే! ఆళ్ళకూ మనకూ యాడ కుదుర్తది." నోట్లో ముద్ద పెట్టుకుంటూ అన్నాడతను.

"ఏమే — మనకేం తక్కువే — మనకు తగింది మనం సేస్తాం. నా మాటిను. శేషయ్యను అడిగిరా."

"రేవు ఎల్తాలేయే" అన్నాడు వీరయ్య భోంచేస్తూ.

రెట్టించలేదు వీరయ్య భార్య.

* * *

ఆ మరునటిరోజు ఉదయమే లేచి ముఖం కడుక్కుని భార్య పెట్టిన సద్ది అన్నం తిని బయలుదేరాడు వీరయ్య.

బస్సు దిగి, నడిచి వెళ్ళి మధ్యాహ్నానికల్లా అక్కగారి వూరు చేరుకున్నాడు వీరయ్య. అతని అక్కయ్య వీరమ్మ తమ్ముడి రాకకు చాలా సంతోషించింది. ఆప్యాయంగా భోజనం పెట్టింది.

కుశలప్రశ్నలు వేస్తూ కబుర్లు చెపుతూ అన్ని విషయాలూ అడుగుతూ ప్రేమని వర్షించిందివీరమ్మ.

అక్కగారి ఆప్యాయతకి అనురాగానికీ మురిసి పోయాడు వీరయ్య. తప్పకుండా గిరిజని శేషయ్యకు చేసుకుంటుందని పొంగిపోయాడు.

అన్నాలు తిన్నాక ఆకూ వక్క పొగాకుకాడ యిచ్చి తమ్ముడి ప్రక్కనే కూర్చుంది వీరమ్మ.

ఆకు నములుతూ "అక్కా! పనిమీదొచ్చానే!" అన్నాడు వీరయ్య.

"ఏందిరా ఆ పని?"

"గిరిజమ్మని నీ కోడల్ని సేసుకోయే" అన్నాడు వీరయ్య.

నవ్వింది వీరమ్మ "ఒరేయ్! అది పుట్టినాల్నుంచి నా కోడలనేకదరా అనుకుంది. ఈయాల కొత్తగా అడుగుతావేందిరా?" అనిఅంది.

గుండెలపై బరువు దించినట్లయింది వీరయ్యకు.

"అక్కా! దాని పెళ్లికోసమని మూడేలకి పైన్నే దాశానే! అదంతా దానికే. నీ యిష్టం. ఖర్చు యెంతయినా పెట్టుకో. మిగిలింది శేషయ్యకే" అన్నాడు వీరయ్య.

"అవునా! యీరోజుల్లో అందరికీ ఆసె ఎక్కువైంది. కొడుకుల్ని గొడ్లని అమ్ముకున్నట్టు అమ్ముకుంటున్నారు. అయినా నాకు లెక్కెందుకురా? నీ అల్లుడికే యిచ్చుకో. ఆడిట్టం. నీయిట్టం." అంది వీరమ్మ.

"నే ఎల్తొస్తానే. ఊరికెల్లి మూర్తాలు పెట్టించి జాబు రాయిస్తా" అని లేచాడు వీరయ్య.

ఇంకా రెండురోజులుండి పొమ్మని బలవంతం

చేసింది పీరమ్మ. అయినా వీరయ్య వినకుండా వెళ్ళిపోయాడు.

* * *

ఆరోజు ఉదయమే లేచి పశువులకి గడ్డి కోసుకుని రావటానికి పొలానికి వెళ్ళింది గిరిజ. ఎకచకా గడ్డి కోసుకుని మోపు కట్టుకుని తిరిగి యింటికి వద్దామనుకునే సమయానికి రామలింగయ్య కొడుకు ప్రభాకర్ ఆమెని చూసి అటుగా వచ్చాడు.

ప్రభాకర్ హైస్కూలు చదువుని దాటలేక ఆగిపోయి గ్రామ సర్వే చేస్తూవుంటాడు. ఎప్పుడైనా గాలి మళ్ళితే అలా పొలాలవేపు వస్తాడు. అందునా అతని స్వార్థమే వుంది.

"ఏమే గిరిజా! గడ్డికోసం వచ్చావా?" అని ప్రశ్నించాడతను.

తలూపింది గిరిజ.

"ఎక్కువగా కోసినట్టున్నావు. మోపు బరువుగా వుంటుందేమో? ఎత్తిపెట్టనా?" అని అడిగే డతను.

"ఒద్దులే బాబూ! ఎత్తుకోగలను" అందిగిరిజ.

"ఫరవాలేదులే మనలో మనకేమిటి. చేయి వేయనీ" అని ముందుకి వచ్చి మోపు ఎత్తబోయాడు. అతనికి కదల్లేదది. నవ్వింది గిరిజ.

కొద్దిగాఅవమానంఅయినట్లు ఫీలయ్యాడతను.

"నీవూ చేయి చేయి కలిపితేకదా ఎత్తగలిగేది" అన్నాడు.

చేయివేసి ఎత్తింది గిరిజ.

ఆమె చేయి అతని చేయి కలిశాయి.

విద్యుత్ ప్రవహించినట్టుగా అయింది అతనికి. చేయి వదిలాడు, మోపు జారి పడింది. గిరిజ తూలింది ఆ వూపుకి. "అఁ అఁ పడతావు" అని పట్టుకున్నాడు ప్రభాకర్

నిలదొక్కుకున్న గిరిజ అతని పట్టు విడిపించుకోబోయింది. ప్రభాకర్ వదల్లేదు. "గిరిజా! నీవు చాలా అందంగా వుంటావే" అన్నాడు యింకా దగ్గరికి లాక్కుంటూ.

గిరిజకి గుండెలు దడదడలాడేయి.

ధైర్యాన్ని పుంజుకుంటూ అతన్ని విదిలించి కొట్టింది. తూలి పడ్డాడు ప్రభాకర్. గడ్డి సంగతి గాలి కొదిలేసి పరుగెత్తసాగింది గిరిజ. వెంటపడ్డ ప్రభాకర్‌కి గిరిజ చిక్కలేదు.

కాటునించి తప్పించుకున్న మనిషిని చూసి పొగరైన జాతి నాగుపాము చూసి పగబట్టినట్టుగా బుసకొట్టేడు ప్రభాకర్.

అదే రోజు సాయంకాలం వూరి చివరినుంచి షికారునుంచి తిరిగొస్తున్న ప్రభాకర్‌కి వీరయ్య చిన్న కొడుకు రంగయ్య కనిపించాడు.

"రిక్షా" అని కేకేశాడు ప్రభాకర్.

రిక్షా ఆపలేదు రంగయ్య

"ఒరే ఆపరా రిక్షా" అన్నాడు మళ్ళీ.

అటూ యిటూచూసి ఎవరూలేరని నిశ్చయించుకుని "ఎందుకురా?" అన్నాడు తిరిగి రంగయ్య.

"ఒరే గాడిద కొడకా! నన్ను ఒరే అంటావా మళ్ళీ కోపంగా అరిచాడు ప్రభాకర్.

"ఏం నీకు కొమ్ములు మొలిచాయా! గాడిద బుద్ధులు నీవిరా" అన్నాడు రంగయ్య మళ్ళీ.

కోపం ఆపుకోలేక రంగయ్య పైకి దూకేడు ప్రభాకర్. అంతే! తర్వాత ఫటా! ఫట్! ధనా ధన్! గుద్దులు, రక్కు కోవటాలు, బాదు కోవటాలు. ఎవరు ఎవరిని కొడుతున్నారో తెలియనంత వేగంగా బాక్సింగ్ జరిగింది. పది నిముషాలు గడిచేసరికి నీరసంగా పడిపోయాడు ప్రభాకర్. "హుం బుద్ధి తెచ్చుకుని మర్యాదగా నడుచుకో. ఆడపిల్లల జోలికి మళ్ళీ వెళ్లేవా యీ సారి ప్రాణాలు తీస్తా" అని ఆయాసంగా రిక్షా తొక్కుకుంటూ వెళ్లిపోయాడు రంగయ్య.

అవమానంతో ఆక్రోశంతో బుసలు కొడుతున్న ప్రభాకర్ మరో గంటకి కానీ తేరుకుని యిల్లు చేరలేక పోయాడు.

కోపంతో, దుఃఖంతో ఆవేదనతో ప్రశ్నించిన తల్లికి కధంతా రిక్షా కట్టమంటే ఒరే అన్నాడని పేచీ వేసుకుని పోట్లాడి కొట్టిపోయాడని చెప్పాడు ప్రభాకర్. జయమ్మ మనస్సు అగ్నిలో ఆజ్యం పోసినట్టుగా మండిపోయింది.

'భర్త రానీ వాడి బాబు సంగతి తేలుద్దాం' అనుకుంది ఆమె.

* * *

పరంధామయ్య గారింట్లో మంగళ వాద్యాలు మధుర మధురంగా మోగుతున్నాయ్. వియ్యాలవారికి విడిది చూపించి కాఫీ, టిఫిన్లు స్నానపానాదులకే బేండుమేళంతో యింటికి తెస్తున్నాడు ఆయన. వీధి వీధంతా ఆ సంగీతంతో మ్రోగి పోతోంది.

బాతాఖానీతో పక్కవారిపని పాడుచేయకండి! అదే క్రమశిక్షణ

"అయ్యగారూ! ఆ డబ్బు యిప్పిస్తారా" అడిగేడు వీరయ్య.

"ఏ డబ్బురా?"

"అదేలయ్యా. మీకాడ దాసుకున్న లెక్క."

"నావద్ద దాచుకున్నావా? ఎంతరా?"

"అదేమిటి సామీ! అట్టా అడుగుతున్నావ్. నీకాడ మూడు వేల నాలుగొందల అరవై దాసుకున్నాను. నా బిడ్డ పెళ్లి రేపు. ఆ లెక్క తీసుకుని నేను మా అక్క వూరికి ఎళ్లాల. నీవు యిప్పిస్తే వెళ్లిపోతాను. ముందుగా సెప్పలేదని కోండి. మీకేం మారాజులు ఎప్పుడడిగినా వుంటాది లెమ్మని ముందు సెప్పలేదు."

నవ్వేడు రామలింగయ్య.

అటుగా వచ్చిన ఆవూరి సర్పంచి వెంకటరెడ్డి వేపు చూసి "చూశావా అన్నా! వీడు ఎంత ఎత్తేశాడో! నాదగ్గర మూడువేల నాలుగొందల అరవై దాచుకున్నాడట. అది యీరోజు కావాలట. బిడ్డ పెళ్లికి కావాలట. మంచి ప్లానే" అని "ఒరే వీరయ్యా! నమ్మకస్తుడివికదా అని పొలం కౌలుకిచ్చి, గింజాగిట్టా సహాయం చేసినందుకు ఆఖరికి నాకే ఎసరు పెడుతున్నావా. బావుందిరా బావుంది. ఇలాగయితే మాలాటివాళ్ళు కాపురాలు చేసినట్లే" అన్నాడు. ఆయన ముఖంలో కోపం లేదు. ప్రశాంతంగానే అన్నాడిదంతా.

నిర్ఘాంతపోయాడు వీరయ్య. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్ "సామీ! నన్ను ఇప్పుడు అన్నాయం సేయకండి. బిడ్డ పెళ్లి పెట్టుకున్నాను. ధర్మప్రభువులని తమకాడ దాసుకున్నాను. ఈవాడు యిట్టా అంటే నాకు సావే గతి."

"బావుందిరా వ్యవహారం! ఆయనవద్ద దాచుకోలేదంటే అలా మొండిగా ప్రాధేయపడతావేం? దాచుకున్నట్టు ఏదైనా గుర్తుందా?"

"రెడ్డీ! మాలాటోళ్ళకి సాచ్చీకాలా? ఆయనే గుర్తు రాసిత్తానంటే వద్దన్నాను. కంచే సేను మేస్తుంటే కాదనేవాళ్ళు ఎవరు. సామీ! నా బతుకంతా నీకాడ ఎళ్లమారిపోయింది. ఇంత తిండి పెట్టి గుడ్డ యిచ్చినావు. ఇప్పుడు నా చావుకూ నీవే కారణం అయితావు" అన్నాడువీరయ్య.

కోపంగా చూసి "ఒరే వీరయ్యా! మంచికి పోతే చెడు ఎదురైందిరా. ఇదంతా నా మంచి తెచ్చిన తంటా. నేనూ అందరిలాగా వుంటే యీనాడు నాకీ నింద వచ్చేదికాదు. వెళ్ళు వెళ్ళు. ఇక చాలు నీ నేస్తం. నాకు బాగా బుద్ధివచ్చింది. ఎక్కడుంచాల్సిన వాళ్ళని అక్కడే వుంచాలి" అన్నాడు రామలింగయ్య.

గోడు గోడున ఏడ్చి గుండె బాదుకుంటూ ఏదో చెప్పబోతున్న వీరయ్యని కసిరి అన్నాడు సర్పంచ్.

"ఇదిగో వీరయ్యా! మాటలతో ఏడుపులతో లాభం లేదు ఆయన దగ్గర దాచుకున్నట్టు ఏదైనా సాక్ష్యమో గుర్తో వుంటే చూపించు. నేను నమ్ముతాను. నలుగురూ నమ్ముతారు. నిజమో అబద్ధమో భగవంతుడికి తెలుసు. అయినా ఆయనతో సొమ్మిప్పిస్తాను"

వీరయ్య మెదడులో ఏదో మెరుపు మెరిసింది.

"అయ్యా! నా కిప్పుడు గుర్తుకొస్తూంది. ఈయనకి లెక్కిచ్చినపుడల్లా మా యింటికాడ పరంధామయ్యగారి గోడకు లెక్క రాసుకున్నాను. రండి. సూపిత్తాను' అన్నాడు మెరిసే కళ్లతో.

క్షణకాలం రామలింగయ్య ముఖంలో బూచులు తారట్లాడాయి. కానీ ఏదో గుర్తుకొచ్చి ముఖం వికసించింది. వీరయ్య వెంట కదలివెళ్లారు యిద్దరూ.

పరంధామయ్య యింటిముందు అభేరి రాగంలో "సమయానికి తగు మాటలాడి" అన్న త్యాగరాజ స్వామి కీర్తన చెరిగిపోస్తున్నాడు దక్షిణాదిన సన్నాయి నేర్చుకుని వచ్చిన వేణుగోపాల్.

సంగీతానికి పరవశించిపోతూ ఆ యిల్లు దాటి— పలుకరింపులకి నవ్వుతూ యిద్దరూ వీరయ్య యింటి వద్దకి నడిచేరు.

గుడిసె వెనుకవేపుకి వెళ్లి గోడవైపు చూసిన వీరయ్య పై ప్రాణాలు పైనే పోయాయి. తెల్లగా వెల్లవేసిన గోడలాగే అయింది అతని ముఖం. మానం ప్రాణం ఒకేసారి పోయాయి. నిలువునా విరుచుకుని పడిపోయాడతను

ఎందుకిలా వీళ్లొచ్చారా అని అర్థంకాక వాళ్ల వెనుకే వచ్చిన వీరయ్య భార్య సుబ్బమ్మ భర్త అలా కట్టెలా విరుచుకుని పడిపోవటం చూసి గాబరాగా అక్కడికి పరిగెత్తి శవంగా మారిపోయిన అతన్ని చూసి గోలుగోలున ఏడ్వసాగింది.

నిర్ఘాంతపోయాడు రామలింగయ్య

నిశ్చేష్టుడయ్యాడు వెంకటరెడ్డి.

ఈ గోలంతా వినిపించకుండా వేణుగోపాల్ సృష్టిస్తోన్న నాదస్వరం. గాలితో పోటీపడి సంగీత లోకాన్ని సృష్టిస్తూంది. ●

భారత రాష్ట్రపతి; అచంచల దేశభక్తుడు శ్రీ ఫక్రుద్దీన్ అస్తమయం



భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ గారు ఫిబ్రవరి పదకొండవ తేదీ వుదయం ఎనిమిది గంటల ఏభైరెండు నిమిషాలకు ఢిల్లీలో అస్తమించారు.

దేశానికి ఆయన సేవలు యెంతో అవసరమయిన స్థితిలో వారు యిల్లా కన్ను మూయడం ప్రజలలోను నాయకులలోను చాలా ఎక్కువ విచారాన్ని కలిగించింది.

1974 ఆగస్టు 24 న శ్రీ అహమ్మద్ భారతదేశపు ఐదవ రాష్ట్రపతిగా దేశంలో అత్యున్నత పదవీప్రమాణం చేశారు.

విదేశ పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి అస్వస్థతగా వుండే ఫిబ్రవరి 10 న రాజధానికి తిరిగివచ్చారు. మర్నాడు ఆయనకు తీవ్రాతితీవ్రమైన గుండెపోటు వచ్చింది. వారిని బ్రతికించాలని వైద్యులు చేసిన విశ్వయత్నాలు విఫలమైనాయి.

శ్రీ ఫక్రుద్దీన్ వయసు 72 సంవత్సరాలు. అచంచల దేశభక్తులు. కాంగ్రెసులో ఆగాన 1931 లో చేరారు. నాటి నుంచి మృత్యువు ఆయనను కబళించేవరకు దేశానికి వీరు ఎనలేని సేవలు చేస్తూనేవున్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జెట్టి వెంటనే రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు.

ఫిబ్రవరి 11 నుంచి 13 దినాలు దేశ సంతాప దినాలుగా పరిగణింపబడుతాయి.

[రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అస్తమించారన్న విషాద వార్త వెలువడినప్పుడు సచిత్ర వార పత్రిక అచ్చు అయిపోతున్నది... ముద్రణను ఆపి శ్రీ ఫక్రుద్దీన్ గారికి శ్రద్ధాంజలిని ఘటిస్తున్న దేశ ప్రజానీకంతో చేరి మేమున్నూ ఆ మహనీయునికి జోహార్లర్పిస్తున్నాము –

డాక్టర్ సలహాలు శీర్షిక రద్దయింది. —సం.]

సినిమా

(30 వ పేజీ తరువాయి)

శోభన్ (హిట్) నాయకురాళ్లు

"టాప్‌త్రీ"లో ఒకరుగా ప్రేక్షకులచేత గత మూడేండ్లనుంచి గౌరవించబడుతున్న శోభన్‌బాబు నటించిన హిట్ చిత్రాలకు నాయికలు ఎవరో తెలపమంటారా? శోభన్‌బాబు... వాణిశ్రీ కలిసి నటించిన "జీవనతరంగాలు... జీవనజ్యోతి", శోభన్... శారద పనిచేసిన "మనుషులు మారాలి... మానవుడు–దానవుడు... శారద", శోభన్...జమున నటించిన "తాసిల్దారుగారి అమ్మాయి", శోభన్ బాబు... మంజుల నటించిన "జేబుదొంగ... మంచి మనసులు", శోభన్... జయచిత్ర పనిచేసిన "సోగ్గాడు" చిత్రాలు సూపర్‌హిట్ అయిన నిజాన్ని ఎవరన్నా కాదనగలరా?

ప్రేక్షకులు మెచ్చే నాయికలు పై మదహరించినవాళ్లు గనక, ఆ "హిట్ జంట"లకు నిర్మాతలు ప్రాధాన్యత యివ్వడం సమంజసము.

ఖయిదీ నెంబర్ 77

"దేవుడు చేసిన బొమ్మలు" వంటి క్లాస్ చిత్రాన్ని అందించిన హనుమాన్‌ప్రసాద్ సత్యన్స్ ఎంటర్‌ప్రైజస్ అధినేత సత్యనారాయణరాజుగారి కోసం ఒక మాస్ చిత్రాన్ని రూపొందించే బాధ్యతను స్వీకరించారు.

జనవరి యిరవైతొమ్మిదిన, "ఖయిదీ నెంబర్ 77" చిత్రం అరుణాచలంలో ప్రారంభమైంది.

ఈ చిత్రానికి జంధ్యాల మాటలను, సత్యం సంగీతాన్ని, మణి ఛాయాగ్రహణాన్ని, కొమ్మినేని సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

మోహనదీపం!

ఈ చిత్రంలో మురళీమోహన్...దీప ప్రధాన జంటగా నటించ, సారధి ముఖ్య హాస్య నటుడుగా, గిరిబాబు ... మోహన్‌బాబు దుష్ట నటులుగా పాత్రధారణ చేస్తున్నారు.

పుల్లయ్యగారిలో "మార్పు"

ప్రముఖ చిత్ర దర్శకుడు పుల్లయ్యగారు మీసం పెంచారు. మీసం పెంచిన పుల్లయ్యగారు కొత్త కళతో చూడముచ్చట గొలుపుతున్నారు.

సంచలన దర్శక... నిర్మాత విశ్వేశ్వరరావుగారు కలర్‌లో నిర్మిస్తున్న "మార్పు" చిత్రంలో పుల్లయ్యగారొక అపురూపమైన ఆదర్శమూర్తి పాత్రను పోషిస్తున్నారు. బహుశా, ఆ వేషం కోసం మీసం పెంచారేమో అనిపించింది.

గెస్టుహవుస్‌లో "మార్పు"

విశ్వశాంతి విశ్వేశ్వరరావుగారి "తీర్పు"ను ప్రేక్షకులు బహుధా ప్రశంసించారు. రష్యన్‌లో కూడా ఆ చిత్రం పట్ల మోజు ఏర్పడింది.

ఇప్పుడాయన "మార్పు" చిత్రాన్ని అందిస్తున్నారు. ఫిబ్రవరి 15న "గ్రీన్‌లాండ్ గెస్ట్‌హవుస్"లో షూటింగు ప్రారంభం.

శ్రీధర్‌కు బలే ఛాన్సు

ఇప్పుడిప్పుడే పైకొస్తున్న శ్రీధర్‌కు "మార్పు" చిత్ర నాయకుడి వేషం రావడం, శుభావహం.

"మార్పు"కు ప్రజాదరణ తథ్యము. కారణం... విశ్వేశ్వరరావుగారి సృజనాత్మకశక్తి.

సురేష్‌కు కొత్త నాయిక

"స్టార్ ప్రొడ్యూసర్" రామానాయుడుగారికి "కొత్త నాయిక" కావాలి. ఎంపిక అయ్యే ఆ అదృష్టవంతురాలు ఎవరోకాని, ఆమెకు మొదటి అవకాశం ఆంధ్రుల అందాల అగ్రనటుడు అక్కినేనితో లభిస్తుంది.

తెలుగు చిత్రంలోనే గాక, ఆయన నిర్మించే తమిళ, హిందీ చిత్రాలలో కూడా ఆమెకు అవకాశం యివ్వబడుతుంది.

ఎందుకీ నిర్ణయం

ఎందుకీ నిర్ణయం? అని సురేష్ అధినేతను ప్రశ్నించాను. "ఇప్పుడున్న తారలు బిజీగా వుండడం ఒక కారణం; యిచ్చిన మాటను లక్ష్యపెట్టక పోవడం రెండవ కారణం" అన్నారు నాయుడుగారు.

నాయుడుగారి సంస్థలో ప్రవేశించిన ప్రతివొక్కరు, అవున్నత్యాన్ని అందుకున్న నిజాన్ని ఎవరూ విస్మరించలేరు.

— శ్రీనివాస్

హైదరాబాద్ నోట్ బుక్

విశిష్ట దివ బిరుదాలు

ఈ సారి రిపబ్లిక్ దినోత్సవాలలో ఐదుగురు వివిధ రంగాల ప్రముఖులకు బిరుదులు వచ్చాయి. ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ పెరుగు శివారెడ్డి పద్మభూషణ్ అయ్యారు. ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి డిలిట్, సుప్రసిద్ధ నాదస్వరవిద్వాంసుడు, కర్ణాటక సంగీతానికి జీవితం అంకితంచేసి, త్యాగరాజస్వామి సన్నిధి తరుణోపాయమని తెలుగువాడు నుంచి వలస పోయి తిరువయ్యారులోనే స్థిర నివాసమేర్పరుచుకొన్న నాద్వైక బ్రహ్మోపాసకుడు శ్రీ షేక్ చినమౌలాసాహెబ్, సిమెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ భూపతిరాజువిస్సంరాజు, హైదరాబాద్ టవున్‌ప్లానర్, ప్రముఖ వాస్తుశాస్త్రజ్ఞుడు శ్రీ మహమ్మద్ ఫయాజుద్దీన్‌పద్మశ్రీలయ్యారు.

శ్రీకృష్ణుడు కోకా రాఘవరావు

దాదాపు పాతిక సంవత్సరాల తర్వాత మరల రంగప్రవేశం చేసిన మిత్రులు శ్రీ కోకారాఘవరావు జనవరి 29 న రవీంద్రభారతిలో కళాభారతి దశమ వార్షికోత్సవంలో శ్రీకృష్ణ తులాభారం నాటకంలో శ్రీకృష్ణ పాత్ర నిర్వహించి ప్రేక్షకులను ఉర్రూతలూపించి, ఆంధ్ర నాటకరంగాన్ని సముద్ధరించిన న్యాయవాదిసత్తములు టంగుటూరి ప్రకాశం, కొండా వెంకటప్పయ్య, బళ్లారి రాఘవవంటివారిని తలపింపజేశారు. అధ్యక్షత వహించిన సంగీతనాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలస్వామి అన్నట్టు, నిజానికి తెలుగు నాటకరంగానికి మూలస్తంభాలయిన వారు అవుత్సాహికులయిన న్యాయవాదులు, ఉపాధ్యాయులూను, ముఖ్య అతిథిగావిచ్చేసిన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. జె. దివాన్ తమకు తెలియకపోయినా సంస్కృత భూయిష్ఠమయిన రచన కొంతకు కొంత గ్రహించగలుగుతున్నానని శ్రీ రాఘవరావు నటనలోను ఇంతటివారని ఇప్పుడే గ్రహించగలిగానని అన్నారు. వాస్తవానికి నటుడయిన వాడే న్యాయవాదిగాను చక్కగా నటించగలరన్నారు. సత్యభామ పాత్ర నిర్వహించిన శ్రీమతి హైదరాబాద్ అరితేరిన నటీమణి. మీరజాలగలడా సలలిత మురళీనినాదం వంటి గీతాలను ఆలపిస్తూ, ఆమె ప్రదర్శించిన ఆవేదనావేశాలు స్త్రీ సహజమైనవి గనుక అకృత్రిమంగా, స్థానం వారిని కూడా మించి నట్టుగా నాకు అనిపించింది. నారదుడుగా శ్రీ కె. నాగభూషణం అలనాటి కపిలవాయి రామనాథశాస్త్రిని, పిల్లలమర్రి సుందరరామయ్యను పుణికి పుచ్చుకున్నాడనిపించింది. కృష్ణుని మిత్రుడైన వసంతకుని పాత్రధారి శ్రీ నిమ్మగడ్డ నాగేశ్వరరావు (మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగి) హాస్యాన్ని సభ్యంగా పోషించారు. సత్యభామ సఖి నళిని పాత్రను శ్రీమతి విజయభారతి, రుక్మిణి పాత్రను శ్రీమతి పార్వతి (ఉపాధ్యాయిని) నిర్వహించారు. కళాభారతి సభ్యులకు నాటక శిక్షణకులు, హార్మోనియంనిపుణుడు స్థానం నరసింహారావు మున్నగు పాతతరం నటులతో నటించిన వారు అయిన శ్రీ పంచనదంగారిని సన్మానించడం సమావేశానికి వన్నె తెచ్చింది. ప్రారంభంలో కళా భారతి కార్యదర్శి శ్రీ ఎ. విజయసారథి స్వాగతం చెప్పి నివేదిక చదివారు. కొన్ని ధర్మసంస్థల సహాయంకోసం మరల నాటకరంగంలో ప్రవేశించానని చెప్పిన శ్రీ రాఘవరావు కృషి ఫలించుగాక! ధర్మ సంస్థలకు సహాయం కొల్లలుగా జరుగుగాక!

జనతా పార్టీ అవతరణ

అత్యవసర పరిస్థితులు కొంచెం సడలి, లోక్ సభ ఎన్నికల సరంభం కొంచెం రాగాన పడుతుండగా, రాజకీయ కురువృద్ధులతో జనతా పార్టీ అవతరించడం, దాని ఆంధ్రప్రదేశ్ శాఖకు శ్రీ తెన్నేటి విశ్వనాథం వంటి, రాజనీతి విశారదుడు అధ్యక్షుడు కావడంతో గాంధీయ సిద్ధాంతాలతో ప్రతిపక్షం ఏర్పడగలదనే ఆశాభావం పలువురికి ఏర్పడింది. సర్దార్ గౌతులచ్చన్న ఉపాధ్యక్షుడు, శ్రీయుతులు ఏ. రామారావు, సుంకర సత్యనారాయణ, తుమ్మల చౌదరి, వసుపులేటి కృష్ణమూర్తి, టి. లక్ష్మీకాంతమ్మ కార్యదర్శులు. కార్యవర్గ సభ్యులు 30మంది నాలుగైదు పార్టీలతో ఏర్పడిన జనతాపార్టీ ఎన్నికల తర్వాత ఏకమవుతుందని శ్రీ మొరార్జీ మొదలు శ్రీ సంజీవరెడ్డి వరకు అన్నారు. జనవరి 31 సుల్తాన్‌బజార్ చౌక్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న నీలం సంజీవరెడ్డి, జగన్నాథరావుజోషి, బి. సత్యనారాయణరెడ్డి మున్నగు వారు తమ పార్టీ ఆశయాలు వివరించారు. ఈ సభకు వచ్చినజనాన్ని చూడగా ఆశ్చర్యమే కలిగింది. శ్రీమతి ఇందిరా గాంధి పరిపాలన ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నదనే నమ్మకం నాకు కలిగింది. ఆ నాటి మధ్యాహ్నం సరోజినీదేవి హాలులో జరిగిన జనతాపార్టీ కార్యకర్తల సమావేశంలోను నాయకులు తమలక్ష్యాలు వివరించారు. ఆ నాటి ఉదయం వెంకటాద్రిఎక్స్‌ప్రెస్‌లో దిగిన జనతాపార్టీ నాయకులు సంజీవరెడ్డి, జోషిలకు కాచిగూడ స్టేషనులో ఘనస్వాగతం ఇచ్చారు. మహిళలు వీర కుంకుమ దిద్ది హారతి పట్టారు. కార్యకర్తలంతా వీరకుంకుమ పెట్టుకున్నారు. "సత్యాగ్రహ సమయంలోరింగుమన్న వీరకుంకుమ తెచ్చినారమ వీరులెవ్వరో తెలుపుడీ" అనే గీతాన్ని ఎవరో మహిళలు ఆలపించారు.

ఇద్దరు డాక్టర్లు

సాహిత్య అకాడెమీ 21 వ వార్షికోత్సవం జనవరి 29, 30 లలో సారస్వత పరిషత్తు భవనంలో జరిగినప్పుడు శ్రోతలను విశేషంగా ఆకర్షించిన వారు ఇద్దరు— ఒకరు అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, వక్తలు డాక్టర్ కేతవరపు రామకోటిశాస్త్రి. డాక్టర్ గోపాలరెడ్డి ప్రతి ఏటా తమ ప్రసంగంలో ఏదో కొత్తదనం కుమ్మరిస్తూనే వుంటారు. తమ ఆకృతికి అనుగుణంగా భావుకతలోను ఉన్నతిని అందుకొంటూనే వుంటారు. సంవత్సరం గడిచింది. అనడానికి దేశ పుస్తకంలో ఒక

కోయంబత్తూరు తెలుగు సాంస్కృతిక సంఘం జనవరి 9 నుంచి 11 వరకూ భారీ ఎత్తున నిర్వహించిన సాంస్కృతికోత్సవాలకు పద్మశ్రీ వాణీ గణేశన్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వెంపటి చినసత్యం దర్శకత్వంలో కుమారిశోభానాయుడు, మంజుభార్గవిల పాల్గొన్న శ్రీ కృష్ణ పారిజాతం నృత్యనాటిక, రావూజీ ప్రొడక్షన్స్, విశాఖపట్నంవారి మరోమొహెంజోదారో నాటకం, ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకత్వంలో శ్రీమతి, శ్రీ రామకృష్ణుల లలిత సంగీత కార్యక్రమాలు జరిగాయి. కళాకారులందరికీ మొమెంటోలని బహూకరించారు. [బి. వి.]



హైదరాబాద్ నోట్ బుక్

పుట వైదొలగిందని, కొత్త సంవత్సరం ప్రారంభ మయిందనడానికి కాంపిరావారంతో ఒక తరంగం లేచిందన్నారు. ప్రతిపేరీ, ప్రతి మాటలోనూ కొత్తదనానికి యత్నిస్తుంటారు. నిన్నటిని రేపుతో కలపడం సాహిత్య అకాడెమీ చేస్తున్న పని అన్నారు. ఎంత చక్కని వక్కాణం! డాక్టర్ కేతవరపు రామ కోటిశాస్త్రి సారస్వత పరిశోధన ప్రవీణులు. లక్ష్య పరం బవిగొందారు రాజా మంత్రిప్రగడ భుజంగ రావు సంస్మరణోపన్యాసం ఉదాత్తంగా నిర్వహించారు. నానపేక్షిత ముచ్యతే— అని మల్లినాథు డన్నట్లు అవసరమైన విషయం సరళంగా, సహజ ముగా, కృత్రిమ మయిన అంత్యానుప్రాసాల జోలికి పోక, శ్రోతలకు విసుగు పుట్టించక 45 నిమిషాలు మాట్లాడి, ఇంకా మాట్లాడితే బాగుండుననిపించారు. తొలినాటి సమావేశంలో కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం పలికిన మీదట ఈ సారి విశిష్ట సభ్యులుగా ఎన్నికయిన శ్రీయుతులు మోటూరి సత్యనారాయణ, గడియారం రామకృష్ణ శర్మ, జంధ్యాల పాపయ్యశాస్త్రి [మరుసటిరోజు] గార్లను ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి సత్కరించారు. 15 పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంలో శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ కవి పండితులు కాలానుగుణమైన రచనలు చేసి విజ్ఞానాన్ని ప్రజలకు అందివ్వాలని, తెలుగు సాహిత్యం ఇతర భాషలలోకి అనువదించాలని సూచించారు. తర్వాత ఆధునిక వాఙ్మయం బహుమతులు శ్రీ డాక్టర్ కె. వి. ఆర్. నరసింహం [సాహిత్య విమర్శ] డాక్టర్ గడియారం వేంకటశేషశాస్త్రి [కవిత] డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు [నాటకం] శ్రీ కలువకొలను సదానంద [కథానిక] గార్లకు మంత్రి అందజేశారు. బెజవాడ పట్టాభిరామరెడ్డి తిక్కవరపు రామిరెడ్డి సంస్మరణ సన్మాన ప్రసాదితో సర్జనాత్మక రచనకై స్వామి శివశంకరులను, విమర్శ పరిశోధనలకై డాక్టర్ నేలటూరి వెంకట రమణయ్యను సత్కరించారు. ఉత్తమ రచయిత్రులుగా శ్రీమతులు యేలూరిపాటి లక్ష్మీసరస్వతి, మల్లాప్రగడ కృష్ణకుమారి, ఆధునిక రచన కుమారి ఎ. శ్యామలారాణి సన్మానితులయ్యారు. డాక్టర్ బోయిభీమన్న కృతజ్ఞత తెలిపారు. రెండవ నాడు వేలూరి శివరామశాస్త్రి, రాజా మంత్రి ప్రగడ భుజంగరావుగార్ల సంస్మరణ సభ జరిగింది. డాక్టరు రామకోటిశాస్త్రి తమ ప్రసంగంలో రాజా భుజంగరావు తెలుగులో జీవితచరిత్రల ప్రారంభానికి, అనువాద ప్రక్రియకు, ఆధునిక కవి చరిత్రకు, మత సామరస్యానికి ఒరవడి పెట్టారని, నవనిబంధనం అనే పేరుతో బైబిలును అనువదించి క్రైస్తవుల మన్ననలకు పాత్రులయ్యారని వివరించారు. ఆయన జీవితాన్ని సమగ్రంగా వ్రాస్తున్నానన్నారు. శ్రీ వేలూరి శివరామశాస్త్రి సంస్మరణ ప్రసంగం చేయవలసిన శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి రానందున ఆ వ్యాసాన్ని అకాడెమీ కార్యవర్గ సభ్యులు శ్రీ సింగరాజు సచ్చిదానందం చదివారు. శ్రీ శివరామశాస్త్రి శతావధాని, తత్త్వవేత్త, ఆధునిక విమర్శకుడు, చిన్న కథకు ఒరవడి పెట్టినవాడు అని వ్యాసంలో వివరించబడింది. సచ్చిదానంద నటుడు, గాయకుడు గనుక శ్రీ శివరామశాస్త్రి గ్రంథాలయం అగ్ని పాలయినప్పుడు చెప్పిన పద్యాలు, తదితర పద్యాలు రసానుగుణమైన రాగంతో చదివి శ్రోతలను తనియింపజేసారు. డాక్టర్ పురిపండ అప్పలస్వామి ధన్యవాదాలతో సభలు సమాప్తమయాయి.

ఉపశ్రుతి :–

"సభలలో దండలు మానివేయమని నాయకులు ఆదేశించిన మీదట పండ్లు బహూకరించడం చూస్తే, నాకు చిన్ననాటి కథ జ్ఞాపకం వస్తుందండీ!" అన్నారు ఒక సాహిత్య బంధువు. [ఆయన పేరు చెప్పను. ఉత్సుకతతో అడిగితే "ఏమిటా కథ, చెప్పాలిగా?" అనడిగాను. "ఏముంది లేదు. రాకే పోయా కోడి వస్తే ఢుం ఢుం లాగా, ఢంఢపోయే పండు వస్తే ఢుం ఢుం. అనే కథ అన్నారు ఆయన [ఆయన పేరు చెప్పను. ఊహూ!]

— తిరుమల రామచంద్ర

రియాక్షన్



చివుకుల సీతారామ్ బాబు

శేషగిరి చాలా చిత్రమైన మనిషి !

తనకి సైకాలజీ తెలుసు ననుకుంటాడు. పైగా తనమీద తనకో నమ్మకం - వ్యక్తులను చూసీచూడటంతోటే వాళ్ళ అంతఃకరణలను పరీక్షా వేయగలనని. ఎదుటి వ్యక్తుల మానసిక స్థితి గతులను తనకున్న ప్రజ్ఞతో అంచనా వెయ్యటమే కాక, వ్యక్తులను బట్టీ, వాళ్ళలో తనకు గల అవసరమును బట్టీ ఒక్కమాట కూడా పొల్లు పోనీకుండా తను ప్రవర్తించ గలనని అతను అనుకుంటూ ఉంటాడు.

అతను మా ఆఫీసు మొత్తంమీద నన్నొక్కడినే నమ్ముతాడు. అతనికి నేను ఏ విధంగా అర్థము అయి ఆ నిశ్చయానికి వచ్చాడో చెప్పటం కష్టం. దాదాపు మా యిద్దరి మధ్య రహస్యాలు ఏవీ ఉండవు. తన లాంటి వ్యక్తి నమ్మకాన్ని నేను పొందగలిగి ఉండటము అనేది నిజంగా నా అదృష్టం అనే భావము అతని కళ్ళల్లో కన్పిస్తుంటుంది. నాకు అప్పుడప్పుడు. అలాంటి శేషగిరికి పెళ్ళయిపోయింది ఈ మధ్య !

అతని పెళ్ళికి నేనూ వెళ్ళాను. చాలా గొప్పగానే జరిగిందని చెప్పాలి పెళ్ళి మాత్రం. రాత్రి తొమ్మిది గంటలకు ముహూర్తం. ఆ మర్నాడు ఉదయం ఎవరూ లేకుండా చూసి నాకో విషయం చెప్పాడు శేషగిరి రహస్యంగా. అది విని నేను ఆశ్చర్యపోయాను. తర్వాత కొంచెం కోపం కూడా కల్గింది నాకయితే మాత్రం.

లేకపోతే ఏమిటది? పెళ్ళి జరిగి ఇంకా పన్నెండు గంటలు అయినా పూర్తి అవలేదు. తన సైకాలజీ ఉబలాటాన్ని భార్య మీద ప్రయోగించ బోతున్నాడు. వద్దన్నాను. మంచిది కాదన్నాను. "ఏది ఏమైనా అమె నీ భార్య!" అన్నాను. అన్నీ నింపాదిగా విని ఓ చిరునవ్వు నవ్వాడు శేషగిరి. "నీకు తెలియదులే ఊరుకో!" అన్నాడు సాంతం విని. ఇక తర్వాత నేనేం మాట్లాడలేదు. ఎందుకంటే- నేను ఎంతగా చెప్పినా శేషగిరి వినడని, అది వట్టి కంఠశోష మాత్రమే అవుతుందనే విషయం నాకా క్షణంలో రూఢిగా తెలిసిపోయింది.

ఆ మధ్యాహ్నమే వచ్చేశాను నేను నసుల నత్తిడి వల్ల.

తర్వాత వారానికి రాబోలు వచ్చాడు శేషగిరి ఆఫీసుకు. ముఖంలో ఏదో విజయగర్వం తొణికిసలాడుతుంది. ముఖం చూసే అను కున్నాను-భార్యమీద తన సైకాలజీ ఏదో ప్రయోగించే ఉంటాడని, ఫలితం అతనికి సంతృప్తి కలిగించేలా ఉందని.

సాయంత్రం అయింది.

మెల్లిగా నడుస్తూ ఇంటిదారి పట్టాము ఇద్దరమూ.

"పాలికేళ్ళు దాటుతున్నా కూడా తోడుగా పెరిగిన వాళ్ళకే మనం అర్థం కానప్పుడు ఏదో అయిదు, పదినిమిషాల పెళ్ళిచూపుల్లోనే తనేదో వాళ్ళకి అర్థం అయిపోయాననీ, వాళ్ళేదో తనకి తెలిసిపోయారని అనుకోవటం పూర్తిగా అవివేకం" అన్నాడు శేషగిరి తను చెప్పబోయేదానికి నాందిగా.

"అయితే ఏమంటావ్ ?" అన్నాను నేను.

రియాక్షన్

"నీకు తెలుసుగా మాది ప్రేమ వివాహం కాదు. కేవలం పెద్దలు కుదిర్చి చేసినది. తనకు తెలియని రహస్యాలు నాలో చాలా ఉంటాయని, అవి అయిదు నిమిషాల్లో లేదా ఒకటి రెండు గంటల్లోనే బయట పడవని ఒకవేళ బయటపడటం ఆరంభించినా కూడా సంవత్సరాలు గడిచాక కానీ అది సాధ్యంకాదని ఆమెకు తెలిసి ఉండాల్సింది" అన్నాడు.

నేను మౌనంగా వింటున్నాను.

శేషగిరి తత్వం నాకు బాగా తెలుసు. ప్రేమ మీద అతనికి నమ్మకం లేదు. వయస్సులో కలిగే వికారాలు అన్నింటిలోనూ అది కూడా ఒకటని అతడి నమ్మకం. దాని కోసం ఆరాటపడటం అది సఫలీకృతం కాక పోతే ఏ దేవదాసుగానో మారటం అనేవి బొత్తిగా అర్థంలేని విషయాలు అతని దృష్టిలో.

'మనిషికి మరో మనిషి మీద నమ్మకం ఉండాలి. ఒకరి స్వభావాలకు అనుగుణంగా మరొకరు నడుచుకోవాలి. అప్పుడే వైవాహిక జీవితం సుఖప్రదంగా ఉంటుంది. అంతే కాని వివాహం అయినతర్వాత, ఇక జీవితాంతం అతనితోనే కలిసి జీవించాలని తెలిసి కూడా అనుమానాలతో కుళ్ళిపోయి జీవితాన్ని దుర్భరం చేసుకోవటం బొత్తిగా ఫూలిష్" అన్నాడు శేషగిరి.

"ఇంతకూ అసలు ఏం జరిగింది?" విషయం ఏమిటో అర్థంకాక అడిగాను.

నవ్వాడు శేషగిరి.

"అదే చెప్పబోతున్నాను. అన్నట్టు నీకు అనసూయ తెలుసు కదూ? నీకు అప్పుడప్పుడు చెబుతుండే వాడిని ... మా మరదలు!" తల ఊపాను.

అనసూయ శేషగిరికన్నా రెండేళ్ళు చిన్నది. ఇంకా పెళ్ళికాలేదు. అనసూయ — శేషగిరి ప్రేమించుకుని పెళ్ళాడాలి అనుకుంటే అడ్డు పెట్టేవాళ్ళు కానీ, కాదనేవాళ్ళు కానీ ఎవ్వరూ లేరు. తమకు ఆ ఆలోచన లేదనీ లేకపోతే ఏనాడో అనసూయ తన భార్య అయి ఉండేదని అన్నాడు శేషగిరి ఎప్పుడో ఒకసారి నాతో.

"ఆమెకూడా నా పెళ్ళికి వచ్చింది. ఆమెతో ఓ పావుగంట ఎవరూ దగ్గర లేనిసమయంలో మాట్లాడానో లేదో అప్పుడే సుజాత కళ్ళల్లో అనుమాన రేఖలు తొంగి చూశాయి. ఏదో బాధపడ్డట్టుగా కన్పించింది. అనసూయకూ, నాకూ మధ్య ఇంతకు ముందే ఏదో ఉన్నదని కాబోలు సుజాత భయం!" నవ్వుతూ చెప్పాడు శేషగిరి.

"అనసూయతో అలా మాట్లాడటం నీవు ఉద్దేశ్యపూర్వకంగానే చేసింది. అవునా? కాదా?" అడిగాను శేషగిరిని సూటిగా చూస్తూ.

"నిస్సందేహంగా అవును. అయితే కేవలం ఓ పావుగంట లేదా అరగంట ఒంటరిగా మాట్లాడినంత మాత్రాన అందులో అంత అనుమానపడాల్సినదిగానీ, బాధపడాల్సినదికానీ ఏముంది?" కనుబొమ్మలు ఎగరేస్తూ అన్నాడు శేషగిరి.

"నువ్వు ఆ పావుగంటా లేదా అరగంట అనసూయతో మామూలుగా మాట్లాడి ఉండవు. అంటే నా ఉద్దేశ్యం నీభార్యకు అనుమానం కలిగేలా లేక కలిగించేలా మాట్లాడి ఉండాలి" అన్నాను.

"సరే అలానే అనుకో. కేవలం అలా మాట్లాడినంతమాత్రం చేతనే అంత అనుమానం కలిగి బాధపడుతున్నదంటే నామీద ఆమెకుగల నమ్మకం ఎంత బలంగా ఉందో తెలిసిపోవటంలేదూ?"

"నీమీద ఆమెకు నమ్మకం బలంగా ఎలా ఉంటుంది? అసలు ఎలా ఉంటుందను కున్నావు. అంత్యక్రితం వరకు మీరిద్దరూ ఒకరికొకరు ఏమీ కారు. ఒకరి వ్యక్తిగత రహస్యాలు ఒకరికి తెలియవు. అలాంటిస్థితిలో ఏ ఆడపిల్ల అయినా అలానే భావిస్తుంది" అన్నాను కొంత గట్టిగానే.

"జీవితాన్ని సీరియస్‌గా ఎప్పుడూ తీసుకో కూడదు. లోకంలో ఏఇద్దరి అభిరుచులు, అభిప్రాయాలు, అంతఃకరణలు పూర్తిగా ఒకటి అవవు. కాబట్టి మరో వ్యక్తి జీవితంలోకి మనం ప్రవేశించబోతున్నామంటే అర్థం — అప్పటివరకు సాగిన మన స్వేచ్ఛా జీవితాన్ని కొంత రాజీ ధోరణిలోకి తెస్తున్నాం అని. నీకు తెలీదు. ఇలాంటివాళ్ళే రేపు నువ్వువచ్చి 'మీ ఆయన ఎవరితోనో తిరుగుతున్నాడు' అని చెబితే ఆ అవమానం భరించలేక ఆత్మహత్యకు కూడా పాల్పడుతుంటారు. తెలుసా?" అన్నాడు శేషగిరి.

అతను అలా అనటంలో తాను ఆమె

మానసికస్థితిని అంచనా కట్టివేశానన్న ఆనందం తొంగిచూస్తుంది.

"శేషగిరి! వ్యక్తులని అంచనావెయ్యగల సామర్థ్యం నీకు ఉండటంలో తప్పులేదు. కానీ వాళ్ల మానసికస్థితిని 'చెస్' చెయ్యాలనుకోవటం చాలా ప్రమాదానికి దారితీస్తుంది. నువ్వు అది మానెయ్. నువ్వా స్థితిని అలాగే కొనసాగించావంటే అది చివరికి నీ జీవితంలోనే అశాంతిని ఏర్పరుస్తుంది" సలహా ఇస్తూ అన్నాను.

సమాధానం ఇవ్వలేదు శేషగిరి కొద్ది సేపటివరకు.

చివరికి–"అదికాదోయ్! ఇంతకుముందు మా జీవితాలు ఎలా ఉన్నా ఈ రోజుకి మేము భార్యాభర్తలము. అంటే మా ఇద్దరి మధ్యా కొంత సర్దుబాటు, నమ్మిక ఉండటం ఎంతో అవసరం. అలాంటిది తన భర్త మరో అమ్మాయితో మాట్లాడినంత మాత్రాన నే అనుమానపడి, బాధపడి, జీవితాన్ని నరకం చేసుకోవాలా?' నేనేం మాట్లాడలేదు. తల వంచుకుని నడుస్తూ అతను చెబుతున్నది వింటున్నాను.

"ఉదాహరణకు తీసుకో. రేపు ఆమె కాపురానికి వచ్చినతర్వాత ఆమె లోగడ ఎవరినైనా ప్రేమించినదనే విషయం తెలిసినా నేనేమీ బాధపడను సైగా ఆమె స్థితిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తాను. ఆమె ప్రేమించిన అతన్ని మరపించేలా ప్రవర్తించి ఆమె హృదయంలో చోటు సంపాదించుకోగలనన్న నమ్మకం నాకుంది" అన్నాడు శేషగిరి.

"అలాంటి ఉద్దేశ్యం, అలా ప్రవర్తించి నెగ్గుకురాగల మానసికస్థితి నీకుంటే ఉండవచ్చు. కానీ అందరికీ అలానే ఉంటాయనుకోవటం శుద్ధ అవివేకం" అన్నాను.

సమాధానం రాలేదు శేషగిరి నుంచి చాలా సేపటివరకూ.

"నువ్వు చెప్పినదీ కొంతవరకు నిజమే!' అన్నాడు చివరికి.

అతను ఉండేఇల్లు దగ్గరవటంతో అతను ఆగిపోయాడు. శేషగిరి మాటలను మరోసారి తలుచుకుంటూ ముందుకు నడిచాను.

* * *

ఈమధ్యనే శేషగిరి భార్య కాపురానికి వచ్చింది.

అయితే తన భార్య తనతో సఖ్యతగా ఉండటంలేదని, అనుమానం ఏదో బాధపడుతున్నట్లుగా కన్పిస్తుందని చెప్పాడు శేషగిరి నాతో. నేను కొంత ఆలోచనలో పడ్డాను అదివిని. శేషగిరి అడిగినా కూడా అందుకు కారణం చెప్పక మాట తప్పిస్తున్నదని తెలియజేసాడు అతను. శేషగిరి సెక్రటరీ ఉబలాటం తాలూకు ప్రభావం కదుగదా కారణం! అన్న అనుమానం కూడా ఏమూలో సోకకపోలేదు నాకు.

ఒకరోజు వచ్చాడు శేషగిరి.

అతని కోరిక మీదనే పార్కుకు వెళ్ళి కూర్చున్నాము. వెళ్ళి కూర్చున్నాకకాని అసలు విషయం చెప్పలేదు అతను.

"ఆమె అలా ఉండడానికి గల కారణం నిన్న తెలుసుకున్నానోయ్" అన్నాడు.

"ఏమిటట?" అన్నాను కుతూహలంగా.

"ఈ విషయంలో నా అనుమానం నిజమయింది కొంతవరకూ"

నేను అతనికేసే చూడసాగాను.

"మొదట్లో అలాగని అనుకున్నాకూడా, ఆలోచించిన మీదట అసూయతో ఆనాటి నా ప్రవర్తన కారణంకాదు అనిపించింది. ఆమె అలా బాధపడుతుండటానికి. మొదట్లో మాటతప్పించినా చివరికి నత్తిగినేసి అడిగిన మీదట బయట పెట్టింది అసలు కారణం" చెప్పటం ఆపి ఒక్కసారి గట్టిగా గాలిపీల్చి

రియాక్షన్

మళ్ళీ మొదలు పెట్టాడు శేషగిరి.

"నేను ఆరోజు యథాలాపంగా అన్నదే నిజం అయింది. సుజాత ఇంతకు ముందే ఎవరినో ప్రేమించిందట. అయితే చిత్రమేమిటంటే ఆమె బాధపడేది అతనితో వివాహం జరగనందుకు కాదట. పైగా ఈ పెళ్ళి తన ఇష్టప్రకారంగానే జరిగినప్పుడు ఇంక అతని గురించి ఆలోచించాల్సిన పని ఏమున్నది? అని ఎదురు ప్రశ్నించింది"

నాకు ఆశ్చర్యంగానే ఉన్నది శేషగిరి మాటలు వింటుంటే.

"మరి ప్రేమించిన అతనినే ఎందుకని పెళ్ళాడలేదు" అడిగాను నేను.

"అతని తరపు పెద్దవాళ్ళు అంగీకరించక పోవటంతో ఆ పెళ్ళి జరగలేదుట. లోగడే ఒకర్ని ప్రేమించి ఉన్నవిషయం నాకు తెలియజేయలేక నన్ను మోసంచేస్తున్నానన్న ఉద్వేగంతో బాధపడుతున్నదట ఇన్నాళ్ళ వరకు. చివరికి పట్టుడివేసి అడిగినమీదట చెప్పక తప్పలేదుట" చెబుతున్నాడు శేషగిరి.

నాకు వింత అనిపించింది శేషగిరి భార్య ప్రవర్తన తెలుసుకుంటే బాధపడటం అంటూ సంభవిస్తే ప్రేమించిన వ్యక్తితో వివాహం జరగనందుకు బాధపడాలి కానీ — పెళ్ళాడిన వ్యక్తిని మోసం చేస్తున్నానన్న భావంతో బాధపడతారా? అలాంటివాళ్ళు కూడా ఉంటారా అనిపించింది నాకు అయితే మాత్రం

"మరి అదివిని నువ్వేమన్నావ్?" అన్నాను.

"అదేమీ నేను పట్టించుకోనని, జరిగినది మరచిపోయి హాయిగా నవ్వుతూ ఉండమని చెప్పాను. ఆమె నమ్మకం కోసం ఓ కథ కూడా చెప్పాల్సి వచ్చింది చివరికి" అన్నాడు నవ్వుతూ శేషగిరి

"కథా!" ఆశ్చర్యపోతూ అడిగాను.

నవ్వాడు శేషగిరి

"అవును అలాంటివాళ్ళు ఉత్త ఓదార్పు మాటలతో ఊరుకోలేరు అసలు విషయాన్ని బయటపెట్టినా కూడా భర్త ఎక్కడ బాధపడతాడోనని మళ్ళీ బాధపడటం మొదలు పెడతారు. అసలు అదంతా ఓ ప్రత్యేకమైన తరహాలే. అలాంటి వాళ్ళకి మందేమిటంటే వాళ్ళల్లో నుండీ — విధమయిన

ఉక్కేశ్వాస్పీ పోగొట్టేటందుకు ఓ కథ చెప్పాలి" నవ్వుతూ చెబుతున్నాడు శేషగిరి.

శేషగిరిని చూస్తుంటే నాకు చిత్రంగా ఉంది. భార్య లోగడ మరొకడిని ప్రేమించిందని తెలిసీ నవ్వగలుగుతూ భార్యని సంతోష పెట్టే ప్రయత్నంలో ఉన్నాడంటే అతని విశాల హృదయానికి జోహార్లు చెప్పాల్సిందే

"మా అనసూయ లేదూ? అదీ నేనూ ఇంతకుముందే ప్రేమించుకున్నామని పరిస్థితులు కుదరక మా పెళ్లి జరగలేదనీ చెప్పాను. అంతమాత్రం చేత నేను బాధపడుతున్నానా? కొన్ని పరిస్థితులలో జీవితంలో రాజీలు తప్పవు అని నొక్కి చెప్పాను. అది విని వింతగా చూసింది సుజాత" ముగించాడు శేషగిరి.

అప్పటికి బాగా చీకటి పడటంతో బయలు

స్కోరెంత ?-11

22 రాష్ట్రాలలోను, 9 కేంద్ర పాలిత ప్రాంతాలలోను యిప్పుడు మొత్తం 32,01,41,573 మంది వోటర్లు వున్నారు. 1971 లో 27,40,94,413 మంది వున్నారు. రాష్ట్రాలవారీగా వోటర్ల వివరాలివి.

ఆంధ్రప్రదేశ్	2,75,35,572
అస్సాం	71,78 805
బీహార్	48,67.841
గుజరాత్	1,41,10.096
హర్యానా	57,41,954
హిమాచల్‌ప్రదేశ్	19,56,620
జమ్ము కాశ్మీర్	24,70,580
కర్నాటక	1,68,49,487
కేరళ	1,14,12,612
మధ్య ప్రదేశ్	2,27.68,196
మహారాష్ట్ర	2,87,94,212
మణిపూర్	7,84,913
మేఘాలయ	5 28,680
నాగభూమి	4.68,158
ఒరిస్సా	1,26 28,579
పంజాబ్	81,12,008
రాజస్థాన్	1,52 18.400
సిక్కిం	1 28,037
తమిళనాడు	2.69,86,490
త్రిపుర	8,61,400
ఉత్తర ప్రదేశ్	5,18,42.408
పశ్చిమబెంగాల్	2,50.28.148

రద్దయిన లోక్‌సభలో పార్టీల బలాబలాలు యిలా వుండేవి :

కాంగ్రెస్	350
పాతకాంగ్రెస్	16
జనసంఘం	22
స్వతంత్ర	8
ఎస్. ఎస్. పి.	3
పి. యస్. పి.	2
సి. పి. ఐ.	23
సి. పి. ఎమ్.	25
డి. ఎమ్. కె.	23
ఆర్. ఎస్. పి.	3
ముస్లిం లీగ్	4
స్వతంత్రుల —యితరులు	33

ఈ సారి ఎవరెవరి స్కోరెంతో చూద్దాం ... ★★★

దేరాము ఇద్దరమూ పార్కులో నుంచీ.

* * *

రెండు రోజులు అయింది.

మూడోరోజు సాయంత్రపూట చీకటి పడుతుండగా వచ్చాడు శేషగిరి. ముఖం అంతా అదోలా ఉంది. ఎందుకని శేషగిరి అలా ఉన్నాడో నాకు తెలియలేదు.

"ఏమిటి అలా ఉన్నావ్ ?" అడిగాను.

వెంటనే సమాధానం ఇవ్వలేదు శేషగిరి.

"ఆఫీసు నుండీ ఇంటికి వెళ్ళేసరికి సుజాత లేదు ఇంటిదగ్గర" అన్నాడు కుర్చీలో కూర్చుంటూ.

మాటలు నూతిలోనుండి వస్తున్నట్టుగా ఉన్నాయి. ఏ నాడూ ఊహించని సంఘటన ఎదురయితే మనిషి ఎలాంటి స్థితిలో ఉంటాడో ఇప్పుడు శేషగిరి అలానే ఉన్నాడు అనిపించింది.

"ఎక్కడకు వెళ్ళి ఉంటుంది ?"

ఈ సారి కూడా వెంటనే జవాబు ఇవ్వలేదు శేషగిరి, కాసేపుఆగి.

"పుట్టింటికి. ఇంట్లో టేబుల్ మీద ఓ లెటర్ పెట్టి వెళ్ళింది. ఇదిగో చదువు" అన్నాడు ఓ ఉత్తరం అందిస్తూ.

"ఎందుకులే నువ్వేచెప్పు విషయమేమిటో" అన్నాను.

కానీ శేషగిరి వినిపించుకోలేదు. చివరికి ఆ ఉత్తరం మడతలు విప్పదీశాను. ముత్యాల్లా గుండ్రంగా ఉన్నాయి అక్షరాలు.

"శ్రీవారికి –

రియాక్షన్

ఆ రోజున మన పెళ్ళిలో అనసూయతో మీరు మాట్లాడిన తీరు చూసే అనుమానించాను. కానీ నిగ్రహించుకున్నాను. నా అనుమానం ఎలా తీర్చుకోవాలో తెలియలేదు. ఇంతలోనే నేను కాపురానికి రావటం జరిగింది. ఇక్కడికి వచ్చిన మొదటిరోజుననే నాకో ఆలోచన వచ్చినది. దాని ఫలితమే మీతో సరిగ్గా మసలకపోవటం. మీరు నా ప్రవర్తనకు కారణం అడుగుతారని తెలుసు. మీకు నమ్మకం కల్గించటం కోసం మొదటనే చెప్పక కొన్నిరోజులు ఆగిన తర్వాత నేచెప్పాను మీకు ఆ కథ! ఉలిక్కిపడకండి. నిజంగా అది కథే. నేను ఎవర్నీ ప్రేమించలేదు. నేనే గనుక ఎవరినయినా ప్రేమించి ఉండటం జరిగితే మీలా పరిస్థితులకు బానిసనయి మరొకరితోవివాహానికిసిద్ధపడిఉండేదాన్నికాదు.

నన్ను ప్రసన్నురాలిని చేసుకోవటం కోసం మీ అసలు 'వ్యవహారాన్నే' బయట పెట్టుకొని దొరికిపోయారు. అసలు మీరు అనసూయను వివాహం చేసుకోకపోవటానికి గల కారణం ఏమై ఉంటుందా అని ఆలోచించాను. మీరే గనుక ఆమెని వివాహం చేసుకుంటానని పట్టుపడితే ఆపేవాళ్ళు ఎవరూ లేరు అని నాకు తెలుసు. మరి ఎందుకని చేసుకోలేదు ? నాకు అర్థమయినదాన్నిబట్టి మీరు అనసూయను వదిలేసి నన్ను వివాహం చేసుకోవటంలో గల అంతర్యం ఏమిటంటే — అనసూయ కన్నా నేను అందమయిన దానిని. రెండవది అనసూయదగ్గర అయితే మీరు కట్నం వసూలు చేయలేరు. కానీ నావల్ల అక్షరాలా ఎనిమిదివేల రూపాయల రొక్కము వసూలు చేసుకోగలిగారు. ఒక్కదెబ్బకు రెండు పిట్టలను కొట్టారు !

చివరగా మీకు చెప్పబోయేది ఒకటిఉంది. కేవలం అందంకోసం, కట్నండబ్బు కోసం మీరు చేసిన 'ప్రేమత్యాగాన్ని' నేను తీవ్రంగా గర్హిస్తున్నాను, పైన నేను తెలిపిన రెండు విషయాల కోసం 'ప్రేమ'ను కూడా త్యాగం చేయగలిగిన మీరు – రేపు నాకంటే అందమయినదీ, ఆస్తి ఉన్నదీ ఎదురవుతే 'నన్ను' మాత్రం త్యాగం చెయ్యరని నాకేమిటి నమ్మకం ?? దీనివిషయమై మీరు నాతో ఏమైనా మాట్లాడదలచుకుంటే మాపుట్టింటికి వచ్చి మాట్లాడగలరు.

అన్నట్టు మరోమాట! ఇన్నాళ్ళుగా నేను బాధపడుతున్నట్టు, నాలో నేను కుమిలిపోతున్నట్టు మిమ్మల్ని ఎలా నమ్మించగలిగానా ? అవేదే గనుక మీ సందేహంగా మిగిలితే — మాకాలేజి డ్రమెటిక్ అసోసియేషన్‌కి నేను 'ప్రెసిడెంట్'ననే విషయము సమాధానం అవుతుంది.

ఇట్లు
"సుజాత"

ఉత్తరం చదవటం పూర్తిచేసిన నాకు నోటమాట రాలేదు. శేషగిరి సైకాలజీ చూపించిన రియాక్షన్‌కి విస్తుపోతూ శేషగిరి వైపు చూశాను.

జాలేసింది శేషగిరిని చూస్తుంటే ఆ సమయంలో.

మనక్కూడా కోటీశ్వరులయ్యే ఛాన్సు ఎప్పుడు?

దేశం రానురాను గొప్పదై పోతోంది- అనుమానంగా వుందా? లేదు లేదు-

మిఠాయి కిళ్ళీ పావలాకి, ఉల్లి పెసరట్టు ముప్పావలాకి కొనుక్కుతినేంత డబ్బున్న పేదవాళ్ళున్న యీ దేశం గొప్పది కాదా?

అంతేనా? ఇది లాటరీల దేశం... పేద గొప్పల మధ్య వ్యత్యాసాన్ని తక్కువ చేసే లక్ష్యం మనకి ఒకటుంది- అలాంటిది సాధించటానికిగల పద్ధతుల్లో లాటరీలు గూడా ఒకటి కనుకనే చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు లాటరీలను ఒక పెద్ద ప్రణాళిక మీద పథకంగా నిర్వహిస్తున్నాయి అని మన పొట్లాం అనుకోవాలి!...

మనీ సర్క్యులేషన్ స్కీము లుండేవి. రూపాయికి మూడు రూపాయిలు, మూడు రూపాయిలకి తొమ్మిది రూపాయిలు, తొమ్మిది రూపాయిలకి ఎనభై ఒక్క రూపాయిలు ... 81 రూపాయలకు ... వద్దులెండి. దేశాన్ని కొంత కాలం బ్రహ్మాండంగా వూపేసిన యీ స్కీములను ఎత్తేశారు గవర్నమెంటు వారు.

గవర్నమెంటులే నిర్వహిస్తున్న లాటరీలున్నాయి... వీటిలో యు. పి., రాజస్థాన్‌లు పోటీ పడుతున్నాయి! మన ఆంధ్రా గవర్నమెంటువారు కూడా వెనుకటికి ఒక లాటరీ నిర్వహించారు లెండి... అదంతా వేరేకథ... అసలు ఇప్పటి కథ ఏమిటీ అంటే... యీ లాటరీలు మొదట రూపాయికి 50 వేల రూపాయలంటూ ప్రారంభమైనాయి.

రూపాయిచ్చి టిక్కెట్లు కొనేవాళ్ళు ఎన్నో లక్షల మంది యీ లాటరీ టిక్కెట్ కొంటే... ఒక్కడికి ఏభై వేలా?... అంటూ జనం క్రమేపీ లాటరీ టిక్కెట్లను కొనడం మానేసి, ఓ బయస్కోపు చూసేసి యింటికి పోడం ప్రారంభించారు.

లాభంలేదు- పత్రికల్లో ప్రకటనలకే చాలడం లేదు- కనుక ప్రజాహిత కార్యక్రమాలకై లాటరీలు నిర్వహించే అధికారంగల గవర్నమెంట్లు- ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజల్ని భాగస్వాములు చేయాలన్న ఒక సద్బుద్ధితోను- వారు చేసే కార్యక్రమాలకు ప్రచారం రావాలనే కాంక్షతోను- కనీసం లాటరీకి ఓ వెయ్యిమందికైనా నడుమంత్రపు

సామాన్యుని సణుగుడు

"సిరి" యిచ్చి ప్రజాస్వామ్యంలోగల కొందరికైనా గొప్పోరితోగల తేడాను తుంచివేయాలనే వుద్దేశంతోనూ లాటరీలను తాపీగా లక్షని లక్షన్నరకి- రెండు లక్షలకు పెంచుకుంటూ పోయారు.

నెలవారీ డ్రాలు మొదలెట్టారు. సంక్రాంతికి. దీపావళికి అవిగాక అమావాస్యకి, పున్నమికి అంటూ "డ్రా!" లు తీయడం ప్రారంభించారు!!

ఉహూఁ... అదీ చాలలేదు. ఆశ ఖరీదు రూపాయే అయినా,- జనానికి రూపాయికి లక్షేనా? అన్న పెదవి విరుపు అలవాటై పోయింది!

దాంతోపాటు 'పోటు' పెరిగింది- వారం వారం "డ్రాలు"- అవీ చాలక దిన దినం డ్రాలు-"మినీ" "డ్రాలు"- "మిడ్" డ్రాలు అంటూ రకరకాల "డ్రా"లు మొదలెట్టారు.

అంతా బాగుందికాని యిటు ఆశపెట్టే మొత్తం అలా అలా పది నుంచి పదిహేనుకి లక్షల్నుంచి యిరవై లక్షలకి పెరిగిపోతూనే టిక్కెట్ వెల కూడా పెంచేస్తున్నారు- అదీ అసలు బాధ మనకి. రూపాయి అన్నారు, రూపాయిన్నర అన్నారు, రెండ్రూపాయలన్నారు... యిప్పుడేమో రెండున్నర అంటున్నారు పయిజా యిరవై ఏడులక్షలట!! టిక్కెట్ వెల రెండున్నరట!

మన దేశం గొప్పది కాకపోతే ప్రజల ఆశ మీద ప్రభుత్వాలకు విశ్వాసాలు లేకపోతే యిది జరిగే పనేనా? అంట!

భేష్! అంతటితో యిది ఆగరాదు- లాటరీ టిక్కెట్ వెల కనీసం పది రూపాయలుచేసి లాటరీ కోటిరూపాయలు చేసే గాని బాగుండదు. పేదవాణ్ణి లక్షాధికారి చేయడం కన్నా కోటీశ్వరుడు చేయడంలోనే 'గొప్ప'తనం వుంది! 'థ్రిల్' వుంది.. సో... కోటి రూపాయల కిస్తానికి లాటరీ పయిజా పెరగాలి! దాంతో మనకీ లేదా సామాన్యుల జాతిలోని ఏ ఒక్కడికైనా కోటీశ్వరుడయ్యేటందుకు ఛాన్సు వుంటుంది! అందుచేత లాటరీ లక్ష్యం "కోటి"!! అయితేనే బావుంటుంది?!

—వీరాజీ

బాత్‌రూంలో మృత్యువు!

కోళికోడుకు చెందిన రతి అనే ఆమె తలి విపరీతమైన తలనొప్పితో బాధపడుతూంటే ఆమెను ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారట. తన తల్లిని ఆసుపత్రికిపోయి చూసిన రతి బాత్‌రూమ్‌కు (లఘుశంకకు) వెళ్ళివస్తానని తల్లితో చెప్పి చరచరవెళ్ళిందట. అలా వెళ్ళిన కూతురు ఎంతకూ తిరిగి రాలేదేమా అని ఆమె తల్లి వెళ్ళి చూస్తే, బాతురూము అని చెప్పబడే ఆ తలుపు తీసేసరికి అవతల గదివంటిది లేకపోగా మేడకు పిట్టగోడ కూడా లేక బోసిగా ఉందట. అక్కడ నుంచి క్రిందికి చూసేసరికి నేలమీద రక్తం మడుగులో ఆమె కూతురు రతి పడుందట. తలుపు తీసుకుని చరచరా రావడంలో మేడ అంతస్తుకు పిట్టగోడ లేనందువల్ల పైనుంచి పడి, చనిపోయిందట.

పార్టీల పిచ్చి!

కోయంబత్తూరు జిల్లా గోపిచెట్టి పాలయానికి చెందిన వెళ్ళాళరెపాలయం అనే ఊరులో ఒక పార్టీవారు రానున్న ఎన్నికల సందర్భంగా తమ పార్టీ గుర్తుకు వోటు ఇవ్వమన్ని ఒక గోడ మీద రాస్తూంటే మరో పార్టీవారొచ్చి ఆ గోడ మాది మీద్రాయనీయ్యలేదన్నారట. అలా రాస్తున్నవారు, ఖాతరు చేయలేదని కోపంవచ్చిన ఎదురు పార్టీ వ్యక్తికరు పరుగున వెళ్ళి తుపాకి తెచ్చి ధన ధన మని ఆరుగుర్ని కాల్చేశాడట. ఆ ఆరుగురూ ప్రమాదస్థితిలో ఆసుపత్రిలో ఉన్నారట.

మారణాయుధాలపై ఖర్చు!

భూగోళంలో ఉన్న దేశాలన్నీ కలిసి ఏడాదికి 27 వేల కోట్ల రూపాయలు మారణాయుధాల మీద ఖర్చు చేస్తున్నారట. ఈ ఖర్చు ప్రపంచ దేశాలు విద్య నిమిత్తం చేసే ఖర్చుకు 150 శాతం— ఆరోగ్య సంబంధ ఖర్చులకు 250 శాతం ఎక్కువట.

మొట్టమొదటి సినిమా హాళ్ళు!

1905లో ప్రపంచంలో ప్రప్రథమంగా ఒంటరిగా చలనచిత్రాలు చూపే థియేటరు కట్టారట. 1922లో న్యూయార్క్‌లో మొట్టమొదటి ఎయిర్‌కండిషను థియేటరు కట్టారట.

కట్టడం మరిచిపోయారే తప్ప— జగ్జీవన్‌రామ్ రాజకీయ జీవితంలో మరో 'మచ్చ'లేని మనిషిగా వాసికెక్కడం చేత— యీయన 'ఆగ్రహాని'కి దేశవ్యాప్తంగా 'సంచలనం' వచ్చింది.

జగ్ జీవన్ రామ్ తిరుగుబాటు

(5వ పేజీ తరువాయి)

పద్దెనిమిది మాసాలుగా 'అపరాపురని' వున్న జనం పత్రికలను ఎగరేసుకుపోయి లైనుకి లైనుకీ మధ్య చదవడం మొదలెట్టారు. ప్రభుత్వంలో "నెంబర్ టూ"గా అభివర్ణింపబడ్డ శ్రీ రామ్ కాంగ్రెసు పార్టీకి కూడా మాజీ అధ్యక్షుడే కాదు మహా నాయకుడుగా పేర్కొంచినవాడు... అందుకే తను యువతలకి వస్తూనే మరో కాంగ్రెసు పార్టీకి [లోకతంత్రి కాంగ్రెస్] అంకురార్పణ పలుక గలిగాడు...

శ్రీ కాసుపై అదనపు భారం

హోమ్ శాఖలో వున్న 'కాసు' బ్రహ్మానందరెడ్డిని ప్రధాని శ్రీ రామ్ వదిలి పెట్టిన 'వ్యవసాయాన్ని' 'ఇరిగేషన్'నికూడా నిభాయించామని కోరారు...

"జనవరి 18న, 19న పోనీ 30వ తారీఖు లోపునైనా "శ్రీరామ్" కాంగ్రెసుకి అంకురార్పణ చేయకుండా పార్టీ టిక్కెట్‌ల తొలి జాబితా బారువా, బన్సీలాల్‌ల పేర్లతో వెలువడుతున్న సమయంలో— జగజ్జీవనరామ్ యీ 'తెగతెంపులు' చేసుకోడం మీద కాంగ్రెసు పక్షం ఏన్ని వ్యాఖ్యానాలైనా చెయ్యడం సహజమే! దానికి ప్రతిఖండనలూ సహజమే!

పత్రికా విలేఖరులు సెన్సారు లేని రోజుల్లో యిలాంటివి "పసి" గట్టేవాళ్ళు— కాని యీ పద్దెనిమిది మాసాలై పనిలేక; వున్నా దండగ గనుక వాళ్ళ "ముక్కు"లకు ఎలాంటి 'వాసన' దొరకడం లేదు— "ముక్కు"లు కూడా కరువైనాయి!

శ్రీ రామ్ రాజీనామా "వాసన" శ్రీమతి గాంధిగాని— పత్రికలుగాని ముందస్తుగా వూహించకపోడం ఒక్కటే "మామూలు మనిషి"కి కాస్త విచారంగా వుంది—

మహా నాయకులు; మహా కాయులు అయిన జె.ప్రకాశ్, కృపలానీ, మొరార్జీ, నిజలింగప్ప, సంజీవరెడ్డి, లేట్ రాజాజి, కామరాజ్‌లు లాంటి వారందర్నీ వోసారి తల్చుకుంటూ— 1969 కన్నా యిది శ్రీమతి గాంధీకి పెద్ద దెబ్బ? అంటూ చర్చించుకునే 'రోడ్ సైడ్' 'టాక్'ని ఆధారంగా, శ్రీ రామ్ ఆగ్రహాన్ని అంచనా కట్టడం తగదని, దీని ప్రభావం ఏది చూడాలి అని పరిశీలకులు కొందరు అంటున్నారు... ఈ మాటలలో కొంత నిజం లేకపోలేదు కాని పార్టీని ప్రభుత్వాన్ని చేత వుంచుకున్నవారిమీద; వాటి నుంచి వెలుపలికి వచ్చేసే పోరాటాలు లోగడ చాలా జరిగాయి అన్నదికూడా పరిశీలకులు విస్మరించలేరుకదా!

[సామాన్యుడు 8-2-'77]

విమాన ప్రమాదాలు - మార్గాలు

1953—1962 మధ్య నున్న పది సంవత్సరాలలో అమెరికాలో 94 విమాన ప్రమాదాలలో 2,406 మంది చనిపోయారట. ఇదే కాలంలో బ్రిటనులో 35 ప్రమాదాలలో 818 మంది ఫ్రాన్స్‌లో 33 ప్రమాదాలలో 908 మంది, ఇండియాలో 28 ప్రమాదాలలో 220 మంది ఇటలీలో 8 ప్రమాదాలలో 239 మంది, వెస్ట్ జర్మనీలో 2 ప్రమాదాలలో 36 మందీ చనిపోయారట.

భార్యనికొట్టి భర్త ఆత్మహత్య !

సున్నాంబుకల్‌తోడు గ్రామవాసి 37 ఏళ్ల మాధవన్‌కు, ఆతని భార్యకు నిత్యం పోరుట. ఈ పోరు పాలెక్కువయినప్పుడల్లా మాధవన్ శక్తివంచన లేకుండా భార్యను చావబాదేవాడట. ఓ రోజు యీ కార్యం మరింత బాధ్యతతో చేయడం వల్ల ఆతని భార్య స్పృహ తప్పి పడిపోతే చుట్టుప్రక్కలవారు ఆమె నాసుపత్రికి చేర్చారట. ఇంట్లో ఒంటరిగా ఉన్న మాధవన్ తాను చేసిన పనికి పశ్చాత్తాపడి జిల్లేడాకులు, పువ్వులు కలిపి తిని తానూ స్పృహ తప్పి పడిపోయాడట. ఆతన్ని చుట్టుపక్కలవారు ఆసుపత్రిలో చేరిస్తే, ఫలితం చనిపోయాడట. ఆతని భార్య మాత్రం కోలుకుందట.

ఆవేశం తెచ్చిన అనర్థం

పాల్గాచికి చెందిన తిరుమలైసామి అనే వ్యాపారి చొక్కలింగం అనే అతనికి కొంత డబ్బు వడ్డీమీద అప్పిచ్చాడట. ఆ డబ్బు అన్ననాటికి తిరిగి ఇవ్వలేదని తిరుమలైసామి చొక్కలింగం ఇంటికి వెళ్లి, ఆతను లేనందువల్లాతని భార్య కణ్ణమ్మను అడిగాడట. ఆ సందర్భంగా లేచిన రగడలో అతను కత్తితో ఆమెను గబ గబ చేతికందిన చోటల్లా పొడిచి అడ్డొచ్చిన ఆమె కూతురు మహాలక్ష్మిని, పక్కింటి ముంతాజ అనే అమ్మాయినీ కూడా పొడిచి చంపేసి, పరుగున తనింటికిపోయి మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకుని చనిపోయాడట. ఆవేశం మనిషిని పశువుకన్నా హీనుణ్ణి చేస్తుంది. పిశాచికన్నా భయంకరుణ్ణి చేస్తుందీ అంటారందుకే!

కీటకాల్లో పోషక పదార్థాలు

మెక్సికోలోని సామాన్య ప్రజలు మాంసము, గుడ్లు, పాలు వంటి పోషక ఆహారాలు కొనుక్కోలేకపోవడంవల్లా, తస్మాత్ అవి తినకపోవడంవల్లా జనులకు పోషక ఆహారం లభ్యమవడంలేదు, దీనికేమీ ఉపాయమూ అవటానాలోచించేవారితో చీమలు, గొంగళిపురుగులు, గొల్లభామలూ తింటే పోలా అన్నారట డాక్టర్ జూలియెటా. దీని భావమేమనడుగుతే పాలు, గుడ్లు, మాంసము వంటి వాటిలో ఉండే పోషక పదార్థాలకు చీమలలోను, గొంగళిపురుగులలోనూ, గొల్ల భామల్లోనూ ఉండే పోషక పదార్థాలేమీ తీసిపోవని, ఇంతకాలం ఈ విషయం మనిషేందుకు గ్రహించలేదోననీ ఆవిడ అన్నారట. మరిహనేం! రోజూ కాఫీలో హో ఆరడజను చీమలనూ, కూరలో..... యాక్కురారీ!

విటమిన్ లోపంతో గుడ్డివారవుతున్న వేలాది బిడ్డలు

పేదరికంవల్ల తదితర కారణాలవల్లా సంభవించే ఆహార కొరత ఫలితంగా మనదేశంలో ఈనాడు తొమ్మిది కోట్లమంది దృష్టిలోపంతో బాధపడుతున్నారట. విటమిను ఎ లోపంవల్ల ఏటా పది పద్నాలుగువేల మంది పిల్లలు గుడ్డివారైపోతున్నారట. ●

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

గుమ్మడి పాత్ర

21.1.77 పత్రికలో సినిమా శీర్షికలో క్యారక్టర్ నటుడుగా ప్రభాకరరెడ్డిని పేర్కొన్న శ్రీ శ్రీనివాస్‌గారికి 'జ్యోతి' చిత్రంలోని గుమ్మడి గారి పాత్ర ఎందుకు స్ఫురించలేదో ఆశ్చర్యంగా వుంది. చిత్రంలో గుమ్మడిగారి పాత్ర నిజంగా ఆయన నట జీవితం లో మరపురాని పాత్రలలో ఒకటి. అంత నేచురల్‌గా తీర్చి దిద్దబడిన పాత్రలు మన తెలుగు సినిమాలలో అరుదు అంటే అతిశయోక్తి కాదేమో! అలాగే నాయకుల ప్రాభవం అంటూ మొదలు పెట్టి 'సిరిసిరిమువ్వ' లోని చంద్రమోహన్ పాత్ర పేర్కొనకపోవటం విచారింపదగ్గ విషయం.

కటికిరెడ్డి సత్యనారాయణ, [పెనుగొండ]

లోకం పోకడ

మీ పత్రిక ద్వారా ప్రతి వారము వెలువడుతున్న 'లోకం పోకడ' శీర్షిక మీ పత్రికకే హైలైట్. కాని ఈ శీర్షిక గూర్చి పాఠకులు ఎక్కువగా ఉత్తరాలలో ప్రస్తావించకపోవుట శోచనీయం. ఈ శీర్షిక ద్వారా ప్రపంచ రాజకీయాలను, లోకం పోకడను ఎప్పటికప్పుడు క్రొత్త తాజాగా [వ్యంగ్యపూరితముగా] తెలియజేస్తున్నందులకు మా కృతజ్ఞతలు.

దేవిరెడ్డి మోహన్‌రావు, గనేష్, [ఖమ్మం]

సామాన్యుని సణుగుడు

కళాభినేత్రి వాణిశ్రీ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "సామాన్యుడి సణుగుడు" శీర్షికలో పాయిఖానాలు లేని స్కూల్సు వారికి తెలిసొచ్చేలా రచించారు. "మీకుతెలుసా?" శీర్షికలోని సెంట్సు వివరణ చాలా బాగుంది. ప్రతి వారానికొక యిలాంటి కొత్త విషయాలను ప్రచురిస్తే ఎంతైనా బాగుంటుంది.


పి. వి. రఘునాథరావు, (నేలకొండపల్లి)

బైస్కోపులు

4.2.77 తేదీగల మన వారపత్రికలో ప్రారంభింప బడిన "సంఘ పురాణం" శీర్షిక చాలా కుతూహల జనకంగానూ వినోదదాయకంగానూ ఉంది. శ్రీకవన శర్మగారి కవనం ఆదిలోనే వ్యంగ్యంతో తొణికిసలాడుతున్నది. చక్కని ప్రారంభం విజయోస్తు!.


శిరాజీగారు తిరిగి తిరిగి, చివరకు ఘాటైన వెంపపెట్టే పెట్టినారు దేశవాళీ బైస్కోపులకి. ఈ వెంప పెట్టు నాటవలసినవారికి ఇంకా నాటక పోతే, వారు శిరాపోశం పొంది, కొల్లలుగా దొరికే అసభ్య సినిమా ఘట్టాలలోనుంచి, కొన్నిటినైనా ఉదాహరిస్తూ, ఘాటుగా విమర్శించి సభ్య ప్రజానీకానికి స్వచ్ఛమైన, సభ్యమైన, పవిత్ర ప్రేమికుల గాథల్ని మాత్రమే తెరపై చూచే భాగ్యం కలిగించగలరని ఆశిస్తున్నాను.

ఉద్యోగారి సూర్యనారాయణమూర్తి, (తణుకు) ●


ప్రపంచము యొక్క
ప్రప్రథమ డెటర్జెంట్
ఉతికే బార్
సూపర్
777
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో
క్రొత్తది!
SUPER
777
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్!
shilpi homa 6A/73 TEL

సంఘప్రారంభం

కవనశర్మ



3. అప్పర్ ప్రైమరీ స్కూలు నుంచి టౌను హాలుకు తరలి వెళ్లుట

3

తెలుగు సంఘం నెమ్మదిగా నిలదొక్కుకుంది.

ఒక్కొక్క స్కూల్లో, ఒక్కొక్క కాలేజీలో ఎంతెంత మంది తెలుగు వాళ్ళ పిల్లలు చదువుకొంటున్నారు? ఇందులో తెలుగు ఎంత మందికి కావాలి? మొదలైన వివరాలు సేకరిస్తున్నారు. అందరిలోకి ఏ పదవి లేని వెంగన్నారావు హడావిడి పడిపోతూ "మనం ఇది చేద్దాం గురువుగారూ! అది చేద్దాం గురువుగారూ" అంటూ చకచక తిరుగుతున్నాడు. ఏదన్నా కొంచెం సాధించ గలిగితే బోలెడంత గర్వపడుతున్నాడు, "ఇప్పుడిప్పుడే ఈ ఊళ్లో తెలుగు వాళ్లకి గుర్తింపు వస్తోంది" అంటూ.

రంగారావు బృందం అప్పర్ ప్రైమరీ స్కూల్లో మరో నాటకం ప్రదర్శించారు. ఆ రోజున ఆలస్యంగా వచ్చినా, పద్మావతీదేవి ఆవిడ కూతురు కూర్చున్న వాళ్లని మనిషి మనిషిని పలకరించి అదరించారు. ఈవిధంగా సభ్యులు పరస్పరం పలకరించుకొంటూ ఉంటే రంగారావు నాటకం ఆడాడు. సభ్యులు నాటకానంతరం "మా అమ్మాయికి మంచి సంబంధం ఉంటే చెప్పండి" "మా తమ్ముడు విదేశాలనుంచి వచ్చి అర్జెంటుగా పెళ్లి చేసుకొని పెళ్ళాన్ని తీసుకువెళ్తాడు" "ధనలక్ష్మి స్టోర్సులో కొత్త చీరలు వచ్చాయి" "రామ్ సింగ్‌కి మళ్లీ ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయిందటగా" అనుకొంటూ విడిపోయారు. కొంత మంది రంగారావుతో

"మీ నాటకం ధర్మమా అని తెలుగు వాళ్లంతా కలుసుకోడానికైంది" అన్నారు.

అతికొద్ది మంది మాత్రం "ప్రేక్షకుల్లో కలకలం ఎక్కువగా ఉండి సరిగా వినపడలేదు గాని నాటకం బావుంది" అన్నారు.

వినాయక చవితి నాటికి ఊళ్లో తెలుగు మేష్టర్ని రూల్సు ప్రకారం ఏర్పాటు చెయ్యాల్సినట్లు లెక్కతేలిన స్కూళ్లు మూడు, కాలేజీ ఒకటి. కాని ఆ పని చెయ్యటానికి వాళ్లు సుముఖత చూపించక "కావాలంటే మీ పిల్లల్ని మా విద్యాలయం లోంచి తీసేసి మీ గొంతెమ్మ కోర్కెలు తీర్చగల మరోచోట చేర్చుకోండి" అన్నారు. తెలుగు ప్రజలు అల్పసంఖ్యాక భాషాజన రక్షక సమితితో చెప్పారు. వాళ్లు అరాష్ట్రం ముఖ్య మంత్రితో చెప్పారు ఆపైన ఆంధ్రరాష్ట్రపు ముఖ్యమంత్రి చేత చెప్పించారు.

దాంతో దసరాల నాటికి ఒక స్కూల్లోను కాలేజీలోను తెలుగు మేష్టర్లు ఏర్పాటు అయ్యారు. ఆ విధంగా తెలుగు సంఘం నలుగురి నోళ్లల్లో పడింది. ప్రతిష్ఠ సంపాదించింది.

కార్యవర్గ సమావేశంలో "భేష్" "భేష్" అంటూ పరస్పరం వీపులు చరుచుకొన్నారు. "ఏదైనా అనుకొన్నది సాధించాం" అంది పద్మావతీదేవి.

రామనాథం "ఈ సంక్రాంతికి మన కార్యక్రమాలు మీటింగ్‌హాలుకే పరిమితం కాకుండా ఊళ్లో తెలుగు వాళ్లందరు వచ్చి పాల్గొనేటట్లు ఏర్పాటు చెయ్యాలి" అన్నారు.

"అల్లా చేస్తే బావుంటుంది" అన్నాడు వెంగన్నారావు.

"ఆ రోజుకి ఓ రిసెప్షన్ కమిటీ వెయ్యండి. కావాలంటే అందులో నేను, మా అమ్మాయి కూడా మెంబర్సుగా ఉంటాం" అంది పద్మావతీ దేవి.

"నేను రంగారావు వెంగన్నారావు అంతా కలిసి పెద్ద నాటకం వేస్తాం" అన్నాడు రెడ్డి.

"మీ అభిప్రాయం ఏమిటి రంగారావు గారూ" అంటూ రామనాథం అడిగాడు.

"మొదటిది మనం ఆ కార్యక్రమం భారీ యెత్తున నడిపించటానికి మన దగ్గర మూడు వందల రూపాయల కంటే డబ్బు లేదు. రెండోది ఊళ్లో ఉన్న తెలుగు వాళ్లందరిని ఒక చోట చేర్చడం విషయం. ఊళ్లో యాభై వేల తెలుగు వాళ్లున్నారన్న విషయం మన అందరికి తెలుసును. యాభై వేల మంది ఏ ఒక్కచోట పట్టరు. టౌను హాలులో కూడా మొత్తం ఏనిమిది వందల మంది కంటే పట్టరు. ఈ యాభై

వేలలోను ఏ వినిమిది వందల మందిని పిలుస్తాం?'' అన్నాడు రంగారావు.

రెడ్డి దానికి "ఆరోజు ప్రోగామ్ కి టికెట్లు పెడ్దాం. ఆ విధంగా ఎవర్ని పిలవాలి అన్న ప్రశ్నుండదు. టికెట్లు కొన్న వారిని పిలుస్తాం. రెండో ప్రశ్న జవాబు అయిందా. మొదటిదానికి వస్తాను. ఈ కార్యక్రమానికి ఖర్చెక్కువిది అని. టికెట్లు పెట్టాం కనుక ఖర్చులుపోను ఏ పదిహేను వందలైనా మిగుల్తుంది. ఇది నా అంచనా. అందుకని కార్యక్రమం తలపెట్టడానికి అయిదువందలు చేతిలో ఉంటే చాలు. కార్యక్రమం అయ్యేసరికి ఈ అయిదువందలే కాక మరో పన్నెండు పదిహేను వందలైనా మిగుల్తాయి. మనదగ్గర మూడువందలుంది. రామనాథంగారో వంద, పద్మావతీదేవిగారో వంద దానం చెయ్యటంకాని, అప్పివ్వటంగాని చేస్తారు.'' అన్నాడు.

"అయ్యో! నాదగ్గరెక్కడుందండీ. రామనాథంగారు పెద్దవారు. కావాలంటే ఆ రెండువందలు వారే ఇస్తారు. ఆడవాళ్ళకి ఆర్థిక స్వాతంత్ర్యం ఎక్కడుందండీ! ఈ పురుష ప్రపంచంలో ఏదో ధన సహాయం చెయ్యలేకపోయినా సంఘసేవ చేయగలను. దానికి మావారు ఏమీ అనరు. సహకరిస్తారు కూడాను'' అంది బంగారుగా పద్మావతీదేవి.

"అల్లాగే! ఆ రెండువందలు ప్రస్తుతానికి నేను సర్దుతాను. కాని మనం ప్రతియేడు టౌన్‌హాల్లో కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాల్సి రావటం దానికి గాను టికెట్లు అమ్మటం కష్టం. అందుకని మనం ఓ చిన్న భవనం కట్టుకోడానికి ప్రయత్నం చెయ్యాలి. ఈ ఊళ్ళో తమిళులకి చాలా రోజులగా వాళ్ళదంటూ ఓ బిల్డింగుంది. మనకి లేదు. మనం కూడా కట్టుకోవాలి భవనం ఎప్పటికో అప్పటికి. అందులో కనీసం ఓ పెద్ద హాలుండాలి ఆయిదారు వందల జనం పట్టేది. మామూలు రోజుల్లో దాన్ని గ్రంథాలయంగాను, ఆటలు ఆడుకోడం కోసం వాడొచ్చు. కాని ఇల్లాంటి సందర్భంలో మనం కల్చరల్ షోస్ వేసుకోడానికి ఉపయోగపడేలా కట్టుకోవాలి'' అని ఆగాడు రామనాథం.

"ఈ ఐడియా బావుంది'' అన్నాడు వెంగన్నారావు.


"భవనానికి డబ్బో?'' అని రంగారావు ప్రశ్నించాడు.

"దానికే వస్తున్నాను. మనం టౌను హాల్లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసున్న కార్యక్రమానికి ఖర్చులు కలిసివచ్చేలా టికెట్లు పెట్టండి. దాంతోపాటు మనం ఓ సావనీరు అచ్చేద్దాం. ఆ సావనీరు మీద వచ్చిన డబ్బుతో గవర్నమెంటు సహాయంతో ఊరి మధ్య ఓ చిన్న జాగా కొందాం. అందరం కష్టపడి ప్రకటనలు సంపాదిద్దాం. ముఖ్యంగా ప్రదర్శనకి టిక్కెట్లు అమ్మటం కార్యక్రమం ఏర్పాటు చెయ్యటం రంగారావుగారు రెడ్డిగారు చేస్తారు. సావనీర్ ఏర్పాట్లు నేను పద్మావతీ దేవిగారు వెంగన్నారావుగారు చూస్తాం'' అన్నాడు రామనాథం.

కమిటీ ఆ సూచనని ఆమోదించింది. రంగారావు తను ఓ నాటకం తన బృందంతో వేస్తానన్నాడు. చీమలపేటలో వారే కాకుండా మిగిలిన పేటల్లో తెలుగు వారికి కార్యక్రమం గురించి తెలిసేందుకుగాను న్యూస్ పేపర్లో ప్రకటన చెయ్యాలని నిర్ణయించారు. పద్మావతీదేవి ఆ రోజు తనకూతురు ప్రార్థన పాడుతుందని కూతురు తరపున వాగ్దానంచేసింది.

ప్రకటన వేసారు. ఉత్సాహవంతులు ముందుకు వచ్చారు. కాస్త ఆకర్షణీయంగా కార్యక్రమం నిర్ణయించారు. ఎవరికి కావలసిన రంగులు వారే కూర్చుకోవా లన్నారు. టిక్కెట్లు అమ్మటం మొదలు పెట్టారు. సావనీర్‌కి ఎడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చినవారికి కమిటీ మెంబర్ల కుటుంబాలకి కొన్ని కాంప్లిమెంటరీలు ఇవ్వాలని సూచించింది పద్మావతీదేవి. ఒక నూరు సీట్లు కేటాయించారు ఆమె సూచన ననుసరించి.





సంఘ:పురాణం

పద్మావతీదేవి, రామనాథం, వెంగన్నారావు మొదటి రెండ్రోజులపాటు రామనాథం కార్లో, రామనాథంకి తెలిసినవాళ్ళ దగ్గరికి వెళ్ళి 'మూడు' వేల రూపాయల ప్రకటనలు సంపాదించారు. మూడో రోజు, నాలుగో రోజు పద్మావతీదేవికి తెలిసిన వాళ్ళ దగ్గరకు వెళ్ళారు. వాళ్ళంతా ప్రకటనలు ఇప్పుడు, డబ్బు తరువాత ఇస్తామన్నారు.

అయిదో రోజు రామనాథం కారు చెడిపోయింది. "పోనీ ఈ రోజు మీ కార్లో వెళ్దాం" అన్నాడు రామనాథం పద్మావతీదేవితో.

"కారుని మా వారు తీసుకు వెళ్ళారు: మీ కారు బాగు పడ్డాకే వెళ్దాం. ఒక రోజు విశ్రాంతి కూడా అవసరం మనకి" అంది ఫోనులో నవ్వుతూ. రామనాథం ఫోను పెట్టేసి ముఖం చిట్లించాడు.

రామనాథం తన వాటాకి పెట్రోలు ఖర్చు పెట్టాడు. పద్మావతీదేవి తన వాటాకి టైము ఖర్చుపెట్టానంది. కార్యక్రమం రోజున లెక్క చూసుకొంటే పన్నెండు వేల రూపాయల ప్రకటనలు అవ్వయినా ఎనిమిది వేలే చేతికి వచ్చాయి.

ప్రకటన లిచ్చిన వారిలో సుబ్బారావు వున్నాడు. సుబ్బారావు దగ్గరికి పద్మావతీదేవి తీసుకు వెళ్ళింది. "ప్రకటన దేముంది ఇస్తాను. కాని నన్ను కూడా మీలో చేర్చుకోండి. నాకు ఈ తెలుగు సమితికి శాయశక్తులా సేవ చెయ్యాలని ఉంది" అన్నాడు.

ఆ మర్నాడు, సుబ్బారావు తమకి చాలా విధాలతోడ్పడగలడని అయన్ని కనీసం కమిటీ మెంబరుగా కోఆప్ట్ చేసుకుంటె బావుంటుందని పద్మావతీదేవి కమిటీకి సూచించింది మరో మెంబరుంటే నష్టంలేదు కనుక కమిటీ సుబ్బారావుని కోఆప్ట్ చేసుకోడాని కంగీకరించింది.

ఆ విధంగా కమిటీలో ముందర చేరి ఆపైన ప్రకటనిచ్చాడు సుబ్బారావు. డబ్బు మాత్రం తరువాత ఇస్తానన్నాడు. కాంప్లిమెంటరీ టికెట్లు అడిగి మరీ తీసుకున్నాడు.

"సుబ్బారావుగారు డబ్బివ్వలేదు" అని రెడ్డి అంటే.

"ఇస్తాడు. ఆయనకేదో లెక్కా!" అంది పద్మావతీదేవి. పైగా' ఆయన్ని ఇలా అయిదు, పదీ కాదు మనం అడగాల్సింది, బిల్డింగ్ కట్టడానికి ఏ వెయ్యో విరాళం అడగాలి. అయన్ని ఉపయోగించుకొనే విధానం అది" అని నొక్కిచెప్పింది.

సుబ్బారావు కార్యక్రమం రోజున హడావిడిగా తిరిగాడు. కార్యక్రమం ముందు రోజున తెరలు అవీ కట్టినరోజున, తిరగలేదు. అసలా చుట్టుపట్లకే రాలేదు.

"ఏం కుర్రాళ్ళయ్యా మీరు? మైకెక్కడ పెడ్తారు? స్టేజిమీద ఠీవిగా ఉన్న పాత మాట్లాడింది మైక్ పిక్ చేస్తుందా? మైకెక్కడుండాలి మైక్ టెస్టింగ్ సుబ్బారావు స్పీకింగ్ వన్-టూ-త్రీ ఏదీ కర్టెన్ లాగండి. వేవెయ్యోత గానె లాగాలి..యింకొంచెం హుషారుగా ఉండాలి" అంటూ హడావిడి చేశాడు

హాలు నిండింది ఊళ్ళో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున తెలుగు కార్యక్రమం నిర్వహింపబడుతోందని తెలుగు వాళ్ళు చాలామంది ఆ కార్యక్రమాన్ని చూడటానికి వచ్చారు. వాళ్ళు సుబ్బారావు హడావిడి చూసి "ఆయనే అధ్యక్షుడు, కార్యదర్శి కూడా" అనుకొన్నారు. "ఆయన కొంచెం గూనిగా నడుస్తున్నాడంటే నడవడు మరి! ఈ సంఘం బరువంతా ఆయన భుజస్కంధాల మీద ఉంటే" అనుకొన్నారు.

పద్మావతీదేవి కూతురు ప్రార్థనతో కార్యక్రమం మొదలైంది. రామనాథాన్ని సుబ్బారావే వేదిక మీదికి ఆహ్వానించాడు. రామనాథాన్ని ఓ అయిదు నిముషాలు మాట్లాడనిచ్చి ఆ పైన తనూ ఓ పది నిముషాల తెలుగు సమితి భవన నిర్మాణానికిగల ఆవశ్యకత వివరించాడు. రంగారావు, రెడ్డి, వెంగన్నారావు మేకప్‌లో ఉండి ఎవరికంటా పడలేదు

కార్యక్రమం విజయవంతంగా ముగిసింది "మా అమ్మాయి ప్రార్థన పాట్ట మరోల జరగదు" అంది పద్మావతీదేవి. "నేనొచ్చేసరికి అన్నీ అపక తవకగా ఉన్నాయి. కాని అనుభవం ఉన్నవాడిని కనక సర్దేసాను" అన్నాడు సుబ్బారావు. (ఇంకా వుంది

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna

౩ నెలలప్పుడు పాపకు యిచ్చే ఘన ఆహారం మిగతా జీవితపు స్వరూపాన్ని నిర్ణయిస్తుంది;

కేవలం పాలుయిస్తే చాలదని డాక్టర్ల అభిప్రాయం



డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

సంతులిత ఘన ఆహారం

త్వరగా సంపూర్ణమైన పెరుగుదలకోసం



పాపకు 3 నెలలు వచ్చాయంటే, పెరిగే సమయం మొదలైందన్న మాట.

పాప శరీరమూ దానితో బాటే మెదడూ పెరగటం ప్రారంభిస్తాయి. అప్పుడు పాలు మాత్రమే యిస్తే చాలదు, అసలు తల్లి పాల నుంచి మార్చే యీ సమయమే ఎదుగుదల సమయం. సున్నితమైన పాప జీర్ణకోశానికి యింట్లో అందరూ తినే ఆహారాన్ని తిని అరిగించుకునేలాగ చెయ్యాలి. దానికి ఫారెక్స్ యివ్వడం కన్న మించినదిలేదు.

డాక్టర్లు ఫారెక్స్ యివ్వమని సిఫార్సుచేసే కారణం—

పెరిగే పాప అవసరాలకు కావలసినది దీనిలో ప్రత్యేకంగా సంతులితం చేయబడటం. ఫారెక్స్‌లో, ఆరోగ్యమైన రక్తమూ, శక్తినీ యిచ్చే యినుము సరియైన ప్రమాణంలో ఉంది—తల్లి పాల నుంచి మార్చేటప్పుడు యిచ్చే ఏ యితర ఆహారంలోనూ యిది యింత సరియైన పద్ధతిలో సంతులితం చేయబడలేదు. ఫారెక్స్‌లో గల కాల్షియం, విటమిన్ డి2 పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టిపళ్ళూ సమకూరుస్తాయి. సరియైన ప్రమాణంలో గల ప్రోటీన్లు, మెదడునూ, శరీరాన్ని త్వరిత గతిలో పెరిగేలా చేస్తాయి. పాప అవసరాలకు కావలసిన శక్తి యిస్తుంది. అందుకే తల్లులు మిగతా వాటికన్న ఫారెక్స్‌నే ఎంచుకుని యిస్తున్నారంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఫారెక్స్, తల్లి పాలనుంచి మార్చే సమయంలోని ఆదర్శ ఆహారం

వివిధ రకాల ఆహారాలతో కలిపినప్పుడు రుచిగా ఉండేది ఒక్క ఫారెక్స్ మాత్రమే. పళ్ళు, కూరగాయలు, పప్పు, మాంసం, గుడ్లు లాంటి అవసరమైన ఆహార పదార్థాలను ఫారెక్స్‌తో కలిపి పాపకు అలవాటు చేయవచ్చును. మీ పాప వీటిని రుచిగా, యింట్లో అందరితో బాటు యిష్టంగా తింటుంది.


ఫారెక్స్ పుస్తకం కోసం, రూ. 2 తగ్గింపు పథకం కోసం రాయండి...

మీపేరు, విలాసం (ఏ భాషలో పుస్తకం కావాలో రాయండి), దానితో బాటు 25 పై. స్టాంపులు, పోస్ట్ బ్యాగ్ 19119, బొంబాయి 400 025కి రాయండి.



గ్లాక్సో

LIL.GF.53-934 TL



THERE DOES ALWAYS EXIST IN NATURE EVERFLOWING FOUNTAIN OF KNOWLEDGE TO QUENCH THE THIRST FOR.
16 ఏండ్ల వయుస్సునకు పైబడినవారు
ఒకే సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును,
పరిచయముచేసికొనుటకును
తపాలా ద్వారా
విశ్రాంతి సమయములో
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలోకాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.
తేనెలొలుకు పుష్పములనిన ఇష్టపడని తేనెటీగలును, తియ్యని పండ్లనిన వెగటుపడు కోతులును ఈ భూలోకములో కలవా?
ఇంకని జలపాతమువంటిది బుద్ధిసంపద. దానిని త్రాగి విద్యాతృష్ణను తీర్చుకొనవెనుదీయుటేల? కృషించి పొందు చదువు కాలక్రమములో జ్ఞాపకమురాదని ఆందోళనేల? జ్ఞానేంద్రియములును, దానిని పనిచేయించు సూక్ష్మబుద్ధియు, విచక్షణా జ్ఞానమును, ఆలోచనాశక్తియు, ఎందులకు? తాను కూర్చొనిన కొమ్మనే విరగగొట్టునంతటి బుద్ధిహీనుడైన కాళిదాసు విద్యార్జనకై మహాకాళినే గురువుగా బడసెను. మహాకాళియు దయయుంచి అక్షరములను అతని నాలుకపై వ్రాసి చూపి అభ్యాసమిచ్చెను. గురువుయొక్క సమర్థవంతమైన బోధనపై అతనికున్న నమ్మకమతనిని ఒక మేధావిగా తీర్చి దిద్దెను—(ఇది వినికిడిలోవచ్చిన ఒక వృత్తాంతము.) మహాకవి కాళిదాసురచించిన అమరకావ్యము "శాకుంతలము" జ్ఞాపకశక్తియొక్క బలమును చిత్రించునది. దుర్వాసమునియొక్క శాపము విమోచనగుట కొరకు జాలరితెచ్చిన అంగుళీయమును తిలకించినపుడు, తాను గాంధర్వ వివాహమాడిన శకుంతల, దుష్యంతుని స్మరణ ప్రవాహములో మెరుపువలె ప్రత్యక్షమయ్యెను. కావున గత సంఘటనలును, నేర్చినవన్నియు చెక్కుచెదరక "మరపు" అనెడి పెట్టెలో భద్రముగా నుండును. పిదప మన ఇష్టానుసారము "జ్ఞాపక"మను తాళపు చెవులతో ఆ పెట్టెను తెరచి, వాటినుండి మన అవసరమునకు తగినట్లు పొందవచ్చును. ఆహా! మరుపు ఎంత మహిమ కలది! జ్ఞాపకమెంత బలమైనది!!
G. SHANMUGASUNDARAM
ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి
నేరుగా వచ్చికాని,
20 పైసల తపాలాబిళ్లతో
లేఖను వ్రాసికాని పూర్తి వివరములను
తెలిసికొనండి. వెంటనే చేరండి.
THE INSTITUTE OF ENGLISH STUDI
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా
నుంగంబాక్కం, మదరాసు-600 03
(వళ్లువరుకోటము ప్రక్కన)